సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+12 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 344

గురువారం 5-3-2020



'సామాన్యులకు వైద్యం ఏనాడూ ఖరీదుగా ఉండకూడదు. అందుకే అందరికీ ఆరోగ్యశ్రీ'

అబ్దుల్ ఘనీకి ట్రంప్ ఫోన్

తాలిబన్ అగ్రనేతతో సంభాషించిన అమెరికా అధ్యక్షుడు - 5లో

షఫాలీ... ప్రపంచ నంబర్‌వన్

మహిళల టి20 క్రికెట్‌లో టాప్ ర్యాంక్ అందుకున్న భారత టీనేజర్ -స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

భయమేల! పరిశుభ్రతతో పారదోలుదాం...

కోవిడ్.. ప్రస్తుతం ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న వైరస్. ఈ పేరు వింటేనే జనం గజగజా వణికిపోతున్నారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన వ్యక్తిని విలన్‌లా చూస్తున్నారు. తమకు ఎక్కడ సోకుతుందో అని బెంబేలెత్తుతున్నారు. అయితే, ఈ వైరస్‌ని చూసి అస్సలు భయపడాల్సిన అవసరమే లేదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటివరకు ఎన్నో వైరస్‌లు మానవాళిని ఇబ్బంది పెట్టాయని.. ఇంతకంటే శక్తివంతమైన మహమ్మారులనే ఎదుర్కొన్న చరిత్ర మనకు ఉందనే విషయాన్ని మరచిపోవద్దని గుర్తు చేస్తున్నారు. సార్స్, మెర్స్ వంటి వైరస్‌లతో పోలిస్తే కోవిడ్ వల్ల సంభవించే మరణాల రేటు చాలా తక్కువని పేర్కొంటున్నారు. అందువల్ల కోవిడ్‌ను చూసి భయపడకుండా ధైర్యంగా ఉండాలని చెబుతున్నారు.

- నమోదైన కేసుల సంఖ్యతో పోలిస్తే సంభవించిన మరణాల సంఖ్య చాలా తక్కువ
- రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే 80 ఏళ్ల పైబడినవారి పైనే దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది
- వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండే పిల్లల్లో కోవిడ్ ప్రభావం అత్యంత స్వల్పం
- సార్స్ మరణాల రేటు 9.5 శాతం, మెర్స్ మరణాల రేటు 34 శాతం ఉండగా.. కోవిడ్ మరణాలు రేటు **3.4** శాతం
- మన శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ ఈ మహమ్మారిని సమర్థంగా ఎదుర్కొంటుందనడానికి ఇదే నిదర్శనం
- వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తూ.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ మహమ్మారిని తరిమేయడం చాలా సులభం

మరో ఇద్దరికి?

మహిళా టెకీకి, అపోలో హౌస్ కీపింగ్ మహిళకు కోవిడ్ పాజిటివ్

స్పష్టత కోసం పుణే ల్యాబ్‌కు నమూనాలు

మరో 36 మంది అనుమానితులకు పరీక్షలు

ఏపీలోనూ వైరస్ వ్యాప్తి.. 10 మందిలో లక్షణాలు

29

దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం పాజిటివ్ కేసులు

రాష్ట్రంలో కోవిడ్ కల్లోలం కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లో మరో ఇద్దరికి ఈ వైరస్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఈ ఇద్దరూ మహిళలే. అపోలో ఆస్పత్రిలో పనిచేసే హౌస్ కీపింగ్ వర్కర్‌తో పాటు ఇటీవల ఇటలీ నుంచి వచ్చిన టెకీకి పాజిటివ్ అని తేలింది. అయితే, ఈ విషయంలో మరింత స్పష్టత కోసం వారి నమూనాలను పుణేలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. మంగళవారం గాంధీ ఆస్పత్రిలో 47 మంది అనుమానితుల నుంచి సేకరించిన నమూనాలను పరీక్షించగా.. 45 మందికి నెగిటివ్ రిపోర్ట్ వచ్చింది. కోవిడ్ సోకిందనే అనుమానంతో గాంధీ ఆస్పత్రికి తరలించిన నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిపల్లి వాసి బాలరాజ్‌కు కూడా వైరస్ సోకలేదని వెల్లడైంది. బుధవారం మరో 36 మంది నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు జరుపుతున్నారు. రాష్ట్రంలో తొలి కోవిడ్ కేసు బాధితుడు, మహేంద్రహిల్స్‌కు చెందిన యువకుడి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. ఇక కోవిడ్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వైరస్ అనుమానం ఉన్న వ్యక్తులు కార్పొరేట్ ఆస్పత్రులతోపాటు మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉండే హాస్పటల్స్‌లో చికిత్స చేయించుకోవచ్చని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ కోవిడ్ కలకలం సృష్టించింది. ఏపీలోని ఐదు జిల్లాల్లో పదిమందికి ఈ లక్షణాలు కనిపించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోవైపు దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య నెమ్మదిగా పెరుగుతోంది. ఇప్పటివరకు మొత్తం 29 మందికి ఈ మహమ్మారి సోకినట్టు తేలింది. కోవిడ్‌పై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) రంగంలోకి దిగింది. ఇది ఎలా వ్యాపిస్తుంది? దీని లక్షణాలు ఏమిటి? ఈ వైరస్‌ను నియంత్రించేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో స్పష్టం చేసింది.

వివరాలు 2,3,5 పేజీల్లో

ఈసారి హోలీకి దూరం

దేశంలో కోవిడ్ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఈ ఏడాది హోలీ వేడుకలకు దూరంగా ఉంటున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారీ జన సమూహాలకు దూరంగా ఉండాలన్న నిపుణుల సూచనల మేరకు తాను ఈసారి హోలీ మిలాన్ కార్యక్రమానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నానని ట్విట్టర్‌లో తెలిపారు. కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు కూడా హోలీ ఉత్సవాల్లో పాల్గొనకూడదని నిర్ణయించారు. రాష్ట్రపతి భవన్ కూడా ఈసారి హోలీ వేడుకలు రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

షా సభ వాయిదా

హైదరాబాద్‌లో ఈ నెల 15న జరగాల్సిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభా కార్యక్రమం వాయిదాపడింది. కోవిడ్ వైరస్ వ్యాప్తి నివారణకు కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్న నేపథ్యంలో బహిరంగ సభలు ఇతరత్రా రూపాల్లో భారీ జన సమూహాలు ఒక చోట చేరకుండా నిరోధించేందుకే పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. కోవిడ్ వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి తీసుకున్న నిర్ణయంలో భాగంగానే ఈ సభను వాయిదా వేసినట్లు వివరించింది. ప్రస్తుత పరిణామాలతో వాయిదా పడిన అమిత్‌షా పర్యటన, బహిరంగ సభ తేదీని ఎప్పుడు నిర్వహించాలన్న దానిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది.

దక్షిణాదిలో మనమే టాప్

- మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే మెరుగ్గా తెలంగాణ రాబడులు
- జనవరి నాటికి బడ్జెట్ అంచనాల్లో 77.19 శాతం ఆదాయం
- తర్వాత 76 శాతం రాబడులతో రెండో స్థానంలో తమిళనాడు
- మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కన్నా మెరుగ్గా 62 శాతం ఆదాయంతో ఏపీ ముందంజ

సాక్షి, హైదరాబాద్: ఆర్థిక మాంద్యం ప్రభావం కొంత ఉన్నప్పటికీ మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఆదాయం బాగానే వస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మిగిలిన నాలుగు రాష్ట్రాల కన్నా ఈ ఏడాది మనకు మెరుగైన ఆదాయమే వస్తోంది. 2019-20 బడ్జెట్ అంచనాల్లో ఈ ఏడాది వస్తుందని అంచనా వేసిన 1.37 లక్షల కోట్ల ఆదాయానికి గాను రూ.1.05 కోట్ల ఆదాయం మన రాష్ట్రానికి వచ్చినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లెక్కలు చెబుతున్నాయి. మన తర్వాత దక్షిణాదిలోని తమిళనాడులో 76 శాతం ఆదాయం వచ్చింది. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్ అంచనాలకు గాను జనవరి ముగిసే నాటికి 62 శాతం ఆదాయం రాగా, మహారాష్ట్ర (59), ఉత్తరప్రదేశ్ (59), పంజాబ్ (48 శాతం)ల కన్నా ఏపీ ఆదాయం మెరుగ్గా ఉండటం గమనార్హం.

కర్ణాటక, కేరళ, ఏపీ మన తర్వాతే..: దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఆదాయం బాగానే వస్తోందని కాగ్ లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికే 77 శాతం ఆదాయం సమకూరగా, తమిళనాడులో 76 శాతం వచ్చింది. ఇక ఈ ఏడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే కర్ణాటకలో 70 శాతం, కేరళలో 66 శాతం, ఏపీలో 62 శాతం రాబడులు వచ్చాయి. రూపాయల పరంగా చూస్తే అత్యధికంగా తమిళనాడు

మిగతా 4వ పేజీలో ▶

ఫేస్ మాస్కులతో పరీక్షలకు రావొచ్చు

ఇంటర్ వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు ఫేస్ మాస్కులతో పరీక్షలకు హాజరుకావొచ్చు. వాటర్ బాటిల్స్ కూడా తెచ్చుకోవచ్చు. విద్యాశాఖ ఈ ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. పరీక్షా కేంద్రం గేటు తెరిచే వరకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో గూమికూడతారని, అలా జరగకుండా ముందే గేట్లు తెరిచి విద్యార్థులను వారికి కేటాయించిన స్థానాల్లో వెళ్లి కూర్చునేందుకు అనుమతించాలని అధికారులను ఆదేశించింది. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందు పరీక్షా కేంద్రం గదుల్లోని అన్ని బల్లలు, కుర్చీలు, తలుపులు, స్విచ్ బోర్డు లను 'ఇన్‌ఫెక్షన్ల నివారిణి మందు'లో ముంచిన తడిగుడ్డతో శుభ్రపరచాలని సూచించింది.

హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలకు మాస్క్‌తో హాజరైన విద్యార్థిని

'స్కిల్డ్'లో గ్రేటర్ నం. 3

నైపుణ్య ఉద్యోగాల కల్పనలో మొదటి స్థానంలో ఢిల్లీ.. ఆ తర్వాత బెంగళూరు

- హైదరాబాద్ తర్వాతనే ముంబై, చెన్నై, కోల్‌కతా..
- 'లింక్డ్‌ఇన్' తాజా అధ్యయనం

సాక్షి, హైదరాబాద్

నైపుణ్యం కలిగిన ఉద్యోగులను ఆకర్షించటంలో దేశంలో మొదటి మూడు నగరాల్లో హైదరాబాద్ స్థానం దక్కించుకుంది. ఈ విషయంలో దేశ రాజధాని ఢిల్లీ తొలిస్థానంలో నిలిచింది. ద్వితీయస్థానంలో గ్రీన్‌సిటీ బెంగళూరు నిలిచింది. నైపుణ్యం గల ఉద్యోగులకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్న నగరాలపై అతిపెద్ద 'ప్రొఫెషనల్ నెట్‌వర్క్'అయిన 'లింక్డ్‌ఇన్' తాజా అధ్యయనం 'భారత ఉద్యోగస్తుల నివేదిక'లో ఈ వివరాలు వెల్లడించింది. కొత్తగా ఏఏ రంగాల్లో ఉద్యోగాలు అధికంగా వస్తున్నాయి.. ఎటువంటి నిపుణులకు గిరాకీ ఉంది.. దేశంలోని ఏఏ నగరాలు సమర్థులైన ఉద్యోగులను ఆకర్షించగలుగుతున్నాయి... అనే విశేషాలతో ఈ నివేదికను లింక్డ్‌ఇన్ రూపొందించింది.

యువ ఉద్యోగులు భారత్‌లోనే అధికం.. ప్రపంచవ్యాప్తంగా యువ జనాభా, యువ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో ఉన్న దేశం భారతేనని ఈ నివేదిక పేర్కొంది. ఉద్యోగాలు, ఉద్యోగస్తుల తీరుతెన్నులను ప్రతిబింబిస్తూ ఈ నివేదిక రూపొందించినట్లు

మిగతా 4వ పేజీలో ▶





ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..

- కోవిడ్-19 లక్షణాలు బయటపడేందుకు ఒకటి నుంచి 14 రోజులు పడుతుంది. శరీరంలోకి వైరస్ ప్రవేశించాక ఐదు రోజులకల్లా లక్షణాలు కనిపిస్తాయి.
- ధూమపానాన్ని మానేయాలి. నాటువైద్యం జోలికి వెళ్లొద్దు.
- ఒకటికి రెండు మాస్కులు ధరిస్తే రక్షణ లభిస్తుందనుకోవడం సరికాదు. సొంత వైద్యం, యాంటీబయాటిక్‌లు వద్దు.
- అనారోగ్యంగా అనిపిస్తే ఇంట్లోనే ఉండిపోవాలి. జ్వరం, దగ్గు లేదా ఊపిరిపీల్చుకోవడంలో ఇబ్బంది ఎదురైతే వైద్య సహాయం తీసుకోవాలి.
- అంతర్జాతీయంగా కోవిడ్ సమాచారం ఎప్పటికప్పుడు వైద్యవ్యవస్థకు అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ప్రభుత్వ వైద్యుల సలహా సూచనలు పాటించడం మేలు. కోవిడ్‌కు ఎక్కడ చికిత్స అందిస్తున్నారో కూడా ప్రభుత్వ వైద్యులకే తెలిసి ఉంటుంది.



యాంటీబయాటిక్స్‌తో తగ్గుతుందా?

కోవిడ్-19.. వైరస్ కారణంగా వచ్చే జబ్బు. కాబట్టి యాంటీబయాటిక్‌లు పనిచేయవు. వ్యాధి నివారణకు, చికిత్సకు యాంటీబయాటిక్‌లు వాడటం వల్ల ప్రయోజనం లేదు.

- డబ్ల్యూహెచ్‌ఓ

కోవిడ్.. డబ్ల్యూహెచ్‌ఓ 'గైడ్'

ఇప్పుడు ఏ ఇద్దరు కలిసినా 'కోవిడ్-19'పైనే చర్చ.. వైరస్ ఇలా వ్యాపిస్తుందని.. అలా సోకుతుందని.. ఫలానా జాగ్రత్తలు తీసుకోవాలని బయట వినిపిస్తున్న సలహా సూచనలెన్నో.. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) మాత్రం ఇలాంటివి నమ్మొద్దని చెబుతోంది. వైరస్ వ్యాప్తి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన వివరణ ఇచ్చింది.

గాలి ద్వారా సోకుతుందా?

సోకదు. వ్యాధి సోకిన వారి శ్వాస లేదా తుమ్ము కారణంగా వెలువడే చిన్న నీటి కణాల ద్వారా మాత్రమే కోవిడ్ ఒకరి నుంచి ఇంకొకరికి సోకుతుంది. మలమూత్రాదుల ద్వారా ఇతరులకు సోకే అవకాశాలు తక్కువ. కోవిడ్ మలంలోనూ ఉన్నట్లు ప్రాథమిక పరిశీలనలు చెబుతున్నా ఈ మార్గంలో ఇతరులకు వ్యాపించడం ప్రస్తుత విస్తృతికి ప్రధాన కారణం కాదు.

ఉపరితలంపై వైరస్ జీవితకాలం ఎంత?

కొన్ని గంటల నుంచి రోజుల పాటు బతికి ఉండవచ్చునని ఇప్పటివరకు జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఏ రకమైన ఉపరితలం?, ఉష్ణోగ్రత, గాల్లో తేమశాతం, వాతావరణం వంటి అంశాలపై ఇది ఆధారపడి ఉంటుంది.

చేతుల శుభ్రం ఎందుకు?

సోప్, ద్రవం, శానిటైజర్ వంటి వాటితో తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల చేతి ఉపరితలంపై వైరస్ ఉంటే నశించిపోతుంది.

జలుబు, దగ్గు ఉన్న వారికి దూరంగా ఉండాలా?

దగ్గు, తుమ్ములతో బాధపడుతున్న వారికి కనీసం మూడడుగుల దూరంలో ఉండాలి. దగ్గు లేదా తుమ్ముల ద్వారా నోరు, ముక్కు నుంచి బయటకొచ్చే అతిసూక్ష్మ ద్రవకణాల్లో వైరస్ ఉండొచ్చు. దగ్గరగా ఉంటే ఆ ద్రవాలను పక్కనున్న వారూ పీల్చే అవకాశాలు ఎక్కువ.

కళ్లు, ముక్కు, నోరు ముట్టరాదా?

వైరస్ ఉన్న ఉపరితలాన్ని ముట్టుకున్న చేతులతో ఇతర శరీర భాగాలను ముట్టుకుంటే మనకూ వైరస్ సోకే అవకాశం ఉంటుంది.

తుమ్ములొస్తే ఏం చేయాలి?

తుమ్మొచ్చినా, దగ్గొచ్చినా అరచేతులతో కాకుండా, మోచేతిని ముఖానికి అడ్డుగా పెట్టుకోవాలి. లేదంటే టిష్యూ పేపర్‌ను ఉపయోగించి, వెంటనే దాన్ని చెత్తబుట్టలో పడేయాలి. ఇలా చేయడం వల్ల కోవిడ్-19 నుంచే కాదు.. సాధారణ జలుబు నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

మందు, వైద్యం ఉన్నాయా?

ప్రస్తుతానికి లేవు. యాంటీ వైరల్ మందులు కూడా అభివృద్ధి చేయలేదు. అయితే కోవిడ్ బాధితులకు ఉన్న రోగ లక్షణాలను తగ్గించేందుకు కొన్ని మందులు వాడతారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వైరస్ మరణాల రేటు 3.4% మాత్రమే. అంటే వంద మందికి వ్యాధి సోకితే 97 మంది చికిత్సతో స్వస్థత పొందుతారు. కోవిడ్ కు విరుగుడుగా కొన్ని వ్యాక్సిన్లను ప్రస్తుతం పరీక్షిస్తున్నారు.

మాస్కులు అందరికీ అక్కర్లేదు..

- దగ్గు, జలుబు వంటి శ్వాస సంబంధ సమస్యలు లేనివారికి మాస్కులతో పనిలేదు. కోవిడ్-19 లక్షణాలు (జ్వరం, దగ్గు) ఉన్న వారే మాస్కులు తొడుక్కోవాలని డబ్ల్యూహెచ్‌ఓ సూచిస్తోంది. కోవిడ్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించే వైద్య సిబ్బంది మాత్రం మాస్కులు తప్పనిసరిగా వాడాలి. తద్వారా నిజంగా అవసరమున్న వారికి మాస్కులు అందుబాటులో ఉంటాయని చెబుతోంది.
- సోప్, శానిటైజర్‌లతో చేతుల్ని శుభ్రం చేసుకున్నాకే మాస్కులు ముట్టుకోవాలి.
- లోహపు పట్టీ ఉన్న భాగం ముక్కు వద్ద ఉండాలి. ముక్కు, నోరు పూర్తిగా కప్పి ఉండేలా చూడాలి.
- వాడేశాక మాస్క్ ఉపరితలాన్ని తాకకుండానే చెత్తబుట్టలో వేయాలి. చేతులు శుభ్రంగా కడుక్కున్నాకే ఇతర పనులు చేపట్టాలి.

- సాక్షి, హైదరాబాద్



ఓ ప్రభుత్వ పాఠశాలలో మాస్కులతో పాఠాలు వింటున్న విద్యార్థులు

మరో ఇద్దరికి పాజిటివ్?

తాజా కోవిడ్ బాధితుల్లో ఒకరు టెకీ..	మరొకరు హౌస్‌కీపింగ్ వర్కర్	నిలకడగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆరోగ్యం	పరీక్షలు నిర్వహించిన మరో 45 మందికి నెగెటివ్

సాక్షి, హైదరాబాద్: కోవిడ్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ పెరుగుతుండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మంగళవారం గాంధీ ఆస్పత్రిలో 47 మంది నుంచి నమూనాలు సేకరించి పరీక్షించగా, వీరిలో 45 మందికి నెగెటివ్ వచ్చినట్లు వైద్య ఆరోగ్య శాఖ బుధవారం ప్రకటించింది. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు అనుమానిత బాధితులకు పాజిటివ్ వచ్చినట్లు తేలిందని వెల్లడించింది. మరింత స్పష్టత కోసం వారి నుంచి రెండోసారి నమూనాలు సేకరించి, పరీక్ష కోసం పుణే వైరాలజీ ల్యాబ్‌కు పంపారు. వారి రిపోర్టులు ఇంకా రావాల్సి ఉంది. కాగా, బుధవారం మరో 36 మంది అనుమానితుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు జరుపుతున్నారు.

ఇటీవలే ఇటలీ వెళ్లొచ్చి..

తాజాగా కోవిడ్ సోకిన వారిలో ఒకరు అపోలో ఆస్పత్రికి చెందిన హౌస్ కీపింగ్ వర్కర్(మహిళ 40) కాగా, మరొకరు ఇటలీ నుంచి వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని (32)ఉన్నారు. ఇటలీ నుంచి వచ్చిన టెకీ గత నెల 28న కొంపెల్లి జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ హోటల్లో బస చేసి, ఆ తర్వాత మరో హోటల్‌కు మారినట్లు తెలిసింది. ఆమెకు పాజిటివ్ రావడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమై, ఆమె పర్యటించిన ప్రాంతాలను, కలిసిన వ్యక్తులను కనిపెట్టే పనిలో పడ్డారు.

క్యూ కడుతున్న టెకీలు..

ఇటలీ వెళ్లివచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు కోవిడ్ పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో ఆ కంపెనీలో పని చేస్తున్న టెకీలు గాంధీ ఆస్పత్రికి క్యూ కడుతున్నారు. బుధవారం సాయంత్రం వరకు ఐసోలేషన్ వార్డులో 24 మంది అనుమానితులు చేరినట్లు తెలిసింది. గాంధీ ఐసోలేషన్ వార్డుల్లో 27 పడకలు మాత్రమే అందుబాటులో ఉండటంతో చెకప్ కోసం వస్తున్న ఇంకొందరిని ఫీవర్, చెస్ట్ ఆస్పత్రులకు మందే వచ్చారు. గాంధీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సెలవులను రద్దు చేస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

నిలకడగా ఆరోగ్యం

ప్రస్తుతం కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయి గత రెండు రోజుల నుంచి గాంధీ ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్న మహేంద్రహిల్స్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (24) ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు ప్రకటించాయి. జ్వరం తగ్గిందని, ఊపిరితిత్తులు, గుండె ఇతర శరీర భాగాలు సక్రమంగా పనిచేస్తున్నాయని వివరించారు. కాగా, బాధితుడి తల్లిదండ్రులతో పాటు అదే మంది అనుమానితుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు జరుపుతున్నారు.

ఫీవర్‌లో మరో రెండు..

నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో బుధవారం మరో రెండు అనుమానిత కోవిడ్ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఎర్రగడ్డకు చెందిన ఓ యువకుడు(28), మియాపూర్‌కు చెందిన మరో వ్యక్తి(33) ఇటీవల విదేశాలకు వెళ్లి వచ్చారు. కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న వీరు ఫీవర్ ఆసుపత్రికి వచ్చారు. వీరిద్దరినీ ఐసోలేషన్ వార్డులో చేర్చుకుని పర్యవేక్షించారు. వారి నుంచి సేకరించిన నమూనాలను కోవిడ్ పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి పంపారు. కాగా, షాహినాత్‌నగర్‌కు చెందిన ఓ వైద్యుడు (53) ఇటీవల విదేశాలకు వెళ్లి వచ్చారు. కోవిడ్ అనుమానంతో బుధవారం ఫీవర్ ఆసుపత్రికి వచ్చారు. అయితే పరీక్షల కోసం ఐసోలేషన్ వార్డులో చేరాలని వైద్యులు సూచించగా, చెప్పాపెట్టకుండా అక్కడి నుంచి ఆ వైద్యుడు వెళ్లిపోయారని ఆస్పత్రివర్గాలు తెలిపాయి.

గాంధీ ఆస్పత్రిలో మాస్కులు ధరించి విధులకు హాజరవుతున్న జూనియర్ డాక్టర్లు

వైరస్‌ల తీరే వేరు!

- అందువల్లే ఇప్పటికీ వైరస్‌లకు చికిత్స లేదు
- వాతావరణానికి, కోవిడ్‌కు సంబంధం లేదు
- 'సాక్షి'తో సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేశ్‌మిశ్రా

భారత్‌లాంటి ఉష్ణమండల ప్రాంతాల్లో 'కోవిడ్-19' బతికి బట్టకట్టదు.. మాస్కులు ధరిస్తే వైరస్ దరిచేరదు.. 'కోవిడ్' నేపథ్యంలో వినిపిస్తున్న మాటలివి.

అయితే, వీటిలో వాస్తవం కొంతేనని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ డైరెక్టర్ డాక్టర్ రాకేశ్‌మిశ్రా చెబుతున్నారు. వాతావరణానికి, కోవిడ్‌కు సంబంధం ఉన్నట్టు ఎలాంటి శాస్త్రీయ ఆధారాల్లేవని ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ చెప్పారు. వైరస్ నుంచి రక్షణ కంటూ చాలామంది మాస్కులు ధరిస్తున్నారని.. ఆరోగ్యవంతులకు ఇవి అవసరం లేదని, దగ్గు, జలుబు వంటివి ఉన్న వారు మాస్కులు తొడుక్కోవడం వల్ల ఆయా సమస్యలకు కారణమైన సూక్ష్మజీవులు ఇతరులకు సోకకుండా జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. కోవిడ్-19 విషయంలో మాత్రం వ్యాధి సోకిన వారు లేదా లక్షణాలున్న వారు, రోగులకు వైద్య సాయం అందిస్తున్న వారు మాత్రమే మాస్కులు తొడుక్కోవడం మేలని సూచించారు.

తెలివిమీరిన వైరస్‌లు

కోవిడ్ కొత్తది కాకపోయినా, చాలాకాలంగా దీనిపై పరిశోధనలు జరుగుతున్నా ఇప్పటికీ తగిన చికిత్స లేకపోవడానికి వైరస్‌ల తీరుతెన్నులు కారణమని డాక్టర్ రాకేశ్‌మిశ్రా తెలిపారు. బ్యాక్టీరియా కంటే తక్కువ సైజుండే వైరస్‌లకు సొంతంగా పునరుత్పత్తి చేసే సామర్థ్యం ఉండదని, అందుకే ఇది పరాన్నజీవి మాదిరిగా ఇతరుల శరీర కణాల్లోకి చొరబడి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుందన్నారు. కోవిడ్ వంటివి తరచూ రూపురేఖలను మార్చుకుంటాయని, ఫలితంగా వాటిని మన రోగ నిరోధక వ్యవస్థ గుర్తించలేదన్నారు. అందువల్లే కొన్నేళ్లుగా కోవిడ్ కుటుంబంలోని సార్స్, మెర్స్ వైరస్‌ల గురించి తెలిసినా చికిత్సను అభివృద్ధి చేయలేకపోయామని వివరించారు. అయితే వైరస్‌లు ఎలా సోకుతాయి? ఎలా వ్యాపిస్తాయన్న అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండటం వల్ల కోవిడ్-19ను సమర్థంగా ఎదుర్కోగలుగుతున్నామన్నారు.

'కోవిడ్' వేడికి చస్తుందా?

కోవిడ్ వేడి వాతావరణంలో బతకలేదనేందుకు శాస్త్రీయ ఆధారాల్లేవని రాకేశ్ మిశ్రా తెలిపారు. సాధారణ వ్యక్తులు కోవిడ్ నుంచి రక్షణ కోసమని మాస్కులు తొడుక్కోవడం అనవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కోవిడ్, సార్స్, మెర్స్ వంటి వైరస్ సమస్యలన్నింటికీ ఒకే మందు కనుక్కోవడం అసాధ్యం కాదని, ఆ దిశగా ప్రయత్నాలు జరగాలన్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నందున భారత్‌లో కోవిడ్ పెద్ద ఆరోగ్య సమస్యగా మారే అవకాశాల్లేవన్నారు. చైనాలో 90 వేలమందికి సోకి, మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయినా.. మరణించిన వారిలో 80ఏళ్లు పైబడిన వారు ఎక్కువగా ఉండటం గమనించాలన్నారు.

పిల్లలపై ప్రభావం తక్కువే!

వారిలో చాలా తక్కువ మందికి తీవ్ర అనారోగ్యం

సాక్షి, హైదరాబాద్: కోవిడ్ (కరోనా) పేరు వినగానే ఇప్పుడు అందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అయితే ఈ మహమ్మారి పిల్లల జోలికి మాత్రం వెళ్లట్లేదు. ఎందుకని అడిగితే.. తమ వద్ద సమాధానం లేదంటున్నారు శాస్త్రవేత్తలు. చైనాలో ప్రతి వెయ్యి మందిలో 24 మంది పిల్లలు మాత్రమే కోవిడ్ బారినపడ్డారు. వారిలో కూడా రెండున్నర శాతం మందిలో మాత్రమే తీవ్రమైన వ్యాధి లక్షణాలు కనిపించగా.. తీవ్రమైన అనారోగ్యం పాలైంది అంతకంటే తక్కువే. పదేళ్ల వయసు లోపు పిల్లలు ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకు మరణించింది లేదు. అందరికీ సోకే వైరస్ పసి పిల్లలపై ప్రభావం చూపకపోవడం వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? ఈ విషయమే తమకూ అంతుబట్టట్లేదని చెబుతున్నారు శాస్త్రవేత్తలు.

కరోనా వైరస్ కుటుంబానికే చెందిన సార్స్, మెర్స్ వైరస్‌లు పిల్లలు, పెద్దలపై ఒకే రకమైన ప్రభావం చూపుతాయని, కానీ కోవిడ్ మాత్రం భిన్నంగా ఉందని అమెరికాలోని క్లీవ్‌లాండ్ క్లినిక్‌కు చెందిన డాక్టర్ ఫ్రాంక్ ఎస్పర్ చెబుతున్నారు. చిన్న పిల్లల్లో రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండటం, వయసు పెరిగే కొద్దీ ఈ వ్యవస్థ బలహీనపడటం ఒక కారణం కావొచ్చని మరో శాస్త్రవేత్త అభిప్రాయపడ్డారు.

ఇతర కారణాలూ ఉన్నాయి..

కొత్త కరోనా వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపకపోయేందుకు వారి ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులు కారణమని తొలుత భావించారు. కాలుష్యం, ధూమపానం వంటి సమస్యలేకపోవడం వారికి రక్షణగా నిలిచిందని అంచనా వేశారు. అయితే జలుబు వంటి జబ్బులకు కారణమైన కరోనా వైరస్‌లు పిల్లలకు పలుమార్లు సోకినా వారి రక్తంలో యాంటీబాడీలు అభివృద్ధి చెంది ఉంటాయి కాబట్టి.. కొత్త కరోనా వైరస్ వారి పై ఎక్కువ ప్రభావం చూపకపోవచ్చని కొందరు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లల శరీరాల్లోని రోగ నిరోధక వ్యవస్థ స్పందన పెద్దల కంటే వేగంగా ఉంటుందని చెబుతున్నారు. చైనాలో 2019 డిసెంబర్ 8 నుంచి ఫిబ్రవరి 6 మధ్య 9 మంది నవజాత శిశువులే కరోనా బారినపడి ఆసుపత్రిలో చేరారని, వీరిలో ఎవరినీ ఐసీయూలో ఉంచాల్సిన పరిస్థితులు రాలేదని పేర్కొంటున్నారు. పిల్లలపై వైరస్ ప్రభావం తక్కువగా ఉండేందుకు కారణాన్ని తెలుసుకునేంత వరకు నివారణ చర్యలు తీసుకోవాల్సిందేనని సూచిస్తున్నారు.



కోవిడ్‌కు కూడా ఎబోలా మందే!

- చైనాలో గిలియడ్ 'రెమిడిస్‌విర్'క్లినికల్ ట్రయల్స్
- దేశీయ అవసరాల కోసం 'ఏపీఐ'అభివృద్ధిలో ఐఐసీటీ
- ఔషధ తయారీ కోసం ముంబై ఫార్మా కంపెనీతో ఒప్పందం
- 'సాక్షి'తో ఐఐసీటీ డైరెక్టర్ శ్రీవారి చంద్రశేఖర్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్-19 వైరస్‌కు ఔషధాన్ని హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) అభివృద్ధి చేస్తోంది. దశాబ్దం కింద వచ్చిన ఎబోలా వైరస్ లక్షణాలే కోవిడ్‌లోనూ ఉన్నాయని.. అందుకే ఎబోలా యాంటీ వైరల్ డ్రగ్ రెమ్‌డెసివిర్‌ను రివర్స్ ఇంజనీరింగ్ పద్ధతిలో యాక్టివ్ ఫార్మా సూటికల్ ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ) అభివృద్ధి చేస్తున్నామని ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ 'సాక్షి బిజినెస్ బ్యూరో'తో చెప్పారు. ఇప్పటికే ప్రపంచ ఫార్మా దిగ్గజం, రెమిడిస్‌విర్‌ను అభివృద్ధి చేసిన గిలియడ్ సైన్సెస్ కంపెనీ.. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) అనుమతితో చైనా, దక్షిణ కొరియా దేశాల్లో కోవిడ్ సోకిన వారిపై ఫేజ్-3 క్లినికల్ ట్రయల్స్ చేసింది. ఇది విజయవంతమైతే మన దేశీయ అవసరాల కోసం ఇతర దేశాల మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా మనమే ఔషధాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

2 నెలల్లో ఏపీఐ తయారీ..

'ఏపీఐ అభివృద్ధి కోసం అవసరమైన రైబోస్, పిర్రోల్, అలనీన్, కార్బోహైడ్రేట్స్-5 వంటి ముడి పదార్థాలను పెద్ద ఎత్తున సమీకరించాం. తొలుత శాంపిల్ ఏపీఐ కోసం 50 గ్రాములను తయారు చేస్తున్నాం. 15 మంది శాస్త్రవేత్తలు 2 విడతలుగా అభివృద్ధి పనిలో నిమగ్నమయ్యారు. 2 నెలల్లో పూర్తి స్థాయి ఏపీఐ సిద్ధమవుతుంది'అని చంద్రశేఖర్ తెలిపారు.

ముంబై ఫార్మాతో ఒప్పందం..

'ఐఐసీటీలోని 3 స్టార్టప్ కంపెనీలు ఏపీఐకి అవసరమైన సాంకేతిక అభివృద్ధిలో సాయం చేస్తున్నాయి. ఏపీఐ తయారీ పూర్తయి, దేశీయ అవసరాల కోసం ఔషధ తయారీ అవసరమని కేంద్రం భావిస్తే.. బల్క్‌లో తయారు చేసేందుకు ముంబైకు చెందిన ఫార్మా కంపెనీతో ఒప్పందం చేసుకున్నాం. స్థానిక మార్కెట్ కోసం ఔషధ తయారీకి హైదరాబాద్‌కు చెందిన రెండు, మూడు ఫార్మా కంపెనీలకు ఏపీఐలను అందిస్తాం'అని వివరించారు.

రోగ నిరోధక శక్తి పెంచుకుంటే చాలు..

ఎక్కువ ఉష్ణోగ్రతలో వైరస్ తన రూపాన్ని, నిర్మాణాన్ని మార్చుకుంటుంది. ఇప్పుడు సాంకేతికత, అవగాహన పెరిగింది కాబట్టి వైరస్‌ను సమర్థంగా నివారించొచ్చు. వైరస్ సోకాలంటే ఏదైనా పరాన్నజీవి కావాలి. కోవిడ్‌ను తట్టుకునే రోగనిరోధక శక్తి మన శరీరానికి ఉంటుంది. దాన్ని బలోపేతం చేస్తే చాలు. ఆస్తమా, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధి ఉన్నవారికి సంక్రమించే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. అందరూ 2-3 నెలలు ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుంది.

కోవిడ్ వదంతులు వ్యాపించే
వారిపై చర్యలు: డీజీపీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో సాధారణ జన జీవనానికి భంగం కలిగించేలా కోవిడ్ వైరస్ గురించి సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేయవద్దని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి సూచించారు. కోవిడ్-19 నివారణపై వైద్య, ఆరోగ్య శాఖ చేసిన సలహాలు సూచనలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని స్పష్టంచేశారు. ఈ వైరస్ వ్యాప్తిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం నిర్వహించే వారిపట్ల గట్టి నిఘా ఉంచామని, ఈ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని మహేందర్‌రెడ్డి ట్విట్టర్‌లో హెచ్చరించారు.

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ బస్సుల్లో పెద్దసంఖ్యలో ప్రయాణాలు సాగేందున.. ఎవరికైనా కోవిడ్ ఇన్‌ఫెక్షన్ ఉంటే ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో రసాయన జలాలతో బస్సులను శుభ్రంచేసే పనిని అధికారులు ప్రారంభించారు. ఇప్పటికే బెంగళూరులో ఆర్టీసీ బస్సులను రసాయన జలాలతో శుభ్రపరుస్తుండటాన్ని గుర్తించిన మంత్రి కేటీఆర్..

ఆర్టీసీ, మెట్రోకు కోవిడ్ ఎఫెక్ట్
రసాయన జలాలతో శుభ్రం

మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులపై దృష్టి సారించాలని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు, ఇతర అధికారులకు సూచించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం నుంచి అన్ని బస్సులు, మెట్రోల్లో హైపోక్లోరైడ్, ఇతర రసాయన ద్రావణాలతో శుభ్రంచేసే పని ప్రారంభించారు.

మెట్రోలో...

ఏపీలో కోవిడ్ అనుమానిత కేసులు



ఏపీలోనూ కోవిడ్-19 అనుమానిత కేసులు నమోదయ్యాయి. విజయవాడలో ఒకరు, పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం బి.కొండేపాడులో ఇద్దరు, శ్రీకాకుళం జిల్లా సోంపేటలో ముగ్గురు, తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన ఒకరు, విశాఖ ఎయిర్ పోర్టులో ముగ్గురు జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతుండటంతో వారిని ముందు జాగ్రత్త చర్యగా ఐసోలేషన్ సెంటర్లకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి రక్తం, గొంతు నుంచి స్వాటం శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు పంపించారు.

మైండ్ స్పేస్ బిల్డింగ్: కోవిడ్ కలకలం నేపథ్యంలో ఇంటికి వెళ్లిపోతున్న ఐటీ ఉద్యోగులు

ఐటీలో హై అలర్ట్!

- మైండ్‌స్పేస్‌లో మహిళా టెకీకి కోవిడ్ లక్షణాలు
- ఇటీవలే ఇటలీ నుంచి వచ్చిన బాధితురాలు
- గాంధీ ఆస్పత్రిలో చికిత్స
- నిమిషాల వ్యవధిలో వెళ్లిపోయిన ఐటీ ఉద్యోగులు
- కంపెనీలు మూసివేస్తున్నారంటూ ప్రచారం
- అలాంటిది ఏమీ లేదని జయేశ్ రంజన్ స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్/గచ్చిబౌలి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఐటీకి కేంద్ర బిందువుగా ఉన్న మాదాపూర్‌లో బుధవారం కోవిడ్ కలకలం రేగింది. మైండ్‌స్పేస్ బిల్డింగ్-20లోని డీఎస్ఎం కంపెనీలో పనిచేస్తున్న ఓ మహిళా టెకీకి కోవిడ్ వచ్చిందనే సమాచారం రావడంతో ఐటీ జోన్ హై అలర్ట్ అయింది. వారం రోజుల క్రితం ఇటలీ నుంచి వచ్చిన ఆమెకు కోవిడ్ లక్షణాలు బయటపడడంతో గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డులో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే మైండ్ స్పేస్‌లోని ఉద్యోగులు నిమిషాల వ్యవధిలోనే ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. వైరస్ నివారణ దిశగా చర్యలు చేపట్టాయి. హైటెక్ సిటీ, మాదాపూర్ ,గచ్చిబౌలి ఫైనాన్షియల్ జిల్లా, రాయదుర్గం ప్రాంతాల్లో దాదాపు 600కి పైగా ఐటీ సంబంధిత రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. వీటిలో దాదాపు 6 లక్షల మంది పనిచేస్తున్నారు. వ్యాపార, వాణిజ్య, నైపుణ్య శిక్షణ తదితర కార్యకలాపాల్లో భాగంగా ఇక్కడి ఉద్యోగులు సింగపూర్, మలేషియా, హాంకాంగ్ తదితర దేశాలకు వెళ్లి రావాల్సి ఉంటుంది. అలాగే ఆయా దేశాల నిపుణులు సైతం సాధారణంగా నెలకు సుమారు 5వేల మంది వరకు ఇక్కడకి వచ్చి వెళుతుంటారు. ఈ నేపథ్యంలో ఐటీ జోన్‌లో కోవిడ్ కలకలం రేగడంతో ఆయా కంపెనీలు తమ ఉద్యోగులకు పలు సూచనలు చేశాయి. కరచాలనం చేయడం నిలిపివేయాలని పేర్కొనడంతోపాటు విదేశీయానానికి, వారాంతపు టూర్లకు దూరంగా ఉండాలని ఆదేశించాయి. విదేశాలకు వెళ్లి వచ్చిన వారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని స్పష్టంచేశాయి. తమ కార్యాలయ పరిసరాలు, కామన్ ఏరియాలను డిటర్జంట్‌లు, అధిక గాఢత కలిగిన స్పిరిట్‌లతో శుభ్రం చేసినట్టు వెల్లడించాయి.

వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వొద్దు: జయేశ్ రంజన్

కోవిడ్‌పై వస్తున్న వదంతులను నమ్మి వర్క్ ఫ్రం హోమ్‌కు అనుమతి ఇవ్వవద్దని ఐటీ కంపెనీలకు రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ సూచించారు. ఒకవేళ వర్క్ ఫ్రం హోమ్‌కు అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్పష్టంచేశారు. ఓ మహిళా టెకీకి కోవిడ్ లక్షణాలు ఉండటంలో మైండ్‌స్పేస్‌లో కంపెనీలు మూసివేస్తున్నారని ప్రచారం జరగడంతో గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మైండ్‌స్పేస్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తున్న మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇటీవల ఇటలీ నుంచి హైదరాబాద్ వచ్చారని తెలిపారు. కోవిడ్ సోకిందనే అనుమానం రావడంతో ఆమె నుంచి నమూనాలు సేకరించి పుణేలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించినట్టు చెప్పారు. గురువారం ఆ నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు. మైండ్‌స్పేస్ 9వ అంతస్తులో ఆమెతో పాటు పనిచేస్తున్న 23 మందిని గుర్తించామని వివరించారు. అదే భవనంలోని 4వ అంతస్తులో ఆమె భర్త పనిచేస్తున్నారని, ఆయనతోపాటు మరో 65 మంది కలిసి పనిచేస్తున్నవారిని కూడా గుర్తించామని పేర్కొన్నారు. వీరిద్దరూ పనిచేస్తున్న రెండు కంపెనీలతోపాటు అదే భవనంలో ఉన్న మరో రెండు కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అవకాశం ఇచ్చాయన్నారు. అనుమానితులు ఉన్నా.. వైరస్ ప్రభావం కేవలం 12 గంటలే ఉంటుందని, గురువారం భార్యాభర్తలు మినహా మిగిలిన ఉద్యోగులంతా ఆఫీస్ నుంచి విధులు నిర్వహిస్తారని ఆయన స్పష్టంచేశారు. మాస్క్‌లు అందించేందుకు ఇంటెల్, కాగ్నిజెంట్, వెల్స్‌ఫార్గో, టీసీఎస్, క్యాప్ జెమినీ సంస్థలు ముందుకు వచ్చాయని.. దగ్గు, జలుబు ఉన్నవారు మాత్రమే వాటిని ధరించాలని సూచించారు.

ఐదు శాతం మందికే పాజిటివ్ వచ్చే ఛాన్స్...

తెలంగాణలో కోవిడ్ పాజిటివ్ కేసు ఒక్కటి మాత్రమే నమోదైందని రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. మైండ్‌స్పేస్‌లో పనిచేసే మహిళా టెకీ రిపోర్ట్ ఇంకా రావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 45 నమూనాలు నెగిటివ్‌గా వచ్చాయని.. ఇద్దరి నమూనాలను మాత్రమే పుణేకు పంపినట్టు తెలిపారు. దాదాపు 81 శాతం మందికి కోవిడ్ సోకదని, 14 శాతం మందిలో లక్షణాలు కనిపిస్తాయని, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే కేవలం ఐదు శాతం మందికి మాత్రమే పాజిటివ్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. కోవిడ్ నేపథ్యంలో ఐటీ కంపెనీలు ఖాళీ చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

బయోమెట్రిక్‌ను మార్చేశాం

కోవిడ్ వైరస్ నేపథ్యంలో ఇప్పటికే బయోమెట్రిక్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం. వేలి ముద్రతో కాకుండా ఐడెంటిటీ కార్డులతోనూ బయోమెట్రిక్ పని చేస్తుంది. ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పుడు ఉద్యోగులకు ల్యాప్‌టాప్‌లు, రవాణా, ఇంటర్నెట్ ఇచ్చే అంశాలపై సూచనలిచ్చాం. ముందు జాగ్రత్తలపై కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్నాం.

– మురళి బొళ్లు, హైసియా అధ్యక్షుడు

వదంతులు నమ్మొద్దు

రహేజా మైండ్‌స్పేస్‌లోని భవనం నెంబర్ 20లో శానిటైజేషన్ చేశాం. ఆ భవనంలోని మొత్తం 9 కంపెనీలలో దాదాపు 7,300 మంది ఉద్యోగులు ఉన్నారు. నాలుగు కంపెనీలలో దాదాపు రెండు వేల మందికి వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఒక్కరోజు అనుమతి ఇచ్చారు. కంపెనీలు ఖాళీ అవుతున్నాయనే వదంతులను ఎవరూ నమ్మవద్దు.

– శ్రవణ్ గోనే, రహేజా సీఈఓ

కోవిడ్ బాధితుడి కుటుంబ సభ్యులు సేఫ్

సాక్షి, హైదరాబాద్: ఇటలీ నుంచి వచ్చిన వ్యక్తితో పాటు, కోవిడ్ పాజిటివ్ వ్యక్తికి చికిత్స అందించిన అపోలో ఆసుపత్రి శానిటేషన్ వర్కర్ నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి తిరిగి బుధవారం పంపించామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం సాయంత్రానికి రిపోర్టులు వచ్చే అవకాశముందన్నారు. గాంధీ ఆస్పత్రిలో 47 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని, అందులో 45 మందికి నెగెటివ్ రిపోర్టు వచ్చిందని తెలిపారు. వారందరినీ ఇంటికి పంపామన్నారు. ఇద్దరి నివేదికల్లో స్పష్టత కోసం పుణే ల్యాబ్‌కు పంపామని చెప్పారు. కోవిడ్ వివరాలను కేంద్రం పూర్తి స్థాయిలో నిర్ధారించాకే ప్రకటిస్తుందన్నారు. దుబాయ్ నుంచి వచ్చిన వ్యక్తితో పాటు ప్రయాణించిన వ్యక్తులు, కుటుంబసభ్యులకు పరీక్షలు నిర్వహించామన్నారు. కోవిడ్ సోకిన వ్యక్తి కుటుంబసభ్యులకు నెగెటివ్ రిపోర్టు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలోని ఏ వ్యక్తికీ కోవిడ్ సోకలేదని, ఇతర దేశాల నుంచి ఇక్కడికి వచ్చిన వారికే వచ్చిందని స్పష్టం చేశారు. వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తే ప్రజలు భయాందోళనలకు గురవుతారని పేర్కొన్నారు. అనుభవం లేని, అవగాహనలేని కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వ్యాధి సోకిన వ్యక్తి ఇంటి చుట్టుపక్కల నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేంద్రాన్ని 50 వేల మాస్కులు పంపాలని అడిగినట్లు తెలిపారు. సామాజిక బాధ్యతతో కోవిడ్ బాధితులకు ఉచితంగా చికిత్స అందించేందుకు ముందుకు వచ్చిన ప్రైవేటు మెడికల్ కాలేజీ యాజమాన్యాలకు మంత్రి కృతజ్ఞతలు వెల్లడించారు. పూర్తి స్థాయిలో కోవిడ్ పర్యవేక్షణ కంట్రోల్ రూమ్‌లో ఉండి పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్ కూడా కోవిడ్ పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల వెల్లడి
- రెండు కేసుల శాంపిళ్లను పుణేకు పంపామని స్పష్టీకరణ

ఏప్రిల్ 2 నుంచి ఏఐటీయూసీ సభలు

హైదరాబాద్: ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు ఏప్రిల్ 2 నుంచి 5 వరకు కేరళలోని అలప్పుజ నగరంలో జరగనున్నాయని ఆ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు టి.నరసింహన్ వెల్లడించారు. హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహన్ మాట్లాడుతూ.. వందేళ్ల పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల దోపిడీకి అండగా నిలిచిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనలో కీలకపాత్ర పోషించిన నాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగాన్ని అమ్మేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ.. అనేక అంశాలలో కార్మికవర్గం హక్కులు కోల్పోతూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో జాతీయ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి 3 వేల మంది, తెలంగాణ నుంచి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ యూసఫ్, బి.వెంకటేశం, యం.నర్సింహ, ఎం.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చికిత్స

- ప్రైవేటు మెడికల్ కాలేజీల అనుబంధ ఆసుపత్రుల్లోనూ ఉచిత వైద్యం
- అంగీకరించిన యాజమాన్యాలు..

సాక్షి, హైదరాబాద్: కోవిడ్ అనుమానిత లక్షణాలున్నవారు ఇక నుంచి గాంధీ, ఫీవర్, ఛాతీ వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లోకే రానక్కర్లేదు. ఇష్టమైన కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని అనుబంధ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవచ్చు. అయితే వారికి కోవిడ్ నిర్ధారణ పరీక్షలు మాత్రం గాంధీ ఆసుపత్రిలోనే చేస్తారు. ఇక ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరినవారు ప్రత్యేకంగా నిర్ధారణ పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి రావాల్సిన అవసరం లేదు. గాంధీ ఆసుపత్రి సిబ్బందే ఆయా ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి శాంపిళ్లను సేకరించుకొని వస్తారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతి తీసుకుంది. వెంటనే ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలతో మంత్రి ఈటల రాజేందర్, కాళోజీ నారాయణరావు ఆరోగ్య వర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి చర్చలు జరిపారు.

2 కేసులతో పరిస్థితి సీరియస్..

రాష్ట్రంలో ఇప్పటికే కోవిడ్ కేసు నమోదు కావడం, మరో రెండు కేసుల శాంపిళ్లను పుణేకు పంపించడంతో రాష్ట్రంలో పరిస్థితి ఒక్కసారి సీరియస్‌గా మారింది. పైగా ఆ రెండు కేసుల్లోనూ కోవిడ్ పాజిటివ్ అనుమానిత శాంపిల్స్‌లో వైరల్ లోడ్ తీవ్రంగా ఉందని కేంద్రం ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశాలుండటంతో అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలోని 22 ప్రైవేటు మెడికల్ కాలేజీలు.. తమ కాలేజీల్లోని అనుబంధ ఆసుపత్రుల్లో కోవిడ్ ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. అలాగే చికిత్స కూడా ఉచితంగా అందిస్తామని వెల్లడించాయి. 22 కాలేజీల్లో మొత్తం 1,080 వరకు ఐసోలేషన్ పడకలు అందుబాటులోకి రానున్నాయి. వారి దగ్గర చేరే రోగుల శాంపిల్స్‌ను విధిగా గాంధీ ఆసుపత్రికి పంపాలి.

ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్..

కోవిడ్ వైరస్ విస్తరించకుండా, సమగ్రంగా పర్యవేక్షించడం కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కోఠిలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనరేట్‌లో దీన్ని గురువారం నుంచి అందుబాటులోకి తెస్తారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిధిలో 6 కమిటీలు ఏర్పాటు చేశారు.

నేడు కమిటీ పర్యవేక్షకుల పేర్లు ప్రకటన..

కోవిడ్ పర్యవేక్షణపై ఏర్పాటు చేసిన ఆరు కమిటీల్లో ఆసుపత్రి మేనేజ్‌మెంట్ కమిటీ మొదటిది. ఇది ఆస్పత్రుల్లో కోవిడ్ చికిత్సకు అవసరమైన సదుపాయాలు, ఇతర అంశాలపై పర్యవేక్షిస్తుంది. రెండోది సర్వైలెన్స్ కమిటీ.. ఇది కోవిడ్ వైరస్ తీవ్రత, కేసుల ట్రాకింగ్‌ను పర్యవేక్షిస్తుంది. మూడోది ఐఈసీ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కమిటీ. ఇది తన పరిధిలో కోవిడ్‌కు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం, అవగాహన కల్పించడంపై పర్యవేక్షిస్తుంది. నాలుగోది ప్రొక్యూర్‌మెంట్ కమిటీ. ఇది కోవిడ్‌కు సంబంధించిన మందులు, ల్యాబ్ పరీక్షలకు అవసరమైన యంత్రాలు, మాస్కుల కొనుగోలు అంశాలను పర్యవేక్షిస్తుంది. ఐదో కమిటీ ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్. కమిటీల సభ్యుల పేర్లను పేర్లను గురువారం వెల్లడించనున్నారు. ఈ కమిటీలన్నింటినీ పర్యవేక్షించేందుకు మంత్రి ఈటల నేతృత్వంలోని స్టేట్ మానిటరింగ్ కమిటీ ఆరోది.

కోవిడ్ చికిత్స అందించే మెడికల్ కాలేజీలు, వాటిలోని పడకల వివరాలు..

జూబ్లీహిల్స్ అపోలో మెడికల్ కాలేజీ: 30, భాస్కర మెడికల్ కాలేజీ, మొయినాబాద్: 50, చల్మడ ఆనంద రావు, కరీంనగర్: 50, వీఆర్కే, మొయినాబాద్: 50, నార్కెట్‌పల్లి కామినేని: 50, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ, కుత్బుల్లాపూర్: 50, బాచుపల్లి మమత కాలేజీ: 50, మేడ్చల్ మెడిసిటి: 50, ఎంఎస్ఆర్ కాలేజీ, సంగారెడ్డి: 50, ప్రతిమ కాలేజీ, కరీంనగర్: 50, షాదన్ మెడికల్ కాలేజీ, హైదరాబాద్: 50, కామినేని, ఎల్బీనగర్: 50, అయాన్ మెడికల్ కాలేజీ, మొయినాబాద్: 50, ఈఎస్ఐసీ, సనత్‌నగర్: 50, దక్కన్ కాలేజ్ , హైదరాబాద్: 50, మహేశ్వర మెడికల్ కాలేజీ, మెదక్: 50, మల్లారెడ్డి ఉమెన్స్ మెడికల్ కాలేజ్: 50, ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, మహబూబ్‌నగర్: 50, సురభి మెడికల్ కాలేజీ, సిద్దిపేట: 50, మమత మెడికల్ కాలేజీ, ఖమ్మం: 50, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ, చేవెళ్ల: 50, ఆర్వీఎమ్ మెడికల్ కాలేజీ, మెదక్: 50 మొత్తం పడకలు:1,080

బాలరాజుకు కోవిడ్ సోకలేదు!

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్/మంచిర్యాల రూరల్(హాజీపూర్): కోవిడ్ లక్షణాలున్నాయనే అనుమానంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించిన జిన్నా బాలరాజుకు ఆ వైరస్ సోకలేదని ప్రాథమికంగా నిర్ధారణైంది. నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిపల్లికి చెందిన బాలరాజు ఇటీవల గల్ఫ్ నుంచి తన స్వస్థలానికి వచ్చాడు. ఈ నేపథ్యంలోనే జ్వరం, తుమ్ములతో బాధపడుతుండటంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడి వైద్యులు బాలరాజుకు కోవిడ్ లక్షణాలున్నట్లు అనుమానించి గాంధీ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో కోవిడ్ కేసు నమోదైనట్లు కలకలం రేగింది. దీంతో వైద్యాధికారులు బాలరాజును మంగళవారం రాత్రి గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించగా కోవిడ్ వైరస్ నెగెటివ్‌గా వచ్చినట్లు వైద్యులు తెలిపారని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. **మంచిర్యాల జిల్లాలో..:** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ఓ మహిళకు కోవిడ్ సోకినట్లు జరిగిన ప్రచారం కలకలం సృష్టించింది. మంచిర్యాలకు చెందిన ఓ మహిళ గత శనివారం జ్వరంతో ఆస్ట్రేలియా నుంచి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చింది. అక్కడ పరీక్షలు జరిపిన అనంతరం నెగెటివ్ రావడంతో పంపించేశారు. అయితే సదరు మహిళకు కోవిడ్ సోకిందనే అనుమానాలున్నాయని వెంటనే ఆమెకు తగిన పరీక్షలు జరపాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు వైద్యులకు ఆదేశాలు వచ్చాయి. దీంతో ఆమెను వేములవాడలోని 'కోవిడ్' ప్రత్యేక వైద్య విభాగంలో వైద్యుల పరిరక్షణలో ఉంచినట్లు సమాచారం.

కోవిడ్ నియంత్రణపై ప్రణాళికలు ఏమిటి?

నివారణ చర్యలు ఏం తీసుకున్నారు: హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: కోవిడ్ (కరోనా) వైరస్ కోరలు చాచిన తరుణంలో పిల్లలు, పెద్దలు ఆనందంగా జరుపుకునే హోలీ వేడుకలను నిషేధించాలని దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. కోవిడ్ వైరస్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రణాళికలను గురువారం జరిగే విచారణ సమయంలో తెలియజేయాలని ఆదేశించింది. జన సమూహం ఎక్కువ లేకుండా హోలీ వేడుకలు నిర్వహించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. విద్యా సంస్థలు, జైళ్లు, కోర్టుల విషయంలోనే కాకుండా సభలు-సమావేశాల నిర్వహణ విషయంలో పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా వైరస్ ప్రభావం ఉన్న నేపథ్యంలో హోలీ వేడుకలు నిర్వహించకుండా ఉత్తర్వులు జారీ చేయాలని హైదరాబాద్‌కు చెందిన గంపా సిద్ధలక్ష్మి ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ఈ పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం బుధవారం మధ్యాహ్నం అత్యవసరంగా విచారించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

'కోవిడ్ మహమ్మారి కోరలు పీకేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలి. వైరస్‌లు మురికివాడల నుంచి ప్రారంభం అవుతాయి కాబట్టి ఈ కోణంలో ప్రభుత్వం మురికివాడలపై ప్రత్యేక దృష్టి సారించాలి. జనం గుమిగూడేలా సమావేశాలు, సభలు నిర్వహించే విషయంలో పోలీసులు ఇచ్చిన అనుమతులపై తిరిగి సమీక్ష చేయాలి. నిందితులు హాజరు కావాల్సిన కేసుల్లో కింది కోర్టులు కఠినంగా వ్యవహరించకూడదు. కక్షిదారులు కోర్టులకు రాకుండా బార్ అసోసియేషన్లు చర్యలు తీసుకోవాలి. కోర్టుకు వచ్చే వారికి మాస్కులు ఇచ్చేలా అన్ని కోర్టులు చర్యలు తీసుకోవాలి. పెద్ద ఎత్తున జనసమూహం ఉన్నప్పుడు కోవిడ్ వైరస్ సులభంగా తీవ్రం అవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై వైరస్ నివారణకు చర్యలు తీసుకోవాలి. జనసమూహం నిర్వహించే హోలీ వేడుకల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. పెద్ద ఎత్తున జనం గుమిగూడి హోలీ వేడుకలు నిర్వహించకుండా ప్రభుత్వం ప్రజలను చైతన్యపర్చాలి. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వివిధ సంస్థలకు అవకాశం ఇవ్వాలి. పాఠశాలలు, కాలేజీలు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, జైళ్లలో కోవిడ్ వైరస్ విషయంలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. అన్ని ఆస్పత్రుల్లో కోవిడ్ అనుమానిత రోగుల కోసం ప్రత్యేక గదులు, బెడ్‌లు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి'అని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకునే చర్యలను వివరిస్తూ గురువారం కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది.

జైళ్లలో ఖైదీల విషయంలో..

కోవిడ్‌ను అంతం చేయకపోతే భవిష్యత్ అంధకారం అయ్యే ప్రమాదం ఉందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలోని ఖైదీలకు వైరస్ వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉత్తర్వులు జారీ చేయాలని జైళ్ల శాఖ డీజీని ధర్మాసనం ఆదేశించింది. జైళ్లల్లో ఎవరికైనా కోవిడ్ లక్షణాలు ఉన్నట్లు తేలితే తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాంటి వారి కోసం ప్రత్యేక వార్డు ఉండేలా చేయాలని ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
T.No.06/2019-20/S5 తేది: 3-3-2020
2019-20 కాలంలో CAMPA (ఫారెస్ట్ ప్రొటెక్షన్) పథకం క్రింద నల్గొండ డివిజన్‌లోని నల్గొండ రేంజ్‌లోని నల్గొండ బీట్ RF గొల్లగూడ-II వద్ద బరన్ యాంగులర్‌తో పాటు 1000 Rmt చెయిన్ లింక్ మెష్ ఫెన్సింగ్ స్థాపన మరియు 800 Rmt కన్‌స్ట్రక్షన్ ఆఫ్ నీ త్రూ వాల్ కోసం ఇ- ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండరు కోరబడుతోంది. అంచనా కాంట్రాక్టు విలువ :రూ.50.33 లక్షలు. లొకేషన్ : RF గొల్లగూడ-II, Comp No. 185, మండలం : నల్గొండ, రేంజ్ : నల్గొండ. Rmtలో ఏరియా : 1800, అంచనా వ్యయం: 50.330 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ :7-3-2020న సా. 4.00 గం. నుండి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది : 21-3-2020, మ. 2.00 గం. టెండరు దాఖలుకు ఆఖరి తేది: 21-3-2020 మ. 3.00 గం. టెక్నికల్ బిడ్ తెరుచుట: 21-3-2020 మ. 3.30 గం. ధర బిడ్ తెరుచుట: 21-3-2020 సా. 4.00 గం. తదుపరి వివరాలను https://tender.telangana.gov.inలో చూడవచ్చును.
DIPR RO.No.2586-DP/CL/Advt/1/2019-20, Dt: 04/03/2020 సం/- ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
"e" NIT No. 03/ENC(R)/MDK/EE(R)/DEE6/AEE/2020, తేది: 03.03.2020
నంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలలో నాన్-ప్లాన్ 2019-20 క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారంలో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. (i) అవి నాన్-ప్లాన్ (MDR) క్రింద 4వ పిలుపు కోసం నాలుగు (4) రోడ్డు పనులు. (ii) నాన్-ప్లాన్ (MDR) క్రింద 2వ పిలుపు కోసం ఒక (1) రోడ్డు పని. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరు తేది: 17.03.2020 మ. 3.30 గం. వరకు (రోడ్డు పని కోసం). తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- ఇంజినీర్-ఇన్ చీఫ్ (R&B) స్టేట్ రోడ్స్ & CRN.
DIPR RO.No. 2582-DP/CL/ADVT/1/2019-20; Dt : 04.03.2020

తెలంగాణ స్టేట్ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(రాష్ట్రప్రభుత్వరంగ సంస్థ)
టూరిజం హౌస్ # 3-5-891, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
No.15/SE/TSTDC/2019-20 ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 03.03.2020
పనిపేరు & అంచనా మొత్తం రూ. లక్షలలో : 1) తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మలకపేట, హనూర్ రిమోట్స్ టూంబ్ వద్ద ల్యాండ్‌స్కేపింగ్ ఏర్పాటు-రూ.34.86, 2) తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, హయత్‌నగర్, హయత్‌బక్షి మసీద వద్ద ల్యాండ్‌స్కేపింగ్ ఏర్పాటు-రూ.35.48, 3) నాగర్‌కర్నూల్ జిల్లాలోని సింగోటం, మూలగ జిల్లాలోని గట్టమ, మల్లూరులో ఎకో-టూరిజం గెస్ట్‌హౌస్/కాటేజ్ అభివృద్ధిలో 1000 LPH వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ రివర్స్ ఆస్మోసిస్ సరఫరా, స్థాపన, పరీక్షించుట, పనితీయించుట-రూ.7.95, 4) నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల, పర్దూదాద్ (మన్ననూర్), శ్రీశైలం (ఈగలపెంట) కాటేజ్‌ల మరియు మూలగ జిల్లాలోని లక్నవరం, రామప్ప, బొగత వద్ద ఎకో-టూరిజం గెస్ట్‌హౌస్/కాటేజ్ అభివృద్ధి కోసం 2000 LPH వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ రివర్స్ ఆస్మోసిస్ సరఫరా, స్థాపన, పరీక్షించుట, పనితీయించుట-రూ.21.90. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 05.03.2020. ఆసక్తగల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంలో బిడ్స్ కోరబడుతున్నవి. కాంట్రాక్టర్లు సమాచారమును ప్రధానంగా ZIP ఫార్మేట్‌లో అప్ లోడ్ చేయవలసిందిగా కోరబడుతున్నారు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tenders.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, TSTDC Ltd, హైదరాబాద్
DIPR RO.No. 797-PP/CL/ADVT/1/2019-20; Dt : 04.03.2020

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్ కార్యాలయం, మెదక్
టెండరు ప్రకటన
T.No. HD/123-148/2019-20, తేది: 27.02.2020
పనుల సంఖ్య (26). పనుల పేరు : ఇమాంపూర్ గ్రామం వద్ద మహిళా భవన్ నిర్మాణం, ఫంక్షన్ హాల్ యొక్క మిగతా పని నిర్మాణం, యావాపూర్ వద్ద యూత్ భవనం నిర్మాణం మరియు ఇతర సివిల్ పనుల కోసం దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. కాంట్రాక్టర్ స్వభావం : G.O.M.S. No.66 ప్రకారం. పూర్తి చేయు కాలం : పనుల కోసం 6 & 3 నెలలు. మొత్తం ECV: 2.41 కోట్లు. టెండరు షెడ్యూలు ధర : రూ.2000. దరఖాస్తుల స్వీకరణ & టెండరు షెడ్యూళ్ళ జారీ తేది: 04.03.2020. దరఖాస్తుల స్వీకరణకు & టెండరు షెడ్యూళ్ళ జారీకి ఆఖరు తేది: 12.03.2020న సా.5.00 గం.వరకు. టెండర్లు స్వీకరించు తేది: 13.03.2020న మ. 3.00 గం.వరకు. టెండర్లు తెరుచు తేది: 13.03.2020న మ.3.30 గం. తదుపరి వివరాల కోసం దిగువ సంతకందారుని సంప్రదించగలరు.
సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్, మెదక్
DIPR.RO.No.2584-DP/CL/Advt/1/2019-20, Dt: 04.03.2019

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఈ-టెండరు ప్రకటన
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ మార్గములా ద్వారా ((1) హైదరాబాద్, ఖమ్మం మరియు మెదక్ రీజియన్ బస్సు స్టేషన్స్‌లో ప్రకటనలు (2) సికింద్రాబాద్ మరియు రంగారెడ్డి రీజియన్ సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సుల పైన ప్రకటనలు (3) వివిధ రీజియన్ల బస్సుల్లో గ్రాబ్ హ్యాండిల్స్ అమర్చి తద్వారా ప్రకటనలు (4) నల్గొండ రీజియన్ బస్సు స్టేషన్స్‌లో డిజిటల్ టి.వి.లను అమర్చి తద్వారా ప్రకటనలు (5) వివిధ బస్సు స్టేషన్స్ పర్సన్ వెయింగ్ మెషిన్స్ ఏర్పాటు చేయుట మరియు (6) సికింద్రాబాద్ రీజియన్ బస్సులోని ప్రయాణికుల సీట్ వెనక ప్రకటనలు (7) రాజధాని ఏసీ బస్సుల పైన ప్రకటనలు మరియు (8) గ్రేటర్ హైదరాబాద్, కరీంనగర్ మరియు హైదరాబాద్ జోన్ల బస్సుల్లోని టైమింగ్ బోర్డ్ (సమయసూచిక బోర్డ్) పైన ప్రకటనలు కొరకు కాంట్రాక్టర్ల నియమాకానికి ఆన్‌లైన్ విధానంలో టెండర్లు కోరుచున్నది. మరిన్ని వివరాల కొరకు మా వెబ్‌సైట్ www.tsrtc.telangana.gov.in లేదా https://tender.telangana.gov.in ను దర్శించగలరు. సందేహ నివృత్తి కొరకు CTM (M&C) & Dir (CP) వారిని ఫోన్ నెం. 9959225400 పై సంప్రదించగలరు.
సం/- చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (M&C) & డైరెక్టర్ (CP)
DIPR RO.No. 792-PP/CL/ADVT/1/2019-20; Dt : 04.03.2020

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం : ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
కమిషనర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం జిల్లా, తెలంగాణ వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్లో క్రింద దిగువ తెలిపిన విధంగా టెండరు ప్రకటన కోరుతున్నారు.
NIT No.21/DB/KMC/1624/2019-20 తేది: 03-03-2020
1) (ఎ) మొత్తం పనుల సంఖ్య : 5 సంఖ్య
(బి) పనుల స్వభావం: (i) బైపాస్ రోడ్డు వద్ద సైట్‌సెల్లర్ ఆపరేషన్ మరియు నిర్వహణ కోసం EoI-1 సం. (ii) BOOT ప్రాతిపదికన పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం కోసం EoI-1 సం. (iii) పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఆటో టిప్పర్ వాహనాల సేకరణ కోసం రేట్ కాంట్రాక్ట్-1 సం. (iv) చెయిన్ ప్రొక్యైనర్ నియోగించుటకు రేట్ కాంట్రాక్ట్- 1 సం. (v) బిల్లా వద్ద పార్క్ అభివృద్ధి- 1 సం. (vi) CC రోడ్డు వేయుట- 1 సం. (vii) RTC కాలనీ వద్ద HDPE పైప్‌లైన్- 1 సం.
2) మొత్తం పని విలువ : రూ.45.06 లక్షలు
3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 04-03-2020 ఉ. 10:30 గం॥.
4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 12-03-2020 సా. 4:00 గం॥.
5) బిడ్ తెరుచు తేది : 12-03-2020 సా. 4:30 గం॥.
3. కార్యాలయంలో సంప్రదించవలసిన అధికారి పేరు & చిరునామా: అసిస్టెంట్ ఇంజినీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్,మొబైల్: 7901298207 (అసిస్టెంట్ ఇంజినీర్) తదుపరి వివరాల కోసం http://tender.telangana.gov.in (రేట్ కాంట్రాక్ట్ పనుల కోసం) & http://khammamcorporation.telangana.gov.in (EoI కోసం) ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్లో చూడవచ్చును.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్
DIPR Ro.No.793-PP/CL/Advt/1/2019-20, Dt: 04-03-2020

Development of Concept City at Ananthapuramu
APEDCO
Government of **Andhra Pradesh** is ushering a new development paradigm in Integrated mixed use **"Concept Cities".** The state intends to **promote decentralised & inclusive development, by integrating Residential, Manufacturing, Servicing, entertainment & leisure and social infrastructure** to form a self governing eco system for sustainable economic growth.
APEDCO intends to **engage reputed consulting firms to prepare Conceptual plan, Feasibility report, Business strategy, Financial model and Implementation structure.** Interested firms may submit their proposals on or before **17:00 HRS** of date **16.03.2020.** Detailed advertisement can be accessed at **www.apedco.in/ www.apurban.in.**
email:apedco.ap@gmail.com & Phone: +91 9393856266
Sd/- Managing Director
Andhra Pradesh Economic Cities Promotion and Development Corporation
(Infrastructure & Investments Department , GoAP)
4th floor, NTR Bhavan, PN Bus station, Vijayawada-520013
DIPR RO.No. 428 PP/CL/ADVT/1/1/2019-20; Dt : 04.03.2020

బుధవారం రాజ్‌భవన్‌లో బడ్జెట్ ప్రసంగ ప్రతిని గవర్నర్ తమిళిసైకి అందజేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

గవర్నర్‌తో సీఎం భేటీ

బడ్జెట్ ప్రసంగం ప్రతి అందజేత

సాక్షి, హైదరాబాద్: ఈ నెల 6 నుంచి రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బుధవారం గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను రాజ్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం పొందిన బడ్జెట్ ప్రసంగం ప్రతిని ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్‌తో శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై చర్చించారు. 6న గవర్నర్ ప్రసంగంతో శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 7న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై అధికార, విపక్షాలు సభలో చర్చించనున్నాయి. 8న శాసనసభలో ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనమండలిలో ఆర్థికశాఖ మంత్రి టి.హరీశ్‌రావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రసంగించనున్నారు. ఈ విషయాలను సీఎం కేసీఆర్ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.

పరిస్థితి అదుపులోనే ఉంది..

రాష్ట్రంలో కోవిడ్-19 మహమ్మారి ప్రవేశించిన నేపథ్యంలో వ్యాధి వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం కేసీఆర్ గవర్నర్‌కు వివరించినట్టు సమాచారం. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నట్టు తెలిసింది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధమై ఉందని స్పష్టం చేసినట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ కోసం చేపట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు మంచి ఫలితాలిచ్చాయని, పారిశుద్ధ్యం మెరుగైందని, దీంతో అంటురోగాలు ప్రబలే అవకాశాలు సన్నగిల్లిపోయాయని గవర్నర్‌కు వివరించినట్టు సమాచారం.

సజావుగా సాగాలి

దేశానికే ఆదర్శంగా ఉండే ప్రజా సమస్యలపై చర్చ

- సభ్యులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు
- ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారుల సమన్వయం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై చైర్మన్, స్పీకర్ సమీక్ష

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రయోజనాలు, ప్రగతికి దోహదం చేసే చర్చలను ప్రజలు నిశితంగా గమనిస్తారనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని శాసనసభ సమావేశాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులుతో కలిసి బుధవారం శాసనసభ ఆవరణలో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. తెలంగాణ శాసనసభ పనితీరు దేశానికే ఆదర్శంగా ఉండేలా చూడాలని, సభ్యులు అధికారుల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలని పోచారం ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమావేశాలు నిర్వహిస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. శాసనసభ నుంచి శాసనమండలిలోకి వచ్చే మంత్రులకు ట్రాఫిక్ సమస్య ఎదురవకుండా చూడాలని, ఉభయ సభల్లో చర్చకు వచ్చే అంశాలకు సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల నివాస సముదాయాల నుంచి వచ్చే సభ్యులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్, విప్‌లు, ఎమ్మెల్సీల విషయంలో జిల్లా స్థాయిలో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని గుత్తా వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా సభ జరిగేందుకు అధికారులు సర్వసన్నద్ధులుగా ఉండాలని వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ కార్యదర్శులు వాట్సాప్ ద్వారా సమావేశాల తీరును ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

పోలీసు అధికారులతో ప్రత్యేక భేటీ..

శాసనసభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పోలీసు అధికారులతో గుత్తా సుఖేందర్‌రెడ్డి, పోచారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, డీజీపీ (ఎస్‌పీఎఫ్) తేజ్ దీప్ కౌర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్, రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్, అసెంబ్లీ చీఫ్ మార్షల్ టి.కరుణాకర్ పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, చీఫ్ విప్‌లు దాస్యం వినయభాస్కర్, బోడకుంటి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, టీఆర్ఎల్‌పీ ఇన్‌చార్జి రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాసనసభ ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆఫీసర్స్ లాంజ్‌ను స్పీకర్, మండలి చైర్మన్ సంయుక్తంగా ప్రారంభించారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసైతో రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఏపీ ఎమ్మెల్యే రోజా. చిత్రంలో పురస్కారాలు అందుకున్న మహిళలు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

- మహిళలకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ సూచన
- రాజ్‌భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

సాక్షి, హైదరాబాద్: మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిపించుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతల్లో తలమునకలై ఉండాల్సి రావడంతో మహిళలు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యోగా, వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గవర్నర్ తమిళిసై బుధవారం రాత్రి రాజ్‌భవన్‌లో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఏపీ ఎమ్మెల్యే ఆర్కే రోజాతో పాటు వివిధ రంగాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళిసై మాట్లాడారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన 21 మంది మహిళలకు గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

పురస్కార విజేతలు వీరే..

పీవీ సింధు(క్రీడలు), డాక్టర్ జ్యోతి గౌడ్(పరిశోధనలు), సంగారెడ్డి జిల్లా హుమ్నాపూర్ వాసి బేగారి లక్ష్మమ్మ (వ్యవసాయంపై సినిమా రూపకల్పన), సిద్దిపేట జిల్లావాసి గొట్టే కనకవ్వ(జానపద గాయని), డాక్టర్ ఎస్.వి కామేశ్వరి(వైద్యురాలు), జగిత్యాల జిల్లా లంబాడిపల్లి వాసి మిల్కూరి గంగవ్వ(యూట్యూబ్‌స్టార్), జగిత్యాల జిల్లావాసి గుడేటి సరిత(క్రీడలు), ఆదిలాబాద్ జిల్లావాసి ఆత్రం సుశీల బాయి(సామాజిక చైతన్యం), రంగారెడ్డి జిల్లా వాసి తారాబాయి(స్వయం ఉపాధి), యోగిని అరుణా దేవి (యోగా గురు), రంగారెడ్డి జిల్లా వాసి మల్లారి(సాంప్రదాయ జాపపద కళాకారిణి),కొత్తగూడెం జిల్లావాసి రాజేశ్వరి(వైద్య సేవలు), నిఖత్ జరీన్ (క్రీడలు), దేవరకొండ వనజ (స్వచ్ఛంద సేవ), బూర రాజేశ్వరి (అక్షరాస్యత), తరుణి సంస్థ (మహిళలల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడం), సురేఖా రెడ్డి(సమాజ సేవ), మహమ్మద్ సుమ (స్వచ్ఛంద సేవ), వనమాల రమ్యశ్రీ (క్రీడలు), సూరి జ్యోతి (స్వచ్ఛంద సేవలు).

'స్కిల్డ్'లో గ్రేటర్ నం. 3

▶ మొదటి పేజీ తరువాయి

లింక్‌ఇన్ ఇండియా పేర్కొంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ రంగాలకు 2020 తొలి త్రైమాసికంలో విశేష గిరాకీ కనిపించినట్లు తెలిపారు. నైపుణ్యం కలిగిన నిపుణులను ఆకర్షించటంలో ముందున్న నగరాలు
ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ తొలిమూడు స్థానాల్లో ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ముంబై, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్ చండీగఢ్, వడోదర, జయపుర ఉన్నాయి.

ఈ రంగాల్లోనే అత్యధిక కొలువులు..

1.సాఫ్ట్‌వేర్, ఐటీ సేవలు
2.తయారీ రంగం, ఫైనాన్స్, కార్పొరేట్ సేవలు
3.విద్యా రంగం

యువతలో డాలర్ డ్రీమ్స్..

దేశంలో పలు మెట్రో నగరాల్లో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నప్పటికీ యువతలో డాలర్ డ్రీమ్స్ కనుమరుగు కాలేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. కాస్తోకూస్తో చదువుకొని విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకునే యువకుల సంఖ్య ఇటీవల కాలంలో పలు నగరాల్లో పెరిగిపోతోందని ఈ నివేదిక వెల్లడించింది. యువత ప్రధానంగా ఏ దేశాలకు వెళుతున్నారనేది పరిశీలించగా.. మొదట అమెరికా ఉండగా, ఆ తర్వాత స్థానాల్లో యూఏఈ, కెనడా, యూకే, ఆస్ట్రేలియా దేశాలున్నాయి.

ఈ రంగాల్లో నైపుణ్యాలకు భలే గిరాకీ..

1. ఉత్పత్తి, నిర్మాణ రంగం, విద్యుత్, మైనింగ్ రంగాల్లో ఆటో క్యాడ్ నిపుణులకు గిరాకీ ఉంది
2. మేనేజ్‌మెంట్ ఉద్యోగార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కస్టమర్ సర్వీస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాలు ప్రదర్శించే వారికి పెద్దగా వెతుక్కునే పనిలేకుండానే ఉద్యోగాలు లభించే పరిస్థితి ఉంది.
3. ముంబై, ఢిల్లీ నగరాల్లో మేనేజ్‌మెంట్ రంగంలో అధికంగా ఉద్యోగాలున్నాయి. ఐటీ ఉద్యోగాలకు బెంగళూరు సిటీ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని తాజా నివేదిక వెల్లడించింది.

దక్షిణాదిలో మనమే టాప్

▶ మొదటి పేజీ తరువాయి

రాబడులు ఇప్పటికే రూ.1.81 లక్షల కోట్లు కాగా, కర్ణాటకలో రూ. 1.58 లక్షల కోట్లు, ఏపీలో రూ.1.33 లక్షల కోట్లు, కేరళలో రూ.94వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరింది.

దక్షిణాది రాష్ట్రాల్లో ఈ ఏడాది జనవరి ముగిసే నాటికి రాబడులు (రూ.కోట్లలో)..

రాష్ట్రం	బడ్జెట్ అంచనాలు	జనవరి నాటికి వచ్చింది	శాతం
తెలంగాణ	1,37,226	1,05,922	77.19
ఆంధ్రప్రదేశ్	2,14,558	1,33,339	62
కర్ణాటక	2,24,010	1,58,760	70
కేరళ	1,42,791	94,685	66
తమిళనాడు

భారత్‌లో కోవిడ్ కల్లోలం

29 మందికి సోకిన వైరస్

- అన్ని విమానాశ్రయాల్లోనూ స్క్రీనింగ్ కేంద్రాలు
- హోలీ వేడుకలకు ప్రధాని, రాష్ట్రపతి దూరం

కోవిడ్ సోకిన ఇటలీ పర్యాటకులను ఢిల్లీలోని ప్రత్యేక చికిత్స కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం

న్యూఢిల్లీ: కోవిడ్-19(కరోనా వైరస్) భారత్‌లోనూ హడలు పుట్టిస్తోంది. రోజు రోజుకి కేసుల సంఖ్య ఎక్కువ కావడంతో ఆందోళన పెరిగిపోతోంది. ఇప్పటివరకు భారత్‌లో 29 కేసులు నమోదయ్యాయి. వారిలో 16 మంది ఇటలీ నుంచి వచ్చిన టూరిస్టులే. ఇప్పటివరకు 12 దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులకే విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ చేసేవారు. కోవిడ్ అంతగా లేని జాబితాలో ఆస్ట్రియా ఉండడంతో ఆ దేశం నుంచి వచ్చిన ఢిల్లీ వాసికి విమానాశ్రయంలో స్క్రీనింగ్ చేయలేదు. ఆ తర్వాత అతనికి వైరస్ సోకడంతో కేంద్రం అప్రమత్తమైంది. ఇకపై అన్ని విమానాశ్రయాల్లోనూ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టుగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ వెల్లడించారు. మరోవైపు ఈ వైరస్‌పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

ఈ ఏడాది రంగు పడదు

కోవిడ్ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోదీ బుధవారం ఢిల్లీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం హోలీ వేడుకలకు దూరంగా ఉంటున్నట్టుగా ఆయన స్పష్టం చేశారు. భారీ జన సమూహాలకు దూరంగా ఉండాలని నిపుణుల సూచనల మేరకు తాను ఈసారి హోలీ మిలాన్ కార్యక్రమానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నానని ట్విటర్‌లో మోదీ తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రజలందరూ సామూహిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, హోలీని ఈ సారి జరుపుకోవద్దని పిలుపునిచ్చారు. కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు కూడా హోలీ ఉత్సవాల్లో పాల్గొనకూడదని నిర్ణయించారు. రాష్ట్రపతి భవన్ కూడా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ సారి హోలి వేడుకలు రద్దు చేస్తున్నట్టుగా ట్విటర్ ద్వారా వెల్లడించింది.

ఒకే కుటుంబంలో ఏడుగురికి

ఇటీవల ఆస్ట్రియా దేశం నుంచి వచ్చిన ఢిల్లీకి చెందిన 45 ఏళ్ల వ్యక్తికి కోవిడ్ సోకినట్లు తాజాగా వైద్య పరీక్షల్లో తేలిన విషయం తెలిసిందే. ఆగ్రాలో ఉన్న ఆయన కుటుంబీకులు ఆరుగురికి కూడా కోవిడ్ సోకినట్టు నిర్ధారణ కావడం ఆందోళన కలిగిస్తోంది. 16 మంది ఇటలీ టూరిస్టులలో 14 మందికి ఢిల్లీలోనే ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఇటలీ పర్యాటకుల్లో రాజస్థాన్‌కు వెళ్లిన భార్యాభర్త లిద్దరికీ కోవిడ్ సోకడంతో వారికి జైపూర్‌లో ఎస్ ఎంహెచ్ ఆస్పత్రిలో చికిత్సనందిస్తున్నారు. గుర్గావ్‌లో పేటీఎం ఉద్యోగికి పాజిటివ్‌గా వచ్చింది. ఇతను ఇటలీకి వెళ్లొచ్చినట్లు తెలిసింది. చికిత్స అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు.

అమెరికాలో 9 మంది మృతి

- దేశంలో 21 ఎయిర్‌పోర్టుల్లో స్క్రీనింగ్ సెంటర్లు
- 12 ప్రధాన రేవు పట్టణాలు , 65 చిన్న రేవుల్లోనూ స్క్రీనింగ్ సదుపాయాలు
- రెండు నెలల్లో 6 లక్షల మంది వరకు స్క్రీనింగ్
- నేపాల్ సరిహద్దుల నుంచి వచ్చిన వారిలో 10 లక్షల మందికి స్క్రీనింగ్
- వైద్యుల పర్యవేక్షణలో 27 వేల మంది
- ఇటలీ, ఇరాన్, దక్షిణ కొరియా, జపాన్ నుంచి పర్యాటకులకు అనుమతి నో
- చైనా, ఇరాన్, ద.కొరియా, ఇటలీలకు అత్యవసరమైనా వెళ్లవద్దని ప్రయాణికులకు విజ్ఞప్తి
- కోవిడ్ ప్రబలుతున్న ఇతర దేశాలకు ప్రయాణాలు మానుకుంటే మంచిదని సూచన
- అమెరికాలో తొమ్మిది మంది మరణించారు. 126 కేసులు నమోదయ్యాయి.
- ఇటలీలో వైరస్ మృతులసంఖ్య 100 దాటింది.
- ఇరాన్‌లో 92 మంది మరణిస్తే, 2,922 కేసులు నమోదయ్యాయి. దేశ ప్రజాప్రతినిధుల్లో 8% మంది కోవిడ్‌తో బాధపడుతున్నారు.
- ఇరాక్‌లో తొలి మరణం నమోదైంది.
- ఉమ్రా యాత్రను రద్దు చేసిన సౌదీ అరేబియా
- ఇతర దేశాల్లో పెరుగుతుండగా, చైనాలో మాత్రం కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. దక్షిణ కొరియాలో కొత్తగా 516 కేసులు నమోదైతే, చైనాలో 130 కొత్త కేసులు వెలుగులోకి వచ్చాయి.
- చైనాలో ఈ రోజు 38 మంది మరణించగా, దేశంలో మృతుల సంఖ్య 2981కి చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సంఖ్య 3,123 దాటింది.

జమ్మూలోని ఓ పాఠశాలలో మాస్క్‌లు ధరించిన విద్యార్థులు

కోవిడ్.. కంగారు వద్దు

న్యూఢిల్లీ/జెనీవా: కోవిడ్-19 కేసులు భారత్‌లో కూడా ఎక్కువైపోతూ ఉండడంతో అందరిలోనూ కంగారు మొదలైంది . ఏ నలుగురు కలిసినా కరోనా అంశంపైనే చర్చించుకుంటున్నారు. ఈ వైరస్ సోకితే ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ఇదే చర్చ. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లెక్కలేనన్ని పోస్టులు షేర్ అవుతున్నాయి. ఇప్పటికే మనం వైరస్‌లు విసిరిన సవాళ్లను ఎన్నో ఎదుర్కొన్నాం. వాటినుంచి బయటపడ్డాం

కూడా. కరోనా వైరస్ విస్తరించిన దేశాలు, కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ కోలుకుంటున్న వారు ఎక్కువగానే ఉన్నారు. కేరళలో మూడు కేసులు నమోదైతే ముగ్గురూ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా కూడా లెక్కల్ని తీస్తే 40 ఏళ్ల కంటే తక్కువ ఉన్నవారికి వైరస్ సోకినా ప్రాణాలకొచ్చే ముప్పేమీ లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) అధికారులు చెబుతున్నారు. సార్స్, మెర్స్ వంటి వైరస్‌లతో పోల్చి చూస్తే కేసుల సంఖ్య, విస్తరించిన దేశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు తక్కువగా ఉంది.

80 దాటితే ముప్పు ఎక్కువ

కరోనా వైరస్‌తో వృద్ధులు, రోగనిరోధక శక్తి లేని వారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మరణాల రేటుని కూడా పరిశీలిస్తే 60 ఏళ్లకు పైబడిన వారికి వైరస్ సోకితే కాస్త ప్రమాదకరమైతే 30 ఏళ్లకు లోబడి ఉన్న వారు అసలు భయపడనక్కర్లేదు.

సార్స్ (సివియర్ రెస్పిరేటర్ సిండ్రోమ్) 2002 - చైనా

మరణాల రేటు	9.5%
కేసులు	8,473
మృతులు	813
వ్యాప్తి చెందిన దేశాలు	30

మెర్స్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) 2012 - సౌదీ అరేబియా

మరణాల రేటు	34%
కేసులు	2,494
మృతులు	858
వ్యాప్తి చెందిన దేశాలు	27

కోవిడ్-19 (కరోనా వైరస్) 2019 - చైనా

మరణాల రేటు	3.4%
కేసులు	92,000
మృతులు	3,123
వ్యాప్తి చెందిన దేశాలు	73

కరోనా మరణాల రేటు (వయసుల వారీగా)

80 ఏళ్లకి పై బడిన వారు	15%
70-79 మధ్య వయసు	8%
60-69 మధ్య వయసు	4%
50-59	1.3%
40-49	0.4%
10-39	0.2%

మక్కాలో మందకొడిగా..



మక్కాలోని కాబా వద్ద తక్కువ సంఖ్యలో హాజరైన ముస్లింలు. కోవిడ్ కారణంగా స్వదేశం నుంచీ యాత్రను ఆపేసినట్లు సౌదీ ప్రకటించింది. దీంతో యాత్రికుల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది.

కోవిడ్‌ను జయించిన కేరళ విద్యార్థిని

తిరువనంతపురం: కేరళకు చెందిన వైద్య విద్యార్థిని భారత్‌లో కోవిడ్ సోకిన తొలివ్యక్తి. 39 రోజుల పాటు ఆమెను విడిగా నిర్బంధంలో ఉంచి చికిత్స అందించారు. ఆ తర్వాత సంపూర్ణ ఆరోగ్యవంతురాలై డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ బట్టబయలైన చైనాలోని వూహాన్ యూనివర్సిటీ వైద్య విద్యార్థిని, 20 ఏళ్ల వయసున్న ఆమె ఎన్డీటీవీతో పంచుకున్న మనోగతం ఆమె మాటల్లోనే.

'నాకు కోవిడ్ సోకిందని జనవరి 30న వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయింది. వెంటనే నాతో పాటు ప్రయాణించిన నా స్నేహితులందరికీ ఫోన్లు చేసి ఆరోగ్య శాఖ అధికారుల్ని సంప్రదించాలని చెప్పాను. ఆ తర్వాత వారందరూ సురక్షితంగా ఉన్నారని తెలిసి ఊపిరి పీల్చుకున్నా. నేను చైనాలో ఉన్నప్పుడు చూశాను. ఈ వ్యాధి నుంచి బయటపడడం అంత కష్టం కాదు. అందులోనూ నేను శారీరకంగా చాలా దృఢంగా ఉన్నాను. కానీ అందరికీ దూరంగా, ఎవరితోనూ సంబంధాలు లేకుండా అన్ని రోజులు ఏకాంతంగా ఉండడం అంత సులభం కాదు. అయితే ఈ అంశంలో నాకు వైద్యులు బాగా సహకరించారు. అత్యుత్తమమైన చికిత్స ఇచ్చారు. ఇంటికి వచ్చాక నేను మానసికంగా దెబ్బ తిన కుండా కౌన్సెలర్లు తరచూ నాతో మాట్లాడుతూనే ఉన్నారు. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి శైలజ ఎప్పటికప్పుడు నాలో ధైర్యాన్ని నింపారు. ఆమె మా అమ్మతో స్వయంగా మాట్లాడి భరోసా నింపారు. చైనాలో జనవరి 13 నుంచి మా విశ్వవిద్యాలయంకు దాదాపు నాలుగు వారాల పాటు సెలవులు ఇచ్చారు. అప్పుడంతా బాగానే ఉంది. కానీ మూడు రోజుల్లోనే పరిస్థితి మారిపోయింది. వీధుల్లో స్థానికులు అందరూ మాస్క్‌లు ధరించి కనిపించారు. ఆ తర్వాత పరిస్థితి మరింత దిగజారిపోయింది. భారత రాయబార కార్యాలయం మా అందరినీ వెనక్కి తీసుకువచ్చింది. మా క్లాస్‌లో 65 మంది విద్యార్థులు ఉంటే అందులో 45 మంది భారతీయులమే. ప్రస్తుతం మేమంతా ఆన్‌లైన్‌లో క్లాస్‌లకు అటెండ్ అవుతున్నాం' అని ఆ విద్యార్థిని తన అనుభవాలను వివరించారు.

క్లుప్తంగా...

ఉరి తేదీని నిర్ణయించండి

న్యూఢిల్లీ: నిర్భయ కేసులో నలుగురు దోషుల క్షమాభిక్ష పిటిషన్లు తిరస్కరణకు గురైన నేపథ్యంలో ఉరితీతకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం బుధవారం కోర్టును ఆశ్రయించింది. చట్టపరంగా ఉన్న అన్ని అవకాశాలను దోషులు వినియోగించుకున్నారని.. ఏ ఒక్కటీ వారిని కాపాడలేకపోయిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో దోషుల ఉరిశిక్ష అమలుకు సంబంధించి కొత్త తేదీని నిర్ణయించాలని ఢిల్లీ అడిషనల్ సెషన్స్ జడ్జి ధర్మేంద్ర రానాను కోరింది. ఈ పిటిషన్‌పై గురువారంలోగా సమాధానం ఇవ్వాలని జడ్జి దోషులకు నోటీసులు జారీ చేశారు. అయితే ఎలాంటి నోటీసులు అవసరం లేదని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. స్పందించిన కోర్టు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం అవతలి వ్యక్తి వాదన వినాలని ఉందని, దీనిని విస్మరించరాదని పేర్కొంది.

క్షమాభిక్ష పిటిషన్ తిరస్కరణ

అంతకు ముందు నిర్భయ కేసు దోషుల్లో ఒకరైన పవన్ కుమార్ గుప్తా దాఖలు చేసిన క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తిరస్కరించారు. ఇప్పటికే ఇదే కేసులో దోషులుగా ఉన్న ముఖేష్ సింగ్, వినయ్ శర్మ, అక్షయ్ కుమార్ సింగ్ క్షమాభిక్ష పిటిషన్లను కోవింద్ తిరస్కరించిన విషయం తెలిసిందే. తాజాగా నాలుగో దోషి క్షమాభిక్ష పిటిషన్ సైతం తిరస్కరణకు గురవడంతో చట్టపరంగా వారిని రక్షించడానికి ఉన్న అన్ని అవకాశాలు మూసుకుపోయినట్లయింది.

ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చు రూ. 446 కోట్లు

న్యూఢిల్లీ: ఐదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు రూ. 446.52 కోట్లు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ బుధవారం తెలిపింది. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు
2015-16లో రూ. 121.85 కోట్లు ఖర్చయింది.
2016-17లో రూ. 78.52 కోట్లు ఖర్చు చేశారు.
2017-18లో రూ. 99.90 కోట్లు ఖర్చయింది.
2018-19లో 100.02 కోట్లు ఖర్చు చేశారు.
2019-20లో 46.23 కోట్లు ఖర్చయింది.

స్వచ్ఛ భారత్ రెండోదశ ప్రారంభం

న్యూఢిల్లీ: రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. రూ.1,40,881 కోట్లతో ప్రారంభించిన ఈ మిషన్‌ను.. దేశంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టేందుకు ప్రారంభించారు. 'గత ఐదేళ్లలో మొదటి దశ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్ల నిర్వహణ, వాడకంలో సాధించిన లక్ష్యాలపై రెండో దశ స్వచ్ఛ భారత్ మిషన్ దృష్టి సారిస్తుంది'అని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఢిల్లీ హింసపై చర్చ జరగాల్సిందే

- పార్లమెంట్‌లో పట్టుబట్టిన ప్రతిపక్షం
- మూడో రోజూ వాయిదాల పర్వం
- చర్చించేదాకా సభను సాగనివ్వబోమన్న కాంగ్రెస్

మాస్క్ ధరించి పార్లమెంటుకు వచ్చిన ఎంపీ నవనీత్ కౌర్ రవి రాణా

న్యూఢిల్లీ: ఈశాన్య ఢిల్లీలో గత వారం జరిగిన అల్లర్లపై పార్లమెంట్‌లో ప్రభుత్వం చర్చ చేపట్టే వరకు ఉభయసభల్లో కార్యకలాపాలు కొనసాగనీయబోమని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. దేశ రాజధానిలో గొడవలకు కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. లోక్‌సభ, రాజ్యసభల్లో మూడో రోజైన బుధవారం కూడా కార్యకలాపాలు స్తంభించాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు ఢిల్లీ హింసపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. హోలీ పండగ అనంతరం ఈ నెల 11వ తేదీన లోక్‌సభలో, 12న రాజ్యసభలో దీనిపై చర్చ చేపడతామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. సంతృప్తి చెందని కాంగ్రెస్‌కు చెందిన 30 మంది సహా, ఇతర ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో నిలబడి 'హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి, ప్రధాని మోదీ బాధ్యత వహించాలి'అంటూ నినాదాలు చేశారు. స్పీకర్ ఓం బిర్లా లేకపోవడంతో అధ్యక్షస్థానంలో ఉన్న కిరీట్ సోలంకి సభా కార్యక్రమాలను నడిపించారు. దీంతో సభ్యులు.. 'స్పీకర్ ఎక్కడ?, మాకు న్యాయం కావాలి'అంటూ కేకలు చేశారు. ఈ ఆందోళనల నడుమనే ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన 'వివాద్ సే విశ్వాస్'బిల్లును, ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐటీలు)లకు జాతీయ ప్రాముఖ్య హోదా కల్పించే బిల్లులను ఆమోదించింది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన రెండు ప్రశ్నలకు బొగ్గు శాఖ మంత్రి కూడా అయిన జోషి బదులిచ్చారు. చంద్రయాన్-3 ప్రాజెక్టును 2021 ప్రథమార్థంలో చేపట్టనున్నట్లు లోక్‌సభకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. అనుకున్న దానికంటే కొద్దిగా ఆలస్యమవుతుందన్నారు. మానవసహిత గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా మైక్రోగ్రావిటీపై ఆరు పరీక్షలు జరుగుతాయని ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. గందరగోళం కొనసాగడంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు, ఆతర్వాత రోజంతా వాయిదా పడింది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధిర్ రంజన్ చౌధురి పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'అల్లర్లకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. హింసకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి. ఇదే మా డిమాండ్. చర్చ జరిపేదాకా ఉభయసభల లోపల, వెలుపల నిరసనలు కొనసాగిస్తాం'అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ నజీర్ హుస్సేన్ మాట్లాడుతూ..'అల్లర్లపై మాట్లాడేందుకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం ఏమాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. చర్చ సాగితే సభా కార్యకలాపాలను కొనసాగనిస్తాం. దీనిపై ప్రతిపక్షాలన్నీ ఒకే మాటపై ఉన్నాయి' అని పేర్కొన్నారు.

రాజ్యసభలోనూ అదే సీను

ఢిల్లీ అల్లర్లపై వెంటనే చర్చ జరగాలంటూ రాజ్యసభలో కాంగ్రెస్, టీఎంసీ, వామపక్షాలు, ఎస్పీ, బీఎస్పీ డిమాండ్ చేశాయి. హోలీ తర్వాత చర్చకు చేపట్టనున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటనను తిరస్కరించాయి. ఎజెండాను పక్కనబెట్టి ఢిల్లీ అల్లర్లపైనే చర్చించాలంటూ నిబంధన-267 కింద ప్రతిపక్షాలిచ్చిన నోటీసును చైర్మన్ వెంకయ్యనాయుడు తిరస్కరించారు. అయితే, ఏ అంశంపై, ఏ విధానం ప్రకారం చర్చ జరగాలనే విషయమై రాజ్యసభలో అధికార, ప్రతిపక్ష నేతలతో మాట్లాడతానని తెలిపారు. ప్రతిపక్షం నిరసనలు ఆగకపోవడంతో ఆయన.. 'దేశంలో కోవిడ్ వ్యాప్తి సహా 16 అంశాలపై జీరో అవర్‌లో జరగాల్సిన చర్చను అడ్డుకోవాలని ముందుగానే నిర్ణయించుకున్నట్టుంది' అని వ్యాఖ్యానిస్తూ తర్వాతి రోజుకు సభను వాయిదా వేశారు. హోలీ సందర్భంగా 9, 10వ తేదీల్లో పార్లమెంట్‌కు సెలవులు.

పోటీ బైడెన్, శాండర్స్ మధ్యే!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి ఎవరనే విషయంలో మాజీ ఉపాధ్యక్షుడు జో బైడెన్, పార్లమెంటు సభ్యుడు బెర్నీ శాండర్స్‌ల మధ్య ముఖాముఖి పోటీ జరగనుంది. అమెరికాలోని పద్నాలుగు రాష్ట్రాల్లో మంగళవారం జరిగిన ప్రైమరీ (అభ్యర్థి ఎన్నిక) ఎన్నికల్లో ఇద్దరూ గణనీయమైన విజయాలు సాధించారు. సూపర్ ట్యూస్‌డే ప్రైమరీ ఎన్నికల్లో జో బైడెన్ తొమ్మిది స్థానాలు గెలుచుకోగా, శాండర్స్.. కాలిఫోర్నియా, కొలరాడో, యూటా, వెర్మాంట్‌లో తన ఆధిక్యత చాటుకున్నారు. దీంతో వీరిద్దరిలో ఒకరు నవంబర్ 3న జరిగే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌కు పోటీగా డెమొక్రటిక్ పార్టీ తరపున నిలబడనున్నారు. ఎన్‌బీసీ న్యూస్ అంచనాల ప్రకారం బైడెన్ మంగళవారంనాటి ప్రైమరీ ఎన్నికల్లో మొత్తం 342 మంది ప్రతినిధుల మద్దతు గెల్చారు. మునుపు జరిగిన ఎన్నికలను కలిపి చూసుకుంటే మొత్తం 395 మంది ప్రతినిధుల మద్దతు బైడెన్‌కు దక్కాయి. శాండర్స్ మంగళవారంనాటి ప్రైమరీల ద్వారా 245 మంది మద్దతు, మొత్తమ్మీద 305 మంది మద్దతు లభించింది. కాలిఫోర్నియాలో ఆధిక్యత సాధించడం ద్వారా శాండర్స్ తాను డెమొక్రటిక్ తరపున అభ్యర్థి రేసులో ఉన్నానని నిరూపించుకున్నారు.

తాలిబన్ అగ్రనేతకు ట్రంప్ ఫోన్

వాషింగ్టన్: తాలిబన్ల అగ్రనేత, తాలిబన్ సహవ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడారు. అఫ్గాన్‌లో శాంతి నెలకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అరగంట పాటు సంభాషణ నడిచిందని తాలిబన్ తెలిపింది. అమెరికా, తాలిబన్ల మధ్య ఒప్పందం కుదిరేందుకు అఫ్గానిస్తాన్‌లో హింసాత్మక ఘటనలు తగ్గడమే కారణమని, ఇదే పరిస్థితి కొనసాగాలని ట్రంప్ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. శాంతికి కట్టుబడి ఉంటే అఫ్గాన్‌కు సాయం అందించడంలో అమెరికా ముందుంటుందని ట్రంప్ చెప్పారు. 'తాలిబన్ అగ్రనేతతో ఈ రోజు మాట్లాడాను. హింసకు తావులేదన్న అంశాన్ని ఇరువురూ అంగీకరించాం. ఏమవుతుందో చూద్దాం' ట్రంప్ వ్యాఖ్యానించారు. ముల్లాతో తనకు మంచి సంబంధాలే ఉన్నాయన్నారు.

చర్చలపై నీలినీడలు: అఫ్గానిస్తాన్ బలగాలను రక్షించే ఉద్దేశంతో అమెరికా బుధవారం తాలిబన్‌పై వైమానిక దాడులకు దిగడంతో మార్చి 10వ తేదీన ఓస్లోలో ప్రభుత్వానికి, ఇతరులకు మధ్య చర్చలు జరిగే అంశం డోలాయమానంలో పడింది. బరాదర్‌తో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన కొన్ని గంటల్లోనే హెల్మాండ్‌లో వైమానిక దాడులు జరగడం గమనార్హం. అమెరికా, తాలిబన్ల మధ్య గత శనివారం శాంతి ఒప్పందం కుదరగా, రానున్న 14 నెలల

కాలంలో అమెరికా తన బలగాలను ఉపసంహరించుకుంటున్న విషయం తెలిసిందే. హెల్మాండ్‌లో మంగళవారం తాలిబన్లు 43 సార్లు దాడులకు ప్రయత్నించారని, వాటిని తిప్పికొట్టేందుకే తాము వైమానిక దాడులకు దిగామని అఫ్గానిస్తాన్‌లో అమెరికా బలగాల అధికార ప్రతినిధి సన్నీ లెగ్గెట్ తెలిపారు. తాలిబన్లు ఇలాంటి దాడులను కట్టిపెట్టి శాంతి ఒప్పందానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. బుధవారం తాలిబన్ జరిపిన దాడుల్లో సుమారు 20 మంది అఫ్గాన్ సైనికులు మరణించారని మిలటరీ వర్గాలు తెలిపాయి.

మధ్యప్రదేశ్‌లో మళ్లీ ఆపరేషన్ కమలం ?

- అర్ధరాత్రి రాజకీయ హైడ్రామా
- 8 మంది ఎమ్మెల్యేలను బీజేపీ నిర్బంధించిందని ఆరోపించిన కాంగ్రెస్
- ఎమ్మెల్యేల్లో నలుగురు వెనక్కి

భోపాల్: మధ్యప్రదేశ్‌లో మళ్లీ రాజకీయ డ్రామాకి తెరలేచింది. అధికార కాంగ్రెస్ కూటమికి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు మంగళవారం రాత్రికి రాత్రి కనిపించకపోవడంతో కలకలం రేగింది. మధ్యప్రదేశ్‌లో అధికార పీఠాన్ని లాక్కోవడానికి బీజేపీ ఆపరేషన్ కమలంకుట్రలో ఇది భాగమని కాంగ్రెస్ ఆరోపించింది. కమల్‌నాథ్ సర్కార్‌ని కూల్చడానికి కుట్ర పన్నిన బీజేపీ అధికార కూటమికి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలను హరియాణాకు తరలించి ఒక లగ్జరీ హోటల్‌లో ఉంచినట్టుగా రాష్ట్ర మంత్రి జితు పత్వారీ ఆరోపించారు. సీనియర్ బీజేపీ నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్, భూపేంద్ర సింగ్ తదితరులు బలవంతంగా తమ ఎమ్మెల్యేలను హరియాణాకు తీసుకువెళ్లారని, ఈ విషయాన్ని ఆ ఎమ్మెల్యేలే తనతో చెప్పారని అన్నారు.ఆ ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో నలుగురు కాంగ్రెస్ పార్టీకి చెందినవారైతే, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే, ఇద్దరు బీఎస్పీ ఎమ్మెల్యేలు, ఒక ఎస్పీ ఎమ్మెల్యే ఉన్నారు. మరోవైపు ఈ ఆరోపణల్ని బీజేపీ నాయకులు తిప్పికొట్టారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కడున్నారో, ఏంచేస్తున్నారో తమకు తెలీదని అన్నారు. అయితే ఆ ఎమ్మెల్యేలలో నలుగురు బుధవారం తిరిగి వచ్చినట్టు సీనియర్ కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ విలేకరులకు చెప్పారు. మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి తరుణ్ భానోట్‌తో కలిసి కాంగ్రెస్, బీఎస్పీ, ఎస్పీ ఎమ్మెల్యేలు ప్రత్యేక విమానంలో తిరిగి వచ్చినట్టు తెలుస్తోంది. ఇక వ్యాపమ్ స్కామ్‌ను బట్టబయలు చేసిన డాక్టర్ ఆనంద్‌రాయ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ వైపు తీసుకువస్తే రూ.100 కోట్లు, ఎమ్మెల్యేలకి కొత్త కేబినెట్‌లో మంత్రి పదవులు ఇస్తామని బీజేపీ నేత నరోత్తమ్ మిశ్రా తనతో మాట్లాడారంటూ ఒక వీడియో విడుదల చేశారు. అయితే అది మార్ఫింగ్ వీడియో అని మిశ్రా స్పష్టం చేశారు.

మాకు మెజార్టీ ఉంది: కమల్‌నాథ్

తన సర్కార్‌కు వచ్చిన ముప్పేమీ లేదని ముఖ్యమంత్రి కమల్‌నాథ్ అన్నారు. అప్రజాస్వామికంగా బీజేపీ అధికారంలోకి రావడానికి కుట్రలు పన్నడం దారుణమని ఆయన ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఈ నాటకాలు ఆడుతోందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గోవింద్ ఆరోపించారు. మార్చి 26న జరగనున్న మూడు రాజ్యసభ స్థానాలకు విప్ జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

దీర్ఘకాల వాయిదా వద్దు

ఢిల్లీ అల్లర్ల కేసులో సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ అల్లర్లకు ముందు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. సంబంధిత పిటిషన్లను ఆరోతేదీన విచారించాలని ఢిల్లీ హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. దీనికి ముందు.. ఢిల్లీలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన బీజేపీ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఫిబ్రవరి 27న ఆ వ్యాజ్యాన్ని విచారించిన హైకోర్టు ఏప్రిల్ 13 వరకూ వాయిదా వేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యాలు నమోదు కాగా సుప్రీంకోర్టు తాజాగా ఆరోతేదీనే విచారించాలం

సాక్షి
గురువారం, మార్చి, 5

రచ్చకెక్కిన సీఏఏ!

దేశంలో పెను వివాదం రగిల్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) తాజాగా ఒక అసాధారణ పరిస్థితిని సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి హైకమిషనర్(యూఎన్ హెచ్‌సీహెచ్‌ఆర్) ఆ చట్టం రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు జరిపే విచారణలో కోర్టు సహాయకారిగా పాల్గొనడానికి అనుమతి కోరుతూ అభ్యర్థించింది. సంస్థ హైకమిషనర్‌గా వ్యవహరిస్తున్న చిలీ మాజీ దేశాధ్యక్షురాలు మిషెల్ బెక్‌లే ఈ అభ్యర్థన చేశారు. ఇది పూర్తిగా ఆంతరంగిక వ్యవహారమన్నది మన ప్రభుత్వం వాదన. దేశ న్యాయ చరిత్రలో ఒక విచారణలో అంతర్జాతీయ సంస్థ జోక్యం చేసుకోవడానికి అనుమతి కోరిన దాఖలా లేదు. సీఏఏ విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ ఇంకా మొదలు కావలసివుంది. దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు, ఇతర ప్రజాసంఘాలు ఆ చట్టంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఆఖరికి బీజేపీ మిత్రపక్షాల్లో లోక్ జనశక్తి, అకాలీదళ్ వంటివి కూడా అందులో మార్పులు అవసరమని అభిప్రాయపడ్డాయి. ఆ చట్టాన్ని అమలు కానీయబోమని కొన్ని రాష్ట్ర శాసనసభలు తీర్మానించాయి. దేశ రాజధాని ఢిల్లీలో షహీన్‌బాగ్‌లో మూడు నెలలనుంచి ధర్నా కొనసాగుతోంది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌వంటి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అదే సమయంలో సీఏఏను బీజేపీ, కేంద్రంలో ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం గట్టిగా సమర్థించుకుంటున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ వివాదాస్పద అంశంలో అనుకూల, ప్రతికూల అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా చర్చ జరగడం మన దేశంలో నెలకొన్న ఆరోగ్యకరమైన ప్రజాస్వామిక సంప్రదాయానికి ప్రతీక. ఆ చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నవారంతా పాకిస్తాన్ ఏజెంట్లనీ, దేశద్రోహులని కొందరు నోరు పారేసుకున్న మాట వాస్తవమే. కానీ అలాంటివారికి చాలా దీటైన జవాబులొచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక అంతర్జాతీయ సంస్థ జోక్యానికి తావెక్కడుందన్న సందేహం ఎవరికైనా కలుగుతుంది.

మన దేశంలో కోర్టు సహాయకారిగా ఉండమని న్యాయస్థానాలు అభ్యర్థించడమే తప్ప, ఆ పాత్ర పోషిస్తామని తమంత తాముగా ఎవరూ ముందుకొచ్చిన ఉదంతాలు దాదాపు లేవనే చెప్పాలి. ఏదైనా కేసు అప్పీల్‌కొచ్చినప్పుడు ఆ కేసుకు సంబంధించిన అంశాల్లో నైపుణ్యం ఉన్నదని భావించేవారిని కోర్టుకు సహాయకారిగా ఉండమని న్యాయస్థానాలు అభ్యర్థిస్తాయి. తమ ముందున్న కేసులో కక్షిదారుల తరపు న్యాయవాదులు వినిపించే వాదప్రతివాదాలకు, వారు దాఖలుచేసే రికార్డులకు మించిన కీలకమైన అంశాలు ఇమిడివున్నాయని... ఈ విషయంలో తామిచ్చే తీర్పు ప్రభావం సమాజంపై విస్తృతంగా ఉండొచ్చునని న్యాయమూర్తులు భావించినప్పుడు కోర్టు సహాయకారిగా ఉండమని నిష్ణాతులైనవారిని కోరడం సర్వసాధారణం. వారు నిష్ణాతులైనవారు మాత్రమే కాదు... నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని, ఆ కేసులో వెలువడే తీర్పు ద్వారా వారికి ఏ ప్రయోజనం కలగదని భావించినప్పుడే కోర్టులు అభ్యర్థిస్తాయి. ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైన సందర్భాల్లో సహాయకారిని నియమించడం ఎక్కువగా కనబడుతుంటుంది. అలా ఉండేవారు న్యాయవాదే కానవసరం లేదని, సంబంధిత అంశంలో లోతైన అవగాహనగల నిపుణులైతే చాలని అంటారు. కానీ న్యాయవాదులు మినహా వేరేవారిని అలా నియమించిన సందర్భాలు దాదాపు లేవు.

సీఏఏపై సమాజంలో విస్తృతమైన చర్చ జరుగుతున్నప్పుడు, దానిపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించడానికి సిద్ధపడుతున్నప్పుడు యూఎన్ హెచ్‌సీహెచ్‌ఆర్ అయినా, మరొకటైనా అందులో కల్పించుకుని కొత్తగా చెప్పాల్సింది ఏముంటుంది? భారత్ అంగీకరించిన అంతర్జాతీయ ఒడంబడికలకూ, ఈ చట్టానికీ మధ్య వున్న వైరుధ్యమేమిటో... ఆ ఒడంబడికలను ఇదెలా ఉల్లంఘిస్తున్నదో చెప్పదల్చుకుంటే ఆ పని పిటిషన్ దాఖలు చేసిన దేబ్ ముఖర్జీ కూడా చెప్పగలరు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాల్లో నిపుణుడైన విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి. బంగ్లాదేశ్ మాజీ హైకమిష నర్‌గా పనిచేశారు. గమనించదగ్గదేమంటే... సీఏఏను హెచ్‌సీహెచ్‌ఆర్ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. ఆ చట్టం వల్ల వివిధ దేశాల్లో వేధింపులను ఎదుర్కొంటున్న వేలాదిమంది శరణార్థులకు ప్రయోజనం చేకూరుతుందని చెబుతోంది. కాకపోతే శరణార్థుల్ని బలవంతంగా వెనక్కు పంపే ప్రమాదం ఉన్నదని ఆ సంస్థ ఆందోళన పడుతోంది. సీఏఏపై మన దేశంలో వాదనల సారాంశం భిన్నం. తమ దగ్గర అక్రమ వలసదారులుగా తేలిన 19 లక్షలమందిలో అధికంగా వున్న హిందువుల్ని కాపాడటానికి దీన్ని తెచ్చారన్న అభిప్రాయం అస్సాంలో వుంది. అస్సామేతరులు ఎవరైనా, వారిది ఏ మతమైనా రాష్ట్రం నుంచి నిష్క్రమించాల్సిందేనని అక్కడి ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. దేశంలో ఇతర ప్రాంతాల్లో ఈ చట్టంపై ఉన్న భయాందోళనలు వేరు.తమ జన్మస్థలానికి సంబంధించి తగిన రికార్డులు సమర్పించలేని ముస్లింలను అక్రమ వలసదారులుగా తేల్చి పంపేయడానికే దీన్ని తెచ్చారన్నది ఆ భయాందోళనల సారాంశం. ఒకరి పౌరసత్వాన్ని నిర్ణయించడానికి మతం ప్రాతిపదిక కారాదని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మానవహక్కుల సంఘాల వాదన. కోర్టు సహాయకారిగా తీసుకోమంటున్న హెచ్‌సీహెచ్‌ఆర్ 47మంది సభ్య దేశాలుండే ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలికి తోడ్పడే సంస్థ. దాని హైకమిషనర్ నిర్ణయం ఆ మండలి అభిప్రాయాన్ని ప్రతిబింబించదన్న వాదన కూడా ఉంది. ఇప్పుడున్న నిబంధనల్నిబట్టి ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించినా ఆశ్చర్యం లేదు. కానీ ఈ సమస్య అంతర్జాతీయంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తుందన్నది వాస్తవం. సీఏఏపై దేశంలో దాదాపు మూడు నెలలుగా సాగుతున్న ఆందోళనలు సాగుతున్నా అపోహలు పోగొట్టడానికి లేదా అందుకు అవకాశమిస్తున్న అంశాలను సవరించడానికి సిద్ధపడని కేంద్ర ప్రభుత్వ వైఖరే ఈ పరిస్థితి ఏర్పడటానికి కారణం.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి శు.దశమి ఉ.8.19 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం ఆరుద్ర ఉ.6.56 వరకు, తదుపరి పునర్వసు, వర్జ్యం సా.6.47 నుంచి 8.24 వరకు, దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.02 వరకు, తదుపరి ప.2.54 నుంచి 3.43 వరకు అమృతఘడియలు... తె.4.18 నుంచి 5.53 వరకు.

సూర్యోదయం : 6.21
సూర్యాస్తమయం: 6.03
రాహుకాలం : ప.1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు

మహిళా నాయకత్వం చెల్లని చోటు

సైన్యంలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు ఇప్పటికీ తమ పాత కాలపు భావాలకు గట్టిగా అంటిపెట్టుకుని ఉంటున్నారు. అందుకే సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్, నాయకత్వ స్థానాలు పొందటం అనేది చాలా ప్రాధాన్యత కల విషయం. ఇప్పటికీ సైన్యంలో మహిళలకు నాయకత్వ పాత్రలను కల్పించడం లేదు. నా సమర్థత కారణంగా కాకుండా నా జెండర్ కారణంగా నా పురుషాధికారి కంటే నేను తక్కువగా గుర్తింపు పొందడం అంటే ఈ అసలు సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదనే అర్థం. నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలో 1971 యుద్ధంలో భారతసైన్యం పోరాడింది. ఈ సైన్యానికే కులం, మతం ప్రాతిపదికలను తోసిపుచ్చిన చరిత్ర ఉంది. ఒక అధికారి కులం, మతం అనేవి అప్రాధాన్యమైనప్పుడు, వారి జెండర్ మాత్రం ఎల్లప్పుడూ ప్రశ్నార్థకంగా ఎందుకు మారుతోంది?

విశ్లేషణ

అనుపమా జోషి

సైనికుడు అనగానే మన మనసులో మెదిలే పరిభాష ఒక్కటే. ప్రతిష్ఠ, మన్నన, సమగ్రత. ఒక వ్యవస్థగా సైన్యం తన సర్వీసును స్వార్థానికి అతీతంగా ఉంచుతూ సాహసానికి అత్యంత విలువనిచ్చి కాపాడుకుంటుంది. అయితే సైన్యంలోని మహిళలను నాయకత్వంలోకి తీసుకునే సమస్య వచ్చేసరికి ఈ ప్రతిష్ఠ, గౌరవం, సాహసం అనే పదాలన్నీ పక్కకు జారుకుంటాయి. ఇక్కడే విషపూరితమైన పురుషత్వ భావన బుసలుకొడుతూ తన వికార ముఖాన్ని నిస్సిగ్గుగా ప్రదర్శించుకుంటుంది. ఏ ఇతర ప్రభుత్వ విభాగంలాగే సైన్యం కూడా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సమాజానికి ప్రతిబింబం మాత్రమే. కాబట్టి సమాజంలో జరుగుతున్నట్లే సైన్యంలో కూడా సామాజిక సంస్కరణ తప్పదు. అలాగే సమాజ పురోగమనం కోసం సైన్యంలోనూ మార్పులు చేయక తప్పదు. కానీ నూటికి నూరుశాతం పురుషులతో కూడిన ఉన్నత సైన్యాధికార వర్గం దృక్పథాన్ని చూస్తే తమతో కలిసి పోరాడుతున్న మహిళా కామ్రేడ్లకు సమానత్వం అనే అంశం విషయంలో తలుపులు మూసుకోవడమే కనిపిస్తుంది. మహిళాధికారుల పట్ల ముల్లు గుచ్చుకునేలా లెఫ్టినెంట్ జనరల్ రాజ్ కడ్యాన్ చేసే వ్యాఖ్యలకు పునాది ఇక్కడే ఉంది.

మొదటగా, సైన్యంలోకి మహిళలను చేర్చుకోవడంపై ఇప్పుడు ఎలాంటి వాదనలు తలెత్తడం లేదు. ఎందుకంటే భారత సైన్యంలోకి 26 ఏళ్ల క్రితమే మహిళలు ప్రవేశించారు. అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటిని మనం దాటుకుని ముందుకెళ్లాం. మరి సైన్యంలో మహిళాధికారుల అజమాయిషీని జవాన్లు ఆమోదించరనే ప్రశ్న ఎక్కడినుంచి వస్తోంది? ఈ జవాన్లే రెండు దశాబ్దాలుగా సైనిక మహిళలను ఆమోదిస్తూ వస్తున్నారు. కాబట్టి మహిళలకు కూడా శాశ్వత కమిషన్ ఉండాలన్న అంశాన్ని వారు ఎందుకు వ్యతిరేకిస్తారు?

సైన్యంలో మహిళల ప్రవేశాన్ని సామాజిక ప్రయోగం కోసం జరుగుతున్న ప్రయోగశాల వంటిదని ఎవరైనా వర్ణిస్తే, 1990లలో మాత్రమే అంటే సైన్యంలోకి మహిళలు ప్రవేశించినకాలంలో అయితే అది అర్థవంతంగా ఉండేది. ఆ ప్రయోగం ఇప్పటికే పూర్తయిందని, ఆచరణలో కూడా అది సానుకూల ఫలితాలతో విజయవంతమైందని జనరల్ కడ్యాన్ గుర్తించాల్సి ఉంది మరి. కాబట్టి మహిళలు మగవారికంటే తగ్గ స్థానాల్లోనే ఉండాలని లేక కొన్ని రంగాల్లోనే సమానులుగా నిలవవచ్చుననే ఆలోచన ఉన్నవారికే సైనిక రంగంలో నాయకత్వ స్థానాల్లో మహిళలకు అవకాశం కల్పించాలనేది సమస్యాత్మకంగా ఉండవచ్చు. మహిళలను కాస్త ఉన్నత స్థానంలో చేర్చడాన్ని అంగీకరించడం అంటే తేనె గూడును కదల్చడం లాంటిదే. అంటే ఇక్కడ సమస్య అల్లా జవాన్ మనస్తత్వంలో లేదు. మిలిటరీలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారి మెదళ్లలోనే ఇది దాగి ఉంది.

మహిళలను జిల్లా న్యాయమూర్తులుగా, పోలీసు అధికారిణులుగా గుర్తించి వారి ఆదేశాలను పాటించడాన్ని ఆమోదిస్తున్న ఈ సమాజం నుంచే జవాన్లు పుట్టుకొచ్చారు. మన సమాజంలో అందరూ ఒకేలా ఆలోచిస్తూ ఉండినట్లయితే మనందరం గతంలోలాగా కేవలం అగ్రకులం పాలనకు కట్టుబడి ఉండేవాళ్లం. సాధారణంగా గ్రామీణ భారతంలో కుల విభజన ఉంది కానీ సమానత్వాన్ని ఎత్తిపట్టే బాధ్యత

ప్రభుత్వానిదే అవుతుంది. అదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాలన్నింటిలోనూ కొండప్రాంతాల్లోని మహిళలే అత్యంత కాయకష్టం చేసేవారుగా ఉంటున్నారని దాదాపు అన్ని అధ్యయనాలూ మనకు చెబుతున్నాయి.

అయితే తన అభిప్రాయాలు సైన్యంలోని పురుషులు, మహిళల సాధారణ అభిప్రాయాలకే ప్రాతినిధ్యం వహిస్తున్నాయని లెఫ్టినెంట్ జనరల్ కడ్యాన్ చెబుతున్నట్లయితే దాన్ని విధాయకంగానే చూడాల్సి ఉంది. కానీ, సైన్యంలోని పురుషులందరూ జెండర్ పరమైన దురభిమానులు కాదు. అదే నిజమైతే, భారతీయ వాయుసేనలో మహిళలు పోరాటరంగంలో విధుల్లోకి చేరగలగడం చాలా కష్టమైన పని అయ్యేది. మా తోటి అధికారులు ప్రధానంగా పురుషులనుంచి భారీ మద్దతు పొందడం వల్లే మేం ఆ యుద్ధంలో గెలుపొందగలిగామన్నది వాస్తవం. అయితే సైన్యంలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు ఇప్పటికీ తమ పాత కాలపు భావాలకు గట్టిగా అంటిపెట్టుకుని ఉంటున్నారు. అందుకే సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్, నాయకత్వ స్థానాలు పొందటం అనేది చాలా ప్రాధాన్యతగల విషయం. ఇప్పటికీ సైన్యంలో మహిళలకు నాయకత్వ పాత్రలను కల్పించడం లేదు. ఈ విషయంలో సైన్యాన్ని సంస్కరించాలనే దృష్టి లోపిస్తూనే ఉంది.

గత 26 సంవత్సరాలుగా సైన్యంలోని ముదివగ్గులు మహిళలను అణిచిపెట్టడానికి ఇదేరకమైన వాదనలు చేస్తుండటంపై ఎవరైనా సరే ఆలోచించాల్సి ఉంది. అయితే ప్రతిసారీ పాత గాయం కొత్తగా మన అనుభవంలోకి వస్తూంటుంది. నా సమర్థత కారణంగా కాకుండా నా జెండర్ కారణంగా నా పురుషాధికారి కంటే నేను తక్కువగా గుర్తింపు పొందడం అంటే ఈ అసలు సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదనే అర్థం. ఒక శాస్త్రీయపరమైన లేక తార్కిక భూమిక కలిగిన హేతువు అనేదే లేకుండా భారత సైన్యం ఈ అంశంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశాన్ని ఇంత బాహాటంగా ఉల్లంఘించడమే ఆశ్చర్యకరం.

మన రాజ్యాంగం ఎత్తిపట్టిన ఆదర్శాల కంటే భారత సైన్యం అతీతమైందన్న పూర్వ నిర్ధారణ నుంచి ఇలాంటి వాదనలు వస్తున్నాయి. పితృస్వామిక, కులస్వభావం కలిగిన భారత సమాజ క్షేత్ర వాస్తవాల పట్ల మన రాజ్యాంగ నిర్మాతలు పూర్తి అప్రమత్తతతోనే వ్యవహరించారు. ఆ క్షేత్ర వాస్తవాలను గుర్తించినప్పటికీ సమానత్వం, స్వేచ్ఛ, స్వతంత్ర భారత్ ఆదర్శాన్నే వారు ఎంపిక చేసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అద్భుతంగా రాశారు: ''రాజ్యాంగ నీతి అనేది సహజ మనోభావం కాదు. దాన్ని రూపొందించాల్సి ఉంది. మన ప్రజలు ఆ నీతిని ఇంకా తెలుసుకోవాల్సి ఉందని మనం తప్పక గుర్తించాలి. భారతీయ ప్రజాస్వామ్యం అనేది సారాంశంలో అప్రజాస్వామికంగా ఉంటున్న భారత గడ్డపై బయటకు నిండుగా బట్టలు కట్టుకోవడం లాంటిదే''.

మన సైన్యంలోని ఉన్నతాధికారుల పేలవమైన వాదనలనే అంబేడ్కర్ కానీ, రాజ్యాంగ సభ కానీ పంచుకుని ఉన్నట్లయితే ఏం జరిగి వుండేదో ఊహించుకోండి మరి. అలాంటి స్థానభ్రంశ స్థితిలో జీవించాలని ఎవరైనా కోరుకుంటారా? హిందూ వివాహ చట్టం, హిందూ వారసత్వ చట్టంపై వ్యతిరేకత, వాటికి ఇటీవలి సవరణలు, వీటితోపాటు ట్రిపుల్ తలాక్, శబరిమల తీర్పులపై తీవ్ర ఘర్షణలు వంటి వాటి నేపథ్యంలో రాజ్యాంగ నీతిని ఆనాడు మనపై బలవంతంగా రుద్ది ఉంటే అది ఎన్నటికీ ప్రజారంజకమై ఉండదు.

ఇప్పుడు భారత సైన్యం... ఢిల్లీ హైకోర్టు, వింగ్ కమాండర్ అనుపమ జోషీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పుకు మరింతగా కట్టుబడి ఉండాలి, ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మిర్జాసేట్ కేసులో.. ఎయిర్ ఇండియాలో మహిళా ఫ్లైట్ అటెండెంట్ల ఉద్యోగ నిబంధనల్లో లైంగిక వివక్షను కోర్టు తోసిపుచ్చింది. సైన్యం అంతర్గత విధానాలను కెలకడానికి సంబంధించి కోర్టు అప్రమత్తత పాటించినప్పటికీ, అప్పటికే వారు తమ విధానాలను సమీక్షించుకోవడంపై దృష్టి పెట్టారు. నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలో 1971 యుద్ధంలో భారతసైన్యం పోరాడింది. ఈ సైన్యానికే కులం, మతం ప్రాతిపదికలను తోసిపుచ్చిన చరిత్ర ఉంది. ఒక అధికారి కులం, మతం అనేవి అప్రాధాన్యమైనప్పుడు, వారి జెండర్ మాత్రం ఎల్లప్పుడూ ప్రశ్నార్థకంగా ఎందుకు మారుతోంది? సైన్యంలో మహిళలను మాత్రమే కింది స్థాయిల్లోనే ఎందుకు ఉంచేస్తున్నారు?

జనరల్ కడ్యాన్ చెప్పిన అంశాల్లో మరొకటి ఏమిటంటే, సైన్యంలో పురుష అధికారులు అనుసరిస్తున్న అత్యంత కఠినమైన శిక్షణా వ్యవస్థను స్త్రీలు తట్టుకోలేరు అన్నదే. సర్, ముందుగా మహిళలను పోటీపడనివ్వండి. మీ ప్రమాణాల్లో నెగ్గినవారినే అర్హులుగా ప్రకటించండి. శిక్షణలో వారు తమ్ముతాము నిరూపించుకోనివ్వండి. వారు సైనిక శిక్షణా వ్యవస్థను తట్టుకుంటే మంచిదే. లేకుంటే అదేమంత చెడ్డ విషయంకాదు. వారు ఏదైనా అడ్డతోవలను చూపించమని అడిగితే ఆ ఐచ్ఛికాన్ని వారికి అసలు ఇవ్వవద్దు. పురుషులు పాల్గొనే అదే క్రీడా క్షేత్రంలో మహిళలనూ పోటీ పడనివ్వండి. వారికి రాయితీలు ఇవ్వవద్దు కానీ నాయకత్వం వహించేందుకు అవకాశం ఇవ్వండి చాలు. మరోసారి చెబుతున్నాను. వారి జెండర్ కారణంగా కాకుండా వారి సమర్థత ప్రాతిపదికనే వారిపై తీర్పు చెప్పండి సర్. అప్పుడు నేను నా కేసును వెనక్కు తీసుకుంటాను.

(ది వైర్ సౌజన్యంతో)

వ్యాసకర్త రిటైర్డ్ వింగ్ కమాండర్, భారతీయ వాయుసేన

సోషల్ మీడియా వైరస్

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

విమర్శ

"మన దేశంలో మీరు ప్రధానిని విమర్శించలేరు. ఎందుకంటే ఆయన మోదీ కనుక. మీరు హోంమంత్రిని కూడా ఏమీ అనలేరు. ఎందుకంటే ఆయన అనుచరుడు కనుక. మీరు జడ్జీలనూ విమర్శించలేరు. ఎందుకంటే అది న్యాయవ్యవస్థ కనుక. పోనీ ఈసీనీ విమర్శించలేరు, అది ఈసీ కాబట్టి. అందుకని మనమందరం రాహుల్ గాంధీని విమర్శిస్తాం"

– అశోక్ స్వైన్, ప్రొఫెసర్

ఫొటోలు

"సెల్ఫీల సంగతి అలా ఉంచితే, మీరు జీవితంలోని అన్ని ముఖ్యమైన సందర్భాలను ఫొటోల్లో బంధించే మమ్మీ అయితే, మీ కుటుంబంతో సహా మీ ఫొటోలు ఎక్కువగా తీసినది ఎవరో గుర్తు చేసుకోండి. ఒక పదేళ్లు వెనక్కి వెళ్లి అన్ని ఫొటోలు చూస్తే నావి కేవలం పిడికెడు మాత్రమే ఉన్నాయి. ప్రతిసారీ అందరూ నా ఫొటోల్లో ఉన్నారు, నేను తప్ప"

– సంధ్య, రచయిత

రామాయణం

"అత్యాచార బాధితురాలి తండ్రిని చంపిన కేసులో బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంఘార్‌ను కోర్టులు దోషిగా నిర్ధారించాయి. ఈ కేసును ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నడిపిన తీరుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేయబోయే వ్యాఖ్యల కోసం కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కాచుకుని ఉన్నారు. రాహుల్ మాట్లాడితే, అప్పుడు ఆమె బీజేపీకి మద్దతుగా మాట్లాడతారు. బీజేపీని రక్షించడమే మహిళలను రక్షించడమని ఆమె అనుకుంటుంది"

– శ్రీవత్స, కాంగ్రెస్ నేత

వైరస్

"అందరినీ ఆందోళనకు గురి చేస్తున్న కరోనా వైరస్ భారత్‌లో ప్రవేశించింది. ఈ విషయంలో పూర్తి అప్రమత్తత అవసరం. ఈ సమయంలో అందరం రాజకీయాలు పక్కనబెట్టి చిన్నారులు, మహిళలుసహా ఎవరూ దీని బారినపడకుండా రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ప్రజల్లో విస్తృతంగా నెలకొన్న భయాందోళనలను వెంటనే పారదోలాలి. వైరస్ విషయంలో చైతన్యం తీసుకురావడం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే సరిపోదు. కేంద్ర ప్రభుత్వంతోసహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి"

– శత్రుఘ్న సిన్హా, ఆర్జేడీ నేత

హోలీ

"భారతీయులకు హోలీ చాలా ముఖ్యమైన పండుగ. కానీ కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఈ ఏడాది ఎటువంటి హోలీ సంబరాల్లోనూ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నా. ప్రతి ఒక్కరూ కూడా గుంపుగా ఒక చోట చేరడాన్ని మానుకుని మీ గురించీ, మీ కుటుంబం గురించీ జాగ్రత్త వహించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా"

– అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

కరోనా

"ప్రజలను తీవ్రంగా భయపెడుతున్న కరోనా వైరస్ గురించి మరీ ఎక్కువగా ట్వీట్ చేయకూడదని కొన్నిసార్లు అనిపిస్తుంది. తర్వాత ఏం జరుగుతోందో ప్రజలకు తెలియాలి కదా అనిపిస్తుంది"

– తరుణ్ శుక్లా, జర్నలిస్ట్

ఇన్‌బాక్స్

మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?

చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు దశాబ్దాలు గడుస్తున్నా పార్లమెంటులో ఆమోదం పొందలేకపోయింది. మహిళా బిల్లు ఓట్లు కురిపించే ఒక తురుపుముక్కలా రాజకీయ పార్టీలకు ఉపయోగపడుతుంది. కేవలం అధికార పార్టీకే కాక అన్ని రాజకీయపార్టీలు ఇదే తీరు. ప్రచారంలో మాత్రం మహిళలను ఆకాశంలో సగం అంటూ పొగడ్తలతో ముంచెత్తడం, అధికారంలోకి రాగానే మహిళా బిల్లును విస్మరించడం ఆనవాయితీగా మారింది. మోదీ తొలిసారి అధికారంలోకి వచ్చినపుడు రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే అక్కడ సరియైన మెజారిటీ లేకపోవడం, బిల్లు సెలక్ట్ కమిటీకి నివేదించబడింది. మహిళా బిల్లులో తమకు కూడా కోటా కల్పించాలని బి.సి.లు, ఇతర వర్గాలు కోరడం ఇందులో మరొక గందరగోళం. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్ష యు.పి.ఏ.తో పాటు బి.ఎస్.పి., సమాజ్‌వాదీ పార్టీ, ఆర్.జె.డి. లాంటి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. వీరు తమ ఓట్లను కాపాడుకునే ప్రయత్నంలో అసలు బిల్లు స్ఫూర్తినే విస్మరిస్తూ, బిల్లును అడ్డుకుంటున్నారు.

ఈ రిజర్వేషన్లను వర్గీకరించి, 33%లో 20% బి.సి.లకు ఇవ్వాలని బిల్లును వ్యతిరేకిస్తున్న పార్టీలు కోరుతున్నాయి. దీనికి అంగీకరిస్తే ఇతర రిజర్వేషన్లలో కూడా వర్గీకరణ కోసం డిమాండ్ వచ్చే ప్రమాదముందని, దీని వలన తేనెటీగల తుట్టె కదిలించినట్లవుతుందని అధికార పక్షం భయపడుతున్నది. దీంతో మహిళా బిల్లు అటకెక్కింది. ఇప్పటికైనా అధికార, విపక్షాలు మహిళా బిల్లు విషయములో పంతాలు, పట్టింపులు విడిచిపెట్టి ఏకాభిప్రాయానికి వచ్చి, మహిళల సంక్షేమం పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. మార్చి 1వ తేదీ నుండి పార్లమెంటు మలి విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో అన్ని పార్టీలు పునరాలోచించి, మహిళా బిల్లును ఆమోదింపచేసి, మహిళలకు చేయూతనివ్వాలి.

డా॥ యస్. బాబూరావు,
కావలి | 95730 11844

మహమ్మారిని మించిన అమానుషత్వం

కరోనా లేదా కోవిడ్19 వైరస్ మహమ్మారిని మించిన మహమ్మారి ప్రస్తుతం మనదేశాన్ని పట్టి పీడిస్తోంది. ప్రాణాంతకమైన వైరస్ బారిన పడ్డ బాధితుడిని, తన కుటుంబాన్ని, పిల్లలను, వారి చిరునామాలను కూడా బజారుకు లాగి తమాషా చూసే పైశాచికానందానికి సోషల్ మీడియా చిరునామాగా అవుతోంది. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ ప్రస్తుతం భారత్‌కూ చేరుకున్నట్లే. ఢిల్లీలో, హైదరాబాద్‌లో, రాజస్తాన్‌లో, ఆంధ్రప్రదేశ్‌లో తదితర ప్రాంతాల్లో కరోనా వైరస్ లక్షణాలు పొడసూపుతున్న వైనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పరుగులు పెట్టిస్తోంది. మెడికల్ ఎమర్జెన్సీని విధించకపోయినా ప్రభుత్వాలు మాత్రం యుద్ధ ప్రాతిపదికపై అవసరమైన చర్యలు తీసుకుంటూ శరవేగంగా స్పందిస్తున్నాయి. కానీ సోషల్ మీడియా వ్యాధిగ్రస్తులను ఏకాంత శిబిరాల్లో ఉంచి చికిత్స చేయిస్తున్న వారిని వెంటాడుతున్నాయి. ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా వ్యాపిస్తున్న ఈ కొత్త రకం అంటు వ్యాధికి కొత్త పేరు కూడా పెట్టారు.

ఇటలీ నుంచి తూర్పుఢిల్లీకి తిరిగివచ్చిన ఒక వ్యక్తిని కోవిడ్–19 వైరస్ సోకిందన్న అనుమానంతో వైద్య బృందం క్వారంటైన్ చేసింది. అతడికి వైరస్ నిజంగా సోకిందా లేదా అని ఇంకా నిర్ధారణ కూడా కాకముందే వాట్సాప్ గ్రూపుల్లో ఈ వార్త మెరుపులాగా పాకిపోయింది. పరీక్షలు చేయించుకుంటున్న వ్యక్తి పేరు, ఫొటోను పోస్ట్ చేయడం, షేర్ చేయడంతో ఈ ఉన్మాదం ఆగిపోలేదు. అతడి భార్య, ఇద్దరు చిన్నారి పిల్లల ఫొటోలు కూడా బయటపెట్టేశారు. పైగా ఆ కుటుంబం చిరునామా, అతడు పనిచేసే ఆఫీసు, పిల్లలు చదువుకుంటున్న స్కూల్ పేర్లను కూడా వాట్సాప్ గ్రూపుల్లో పెట్టిన ఉన్మాదులు తమ పైశాచికానందాన్ని సిగ్గులేకుండా ప్రదర్శించారు. కరోనా వైరస్ భారతదేశాన్ని తాకిందన్న వార్త వినగానే.. మనలోని వికార, వికృత మనస్తత్వాలన్నీ సోషల్ మీడియాలో ప్రదర్శితమవుతున్నాయి. మనం హీనమానవులమనే కాదు, మనది ఎంత అల్పప్రమాణాలతో కూడిన సమాజం అని కూడా ప్రపంచానికి చూపించుకుంటున్నాం. మొబైల్ ఫోన్ అనే అత్య

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
గురువారం ॥ 5-3-2020

చెట్టు నీడ

విలువ

ఒకసారి మహారాణా రణజీత్ సింహ దర్బారుకు ఒక సాధువు వచ్చాడు. ఆయనకు సకల మర్యాదలు చేసిన మహారాజు అతని ద్వారా ఎన్నో విలువైన మాటలు విన్నాడు. మహారాజు తన దర్పం ప్రదర్శిస్తూ తన వద్ద విలువైన ఎన్నో రత్నాలు, వజ్రాలు, వైఢూర్యాలు, ముత్యాలు ఉన్నాయని చెబుతూ, ధనాగారానికి తీసుకువెళ్లి చూపించాడు.

''ఈ రాళ్లవలన మీకెంత రాబడి వస్తోంది'' అని అడిగాడు సాధువు. రాళ్లు అంటున్నందుకు మహారాజు ఆశ్చర్యపడి, ''అదేంలేదు. వాటి రక్షణకే నాకెంతో ఖర్చవుతోంది'' అన్నాడు మహారాజు.

''అలాంటప్పుడు ఇవి విలువైనవి ఎలా అవుతాయి? నాతో వస్తే విలువైన రాయి చూపిస్తాను'' అన్నాడు సాధువు.

మహారాజు ఉత్సుకత ఆపుకోలేక ''నేనది తప్పక చూడాల్సిందే'' అంటూ సాధువును అనుసరించాడు.

దగ్గరలోని ఒక గ్రామంలో ఉన్న ఆశ్రమానికి మహారాజును తీసుకువెళ్లిన సాధువు ఆయనకు ఒక దృశ్యాన్ని చూపించాడు. అక్కడ ఒక అవ్వ తిరగలి రాయితో పిండి విసురుతోంది.

అది చూసి ''ఈ తిరగలి రాయి విలువైనదా?'' అని పగలబడి నవ్వాడు మహారాజు.

సాధువు ''మీ దగ్గరున్న రాళ్ల వలన రాబడి లేకపోగా రక్షణ భారం మోస్తున్నారు. ఈ తిరగలి రాయి మాత్రం ప్రతిరోజూ తిరుగుతూ అవ్వకు పిండిని అందించి జీవనాధారం కల్పిస్తోంది. వృథాగా పడి ఉన్న మీ రాళ్లకంటే బతుకుతెరువు చూపించిన ఈ రాయి విలువైనదే కదా '' అన్నాడు. మహారాజు మౌనంగా చూస్తూ ఉండిపోయాడు.

– ఉమామహేశ్

కూతుళ్లు

ఊరికి పేరు తెచ్చారు

ఊళ్లలో కాని, పట్టణాల్లో కాని మనం ఉంటున్న వీధి పేర్లు ఎప్పటినుంచో ఉన్నవే. పైగా కొన్నింటి వీధుల పేర్ల చరిత్ర మనకు ఎంత మాత్రమూ తెలియదు. అయితే ఇప్పుడు గుజరాత్ లోని కచ్ జిల్లాకు చెందిన కుక్మా గ్రామ పంచాయితీ వాళ్లు తమ పరిధిలోని వీధులకు ఓ ప్రత్యేకత తీసుకువస్తున్నారు. హిమాని మార్గ్, శివానీ మార్గ్, సోనాలి మార్గ్, రుచితా మార్గ్, భూమి మార్గ్, అశ్విని మార్గ్, గుల్జార్ మార్గ్, ఉర్వి మార్గ్, శిల్పా మార్గ్, కోమల్ మార్గ్, జియా మార్గ్, పాలక్ మార్గ్, కృపా మార్గ్, ఖుషి మార్గ్, హెన్సి మార్గ్, పూజా మార్గ్.. ఇలా తమ గ్రామాలకు చెందిన 16 మంది ప్రతిభావంతులైన కూతుళ్ల పేర్లను వీధులకు పెట్టబోతున్నారు. వీళ్లంతా చదువులో ప్రతిభ కనబరిచి, ఉద్యోగాలలో రాణిస్తూ ఇంటికి, ఊరికి పేరు తెచ్చినవారే. కుక్మా పంచాయతీ సర్పంచ్ కంకుబెన్ వాంకర్ 2018 సెప్టెంబరులో ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. ఈ పదహారు మంది అమ్మాయిల పేర్లు పెట్టడానికి ఇటీవలే పంచాయతీ సర్వసభ్య సమావేశంలో తీర్మానాన్నీ ఆమోదించారు. కుక్మా పంచాయితీ.. కచ్ జోన్ ప్రధాన కార్యాలయమైన భుజ్ తహసీల్ పరిధిలోకి వస్తుంది. కచ్ జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి గత నెలలో జారీ చేసిన సర్క్యులర్ వల్ల స్ఫూర్తివంతమైన ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే కుక్మా గ్రామ పంచాయితీ తీరు తెన్నులు తెలుసుకోవడానికి ఐదు జిల్లాల నుండి సర్పంచ్‌లు వచ్చారు. తమ ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలనే చేపట్టాలని, ఇది మహిళాభ్యున్నతికి తోడ్పడేలా ఉందని వారు కొనియాడారు.

ప్రతిభామూర్తులైన స్థానిక యువతులతో గ్రామ సర్పంచ్ కుంకుబెన్ (కుడి నుంచి రెండు), ఎడమవైపు యువతి తల్లి



'మీ అబ్బాయి టెన్త్ అట కదా'
'బాగా చదువుతున్నాడా?'
'పరీక్షలు బాగా రాసి మీ అమ్మా నాన్నలకు పేరు తేవాలోయ్'
'ఫస్ట్ ర్యాంక్ కొట్టాలి బాబు'
'మీ అమ్మా నాన్నల ఆశలన్నీ నీ మీదే'...
ఫైనల్ పరీక్షలనే సరికి పలకరింపులతోనే
పిల్లలకు సగం స్ట్రెస్ పెంచుతారు చుట్టుపక్కలవాళ్లు.
తల్లిదండ్రుల ఆరాటం సరేసరి.
పిల్లాడు పరీక్షకే వెళుతున్నది... యుద్ధానికి కాదు.
తమ శక్తి మేరకు, సామర్థ్యం మేరకు, సౌకర్యం మేరకు
పిల్లలు పరీక్షలు రాసేలా ఉత్సాహపరచాలి తప్ప బెంబేలెత్తించి కాదు.
పాల్గొనడానికి నిరాకరించే స్థాయిలో
వత్తిడి తేకుండా జాగ్రత్త పడమని చెప్పేదే నేటి కథనం.

ఫోటో: కె. సతీష్ కుమార్

రక్షిత్ టెన్త్ అ

రక్షిత్ సరిగ్గా చదవడం లేదు. పరీక్షలు గట్టిగా నెల రోజులు ఉన్నాయి. ముందు బాగానే ఉండేవాడు. రోజూ పుస్తకాలు తెరిచేవాడు. ఇప్పుడు చిత్రంగా మారిపోయాడు. స్కూల్‌లో సిలబస్ అయిపోయిందని ఒకరోజు వెళుతున్నాడు ఒకరోజు వెళ్లడం లేదు. లేట్‌గా నిద్ర లేస్తున్నాడు. పుస్తకం పట్టుకున్నా టీవీ చూస్తున్నాడు.

'చదువుకో నాన్నా.. అసలే టెన్త్ క్లాస్' అని తల్లి అంటే 'నాకు తెలుసులే' అని కసురుతున్నాడు.

ఒక్కగానొక్క కొడుకు. టెన్త్ మంచి మార్కులతో పాస్ అయితే మంచి కాలేజీలో చేర్పించడానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉన్నారు.

కాని రక్షిత్ వాలకం మాత్రం వేరేగా ఉంది. ఇప్పుడు ఏం చేయాలి?.

•••

రక్షిత్ చిన్నప్పటి నుంచి యావరేజ్ స్టూడెంట్. తల్లిదండ్రులకు ఒకే పిల్లాడు కాబట్టి సహజంగానే ఇష్టం, ప్రేమ ఎక్కువ. వాడు బాగా చదవాలని కోరిక కూడా ఉంది. మంచి స్కూల్లో చేర్పించారు. అడిగినవన్నీ ఇప్పించారు. బాగా చదవాలని పదే పదే చెప్పారు. కాని పరీక్షలు వచ్చేసరికి వాడు బాగా కంగారు పడుతుంటాడు.

'ఇప్పుడు తక్కువ మార్కులు వస్తే ఏం చేస్తారు?' అడుగుతాడు.

'ఏం చేస్తాముర్రా. ఈసారి బాగా రాయి అంటాము' అంటుంది తల్లి.

'మళ్లీ తక్కువొస్తే?'

'ఎందుకొస్తాయి?'

'వస్తే..?'

'రాకూడదు. మంచి మార్కులు రావాలి'

'అదిగో... నాకు తెలుసు నువ్వు ఇలాగే అంటావని'

మంచి మార్కుల కోసం ఎక్కువ చదువుతాడు నిజమే కాని మంచి మార్కుల ఆరాటంలో పాఠాలు అర్థం చేసుకోడు. అర్థం చేసుకొని గుర్తు పెట్టుకోడు. రుబ్బి రుబ్బి చదివి మర్చిపోతాడు. లేదా వొత్తిడి వల్ల అసలు సమయానికి రాయలేకపోతాడు. చివరకు అత్తెసరు మార్కులు వస్తాయి. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది... ఈ క్లాసులన్నీ ఇలాగే జరిగాయి. కాని ఇప్పుడు పది వచ్చింది.

•••

పదికి వచ్చినప్పటి నుంచి ఇరుగు పొరుగు వారు, బంధువుల హెచ్చరిక జెండాలు ఎగరడం ఎక్కువైంది.

'ఏమ్మా... మీ రక్షిత్ గాడిలో పడ్డాడా. ఏరా.. రక్షిత్ బాగా చదువుతున్నావా' అని ఒకరు... 'మా పిల్లవాడు చూడు ఎంతమంచి మార్కులు తెచ్చుకుంటున్నాడో... నువ్వూ వాడి తమ్ముడి వరసే కదరా.. నీకెందుకు రావు' అని ఒకరు 'ఈ సంవత్సరం మీరు ఎలా చేస్తారో ఏమిటో' అని వేరొకరు ఒకటే దాడి.

తల్లిదండ్రులు ఆ మాటలు విని తమ మాటలు పెంచారు.

'ఒరే.. ఇంకొకణ్ణి కంటే నిన్ను సరిగ్గా చూసుకోలేమని కనలేదు. నువ్వే మా ఆశవు. మన బంధువుల్లో అందరూ బాగా చదువుతున్నారు. నువ్వు తప్ప. టెన్త్ బాగా చదవాలి' అని.

ఇవన్నీ విని రక్షిత్ చదువుతున్నట్టే కనిపించాడు. కాని సడన్‌గా మారిపోయాడు. స్కూల్‌కు వెళ్లకపోవడం, చదవకపోవడం, టీవీ చూడటం... తల్లిదండ్రులకు ఏం చేయాలో అర్థం కాలేదు. సైకియాట్రిస్ట్ దగ్గరకు కౌన్సిలింగ్ కోసం తీసుకెళ్లారు

•••

'డాక్టర్.. ఇదీ పరిస్థితి. అసలు ఎగ్జామ్స్ రాయడానికి వెళతాడో లేడో అన్నంత భయంగా ఉంది' అంది తల్లి రక్షిత్‌ని సైకియాట్రిస్ట్ దగ్గరకు తీసుకొచ్చి.

సైకియాట్రిస్ట్ ఆమెను బయటకు పంపించి రక్షిత్‌తో మాట్లాడే ప్రయత్నం చేశాడు. కాని రక్షిత్ సహకరించలేదు.

'రక్షిత్.. చూడు.. నేను ఇక్కడ ఉన్నది నీ మనిషిగా. నీకు హెల్ప్ చేయడానికి ఉన్నాడు. మీ అమ్మా నాన్నల మాటలు విని నిన్ను తప్పు పట్టను. నీ మాటలు విని నీ బాధ అర్థం చేసుకుంటాను' అని ఊరడింపుగా అడిగేసరికి రక్షిత్ చాలా సేపు ఏడ్చాడు. తర్వాత చెప్పాడు...

'అంకుల్.. నాకు పరీక్షలంటే భయం లేదు కానీ మంచి మార్కులు రాకపోతే అమ్మా నాన్నలు బాధ పడతారని టెన్షన్ పడతాను. ఎంత చదివినా చదివింది మర్చిపోతానేమోనన్న టెన్షన్ ఉంటుంది. ఇప్పుడు అమ్మానాన్నలతో పాటు మా బంధువులకు, ఫ్రెండ్స్‌కు కూడా ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. నేను బాగా చదివినా సరిగ్గా రాయలేక ఫెయిల్ అయితే అందరూ మా అమ్మానాన్నలనే అంటారు... వాళ్లు నన్ను సరిగ్గా పెంచలేదని.

> ఏ స్టూడెంట్ అయినా మూడు `O` లను పట్టించుకోకూడదు. Othersలోని ఓ, Openions లోని ఓ, Outcomeలోని ఓ. నీ ఇరుగు పొరుగు వాళ్లని, వాళ్ల అభిప్రాయాలని పట్టించుకోకు. వాళ్లు నీకేం అన్నం పెట్టరు. ఫీజు కట్టరు.

అందుకని నేను అందరి ముందు సరిగ్గా చదవకుండా నా తప్పు వల్లే ఫెయిల్ అయ్యాను అనిపించుకుంటే నన్ను తిడతారు తప్ప వారిని ఏం అనరు కదా. అందుకని నేను చదవడం లేదు' అన్నాడు.

సైకియాట్రిస్ట్‌కు అంతా అర్థమైంది.

'రక్షిత్ ఏ స్టూడెంట్ అయినా మూడు `O` లను పట్టించుకోకూడదు. Othersలోని ఓ, Openions లోని ఓ, Outcomeలోని ఓ. నీ ఇరుగు పొరుగు వాళ్లని, వాళ్ల అభిప్రాయాలని పట్టించుకోకు. వాళ్లు నీకేం అన్నం పెట్టరు. ఫీజు కట్టరు. మీ అమ్మా నాన్నలు ఆశిస్తున్న అవుట్‌కమ్‌ని కూడా పట్టించుకోకు. అది నీ చేతుల్లో లేదు. నీ చేతుల్లో ఉన్నదల్లా నువ్వు ఎంత కష్టపడగలవో అంత కష్టపడటం. ఇక మర్చిపోవడం గురించి. ఏదో ధ్యాసలో తల ఒంచుకుని ఒక దారిలో వెళితే మళ్లీ ఆ దారిని గుర్తు పట్టగలవా? లేవు. అదే బాగా గమనిస్తూ ఒకటికి నాలుగు సార్లు ఆ దారిలో తిరిగితే ఎప్పటికీ మర్చిపోవు. శ్రద్ధ పెట్టి నీ పాఠాలు ఒకటికి నాలుగుసార్లు చదివితే ఎందుకు మర్చిపోతావు. మర్చిపోతావేమో అని మైండ్ భయపెడుతూ మరింత బాగా చదివిస్తుంటుంది. ఇది అందరికీ ఉండే భయమే. నువ్వు ఫర్‌ఫెక్ట్‌గా ఉన్నావు. పరీక్షలు బాగా రాయి. యావరేజ్ రిజల్ట్స్ వస్తాయా, టాప్ రిజల్ట్స్ వస్తాయా నీకెందుకు? మీ మనసులో నువ్వు గిల్ట్ ఫీలవకుండా కష్టపడటమే నీకు కావలసింది. మీ అమ్మా నాన్నలకు కూడా అది అర్థమయ్యేలా చెబుతాను' అన్నాడు సైకియాట్రిస్ట్.

రక్షిత్‌కి కొంచెం ధైర్యం వచ్చింది.

'నేను బాగా రాయగలనా?' అని అడిగాడు.

'కచ్చితంగా బాగా రాయగలవు. ఇంత వర్రీ అవుతున్నావంటే నీకు చాలా బాధ్యత ఉందని అర్థం. బాధ్యత ఉన్నవాడు ఎలా ఓడిపోతాడు చెప్పు' అన్నాడు సైకియాట్రిస్ట్.

ఆ తర్వాత తల్లిదండ్రులను పిలిపించి కూడా అదే చెప్పాడు.

'మీ అబ్బాయికి మీ బరువు సరిపోతుంది. ఇరుగుపొరుగువారి బరువు కూడా ఇవ్వకండి. మీ ఇంటి మొక్క ఎంత పెరగగలదో అంత పెరగగలదు. ఊరి చెట్లతో పోటీ పెట్టకండి. మీ మొక్కను సౌకర్యంగా సంరక్షించండి చాలు' అన్నాడు. పరీక్షలు మరో మూడు వారాల్లో ఉండగా జరిగిన ఈ కౌన్సెలింగ్ రక్షిత్‌కు లాభించింది.

అతడు పరీక్షలకు మనస్ఫూర్తిగా సిద్ధం అయ్యాడు.

– కథనం: సాక్షి ఫ్యామిలీ

ఇన్‌పుట్స్: డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, సైకియాట్రిస్ట్

జనన్య

నో డెలివర్రీ

**ఆడవాళ్లకు ఆనందాన్ని పంచడమే కాదు..
వాళ్ల కష్టాన్ని తుడిచేసే మనసూ మగవాళ్లకు రావాలి!
ఆ ప్రయత్నాన్నే చూపించాడు 'జనన్య' అనే
మ్యూజిక్ వీడియోలో .. డైరెక్టర్ అనిల్ ఆనంద్.
డెలివరీ తర్వాత తల్లులు అనుభవించే పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్
మీద మగవాళ్లకు అవగాహన కల్పించే మ్యూజిక్ వీడియో అది..
మహిళలను వినడానికి పురుషులు తలవంచారంటే ..
సమానత్వం దిశగా ఒక అడుగుపడ్డట్టే కదా!
ఈ కథనానికి సందర్భం.. మహిళా దినోత్సవం..**

'జనన్య' మ్యూజిక్ వీడియోలోని సన్నివేశం

ఆ ఇంట్లో శుభకార్యం. బాలసారె (బారసాల). ఇల్లంతా పూలతో అలంకరించారు. చుట్టాలు, ఆత్మీయులతో సందడిగా ఉంది. ఒక జంట లోపలికి వచ్చింది.. చేతుల్లో చంటిబిడ్డతో. భర్త ఉల్లాసంగా, సంతోషంగా ఉన్నాడు. కొత్తగా తండ్రైన గర్వం అతని మొహంలో తొణికిసలాడుతోంది. కాని బిడ్డను ఎత్తుకున్న ఆ తల్లే దిగులుగా.. విచారంగా.. ఇంకా చెప్పాలంటే బాధగా కనపడుతోంది. అందరూ నవ్వుతున్నారు కాని ఆమె మొహంలో నవ్వులేదు. తల్లి అయిన ఆనందమూ లేదు. ఆమె భావాలను అక్కడున్న వాళ్లెవరూ గమనించట్లేదు. ఆమె చేతుల్లోంచి బిడ్డను తీసుకున్నారు పెద్దవాళ్లు. వెంటనే ఆ తల్లి బాత్రూమ్‌లోకి వెళ్లి వెక్కివెక్కి ఏడుస్తోంది. ఎంతసేపటికీ భార్య రాకపోయేసరికి కంగారుగా బాత్రూమ్ దగ్గరకు వెళ్లి భార్యను పిలుస్తూ తలుపు కొట్టాడు. మొహం తుడుచుకుంటూ బయటకు వచ్చింది ఆమె. తన భార్య దుఃఖంతో ఉందని అర్థమైంది అతనికి. ఎందుకో మాత్రం అర్థంకాలేదు. అడిగాడు ఆమెను. ఇదీ అని చెప్పలేకపోయింది కాని బిడ్డ పుట్టినప్పటి నుంచి తనలో కలుగుతున్న భావాలను బయటపెట్టింది. అప్పుడు భార్యను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాడు భర్త.

తర్వాత..

వేడుక.. ఇల్లంతా పూలతో అలంకరించారు. చుట్టాలు, ఆత్మీయులతో సందడిగా ఉంది. ఆ తండ్రి ఉల్లాసంగా.. ఉన్నాడు. చేతుల్లో బిడ్డతో.. ఆనందంగా లోపలికి అడుగుపెట్టింది ఆ అమ్మ. బిడ్డను చూసి మురిసిపోతోంది. ప్రపంచంలోని సంతోషమంతా ఆ తల్లి మొహంలోనే తొణికిసలాడుతోంది.

ఈ సీన్‌తో ఆ వీడియో అయిపోతుంది. అవును ఇది ఒక మలయాళంలో తీసిన మ్యూజిక్ వీడియో. పేరు.. జనన్య. అంటే మలయాళ భాషలో 'భూమి' అని అర్థమట. ఈ వీడియోకు దర్శకత్వం వహించింది ఆనంద్ అనిల్ కుమార్ అనే మలయాళ దర్శకుడు. మలయాళంలో హిట్ అయిన డ్రైవింగ్ లైసెన్స్, అండర్‌వరల్డ్ అనే సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు.

'జనన్య' మ్యూజిక్ వీడియో టీమ్

జనన్య ఎందుకు?

అనిల్ ఆనంద్ భార్య సోనీ సునీల్.. తన స్నేహితురాలు అనుభవించిన పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ గురించి భర్తతో చెప్పింది చాలాసార్లు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కాకుండా సొంతంగా ఏదైనా మ్యూజిక్ వీడియో చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు సోనీ తన భర్త అనిల్‌కు సలహా ఇచ్చింది.. 'దేనిమీదో ఎందుకు? నా ఫ్రెండ్ ఎక్స్‌పీరియెన్స్‌నే పాటగా మలిచి.. సంగీతం సమకూర్చి.. వీడియో తీయండి. పైగా పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ మీద ముందు అవగాహన కావల్సింది పురుషులకే. అప్పుడే భార్యల మానసిక స్థితిని అర్థం చేసుకొని ఆ సమస్యనుంచి వాళ్లు బయటపడేలా సహాయం చేయగలరు' అని. భార్య సూచన నచ్చింది అనిల్ ఆనంద్‌కు. వెంటనే పని మొదలుపెట్టాడు. 'జనన్య'గా మ్యూజిక్ వీడియోను రూపొందించాడు. ఇప్పుడు అది యూట్యూబ్‌లో పెద్ద హిట్.

'పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్' అనేది నిజంగానే సీరియస్ ప్రాబ్లం. బిడ్డ పుట్టగానే తండ్రిగా గర్వపడతాం కాని.. భార్య మానసిక, శారీరక ఆరోగ్యాన్ని, ఆమె పరిస్థితిని పట్టించుకోం. అసలు ఆమె మానసికంగా కుంగిపోతుంది. అనే ఆలోచనే రాదు. అందుకే దీని గురించి ముందు ఎడ్యుకేట్ అవ్వాల్సింది మగవాళ్లమే. నా ఈ 'జనన్య' మ్యూజిక్ వీడియో ఆ సందేశాన్నే ఇస్తుంది' అంటాడు దర్శకుడు అనిల్ ఆనంద్.

కూతురు మార్చింది

యమ్మీమమ్మీ

వండడం వస్తే... వంటశాలను మించిన ప్రయోగశాల మరొకటి ఉండదు. ఫుడ్ బిజినెస్‌ను మించిన ఉపాధి మరెక్కడా ఉండదు. హర్యానాలోని కురుక్షేత్రలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ చేసి, ఆ తర్వాత గుజరాత్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ ఇన్ ఆనంద్' లో ఎంబీఏ చేసిన సౌమీ ఇదే విషయాన్ని నిరూపించింది. చదువు పూర్తయిన తర్వాత సౌమీ హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకుల్లో ఉద్యోగం చేసింది. ఐదేళ్ల కిందట బ్యాంకు ఉద్యోగాన్ని వదిలేసి పూర్తి స్థాయి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారింది. తనను ఎంటర్‌ప్రెన్యూర్ మార్చిన ఘనత కూతురికే దక్కుతుందని కూడా చెబుతోంది సౌమీ.

కూతురితో సౌమి

సౌమీకి ఉద్యోగం, ఇల్లు, పాపాయిని చూసుకోవడంలో రోజంతా సరిపోయేది. పాపాయికి చిరుతిండి కోసం మార్కెట్‌లో దొరికే జామ్‌ల మీదనే ఆధారపడక తప్పేది కాదు. ప్యాక్ చేసిన ఆహారంలో, అవి నిల్వ ఉండడం కోసం తయారీదారులు ప్రిజర్వేటివ్‌లు వాడతారు. ఆకర్షణీయంగా కనిపించడం కోసం ఫుడ్‌కలర్స్ కూడా వాడుతారు. అవన్నీ ప్రభుత్వ ఆహార నియంత్రణ విభాగాలు నిర్దేశించిన మోతాదులోనే ఉంటాయి. కానీ సౌమీ పాపాయి ఆ మేరకు కృత్రిమత్వాన్ని కూడా భరించలేకపోయేది. ఆ జామ్‌లను తింటే అలర్జీ వచ్చేసేది. పైగా పాపాయి జామ్‌లను ఇష్టంగా తినేది. ఇంట్లో జామ్ లేకపోతే మరొకటి ఏదైనా తింటుందని ఒక ప్రయత్నం చేసింది సౌమీ. జామ్ కోసం పాపాయి మంకుపట్టు పడుతోంది తప్ప మరొకటి తినడం లేదు. దాంతో సౌమీ తనే జామ్ తయారు చేసింది.

ఇల్లంతా జామ్ బాటిళ్లే!

జామ్ ఎక్కువ రోజులు నిల్వ ఉండడానికి కృత్రిమమైన ప్రిజర్వేటివ్‌లను, రంగులను కలపకుండా సహజమైన జామ్‌ను చేసింది సౌమీ. మొదటిసారి ఆమె చేసింది స్ట్రాబెర్రీ జామ్. ఆ ప్రయత్నం సక్సెస్ అయింది. పాపాయి ఇష్టంగా తింటోంది. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యంగా ఉంటోంది. దాంతో సౌమీ ఇంటర్నెట్‌లో రకరకాల పండ్లతో జామ్‌లను ఎలా చేయాలో నేర్చుకుంది. ఇంట్లో జామ్ బాటిళ్లు వరుసగా బారులు తీరాయి. ఇంటికి వచ్చిన వాళ్లకు గర్వంగా రుచి చూపించేది సౌమీ. రుచి చూసి ప్రశంసించిన వారికి ఒక్కో బాటిల్ ఇచ్చి పంపేది. ప్రతిసారీ ఫ్రీగా తీసుకోవడానికి మొహమాట పడిన స్నేహితులు, బంధువులు 'ఏదో ఒక ధర నిర్ణయించ'మని సౌమీ మీద ఒత్తిడి తెచ్చారు. ఇదంతా ఆరేళ్ల నాటి సంగతి. 2015లో బ్యాంకు ఉద్యోగాన్ని వదిలేసి సౌమీ సొంత స్టార్టప్ మొదలుపెట్టింది. తన ఉత్పత్తులకు 'యమ్మీయమ్' అనే పేరు పెట్టింది. జామ్‌లతోపాటు పచ్చళ్ల తయారీ కూడా మొదలు పెట్టింది. ఇప్పుడామె 'స్మాల్ బిజినెస్, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్'గా విజయవంతమైన పారిశ్రామిక వేత్తల జాబితాలోకి చేరింది.

జామ్‌తో పాటు పచ్చళ్లూ

''రెడీ మేడ్ ఫుడ్‌తో నా పాపాయికి అలర్జీ వస్తున్న కారణంగా నేనీ ప్రయత్నాన్ని మొదలు పెట్టాను. జామ్ తయారీని పరిశ్రమగా మలుచుకున్నప్పటికీ నాలో తల్లి అలాగే ఉంటుంది. పిల్లల సున్నితమైన కడుపుకు ఇబ్బంది కలిగించే ఏ పదార్థాలనూ దగ్గరకు కూడా చేరనివ్వను. జామ్ తయారీలో ప్రధానమైన పని పండ్లను శుభ్రం చేయడం, తరగడమే. రాత్రంతా చక్కెరలో నానపెట్టిన తర్వాత మరుసటి రోజు ఆ పండ్లను అరగంట నుంచి ముప్పావు గంట సేపు ఉడికించాలి. ఇలా చేస్తే ఇక వాటిని నిల్వ చేయడం కోసం కృత్రిమ ప్రిజర్వేటివ్‌ల మీద ఆధారపడాల్సిన అవసరమే ఉండదు'' అని తన విజయరహస్యాన్ని తెలియచేసింది సౌమీ. ''యమ్మీమమ్ జామ్, పచ్చళ్ల పరిశ్రమలో నా ప్రయత్నం సక్సెస్‌బాట పట్టిన తర్వాత నా భర్త గోపాల్ కూడా తన ఉద్యోగాన్ని వదిలేసి మార్కెటింగ్ పనులు చూసుకుంటున్నారు. సాధారణ ఉద్యోగులుగా ఉన్న మమ్మల్ని వ్యాపారవేత్తలుగా మార్చేసింది మా అమ్మాయి'' అంటూ నవ్వుతోంది సౌమీ.

– మంజీర

epaper.sakshi.com

ప్రభాస్

లవ్ ఇన్ యూరప్

యూరప్ చుట్టేయడానికి రెడీ అయ్యారు ప్రభాస్. తనతో పాటు పూజా హెగ్డే కూడా తోడయ్యారని సమాచారం. రాధాకృష్ణకుమార్ దర్శకత్వంలో ప్రభాస్, పూజా హెగ్డే జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'ఓ డియర్' (వర్కింగ్ టైటిల్). యువీ క్రియేషన్స్, గోపీకృష్ణా మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇందులో ప్రభాస్ తల్లి పాత్రలో 'మైనే ప్యార్ కియా' నటి భాగ్యశ్రీ నటిస్తున్నారు. 1970 బ్యాక్‌డ్రాప్‌లో ఇటలీలో జరిగే ప్రేమకథగా ఈ చిత్రకథ ఉండబోతోందట. ప్రస్తుతం యూరప్‌లో ఓ షెడ్యూల్ ప్లాన్ చేసింది చిత్రబృందం. ఈ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలు, పాటలు చిత్రీకరించనున్నారు. ఈ ఏడాది దసరాకి ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు.

మనోజ్

లుక్ అదిరింది

మూడేళ్ల విరామం తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై తన ఎనర్జీని చూపించడానికి రెడీ అయ్యారు మంచు మనోజ్. కమ్‌బ్యాక్ సినిమాగా 'అహం బ్రహ్మాస్మి' అనే ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను ఎంచుకున్నారాయన. శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని మంచు మనోజ్, నిర్మలా దేవి నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్ కథానాయికగా కనిపిస్తారని సమాచారం. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఫస్ట్ లుక్ అందరి దృష్టినీ ఆకర్షించేలా ఉంది. సినిమా ఎలా ఉండబోతోందో అనే ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. రేపు ఈ సినిమా ముహూర్తం జరగనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు.


బ్రహ్మాజీ

మా అబ్బాయి వస్తానంటే యస్ అన్నాను

''**త**ల్లిదండ్రులు ఏ రంగంలో ఉంటే తమ పిల్లల్ని కూడా ఆ రంగంలో పైకి తీసుకురావాలనుకుంటారు.. నేను కూడా అలాగే అనుకున్నాను. మా అబ్బాయి సంజయ్ సినిమాల్లోకి వస్తానని చెప్పినప్పుడు 'ప్రయత్నించు.. వర్కౌట్ అయితే ఉండు.. లేకపోతే నీకు నచ్చింది చేసుకో' అన్నాను. ఒక తండ్రిగా ఎంత సహకారం అందించాలో అంత చేశా. తనని సోలో హీరోగా పరిచయం చేయొచ్చు. కానీ, ఒక మంచి పాత్ర ద్వారానే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వాలని 'ఓ పిట్టకథ' సినిమా చేశాడు'' అన్నారు నటుడు బ్రహ్మాజీ. విశ్వంత్ దుద్దంపూడి, సంజయ్, నిత్యా శెట్టి, బ్రహ్మాజీ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'ఓ పిట్టకథ'. చెందు ముద్దు దర్శకత్వంలో వి. ఆనంద ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 6న విడుదలవుతోంది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ– ''ఓ పిట్టకథ'లో అమలాపురంలో ఉండే ఒక ఇన్వెస్టిగేట్ ఆఫీసర్ పాత్రలో నటించాను. నా పాత్ర సీరియస్‌గా ఉంటుంది. ఒక అమ్మాయి అదృశ్యం అవుతుంది.. ఎలా అదృశ్యం అయింది? అనే కోణంలో నా పాత్ర సాగుతుంది. ఈ సినిమాలో మంచి స్క్రీన్‌ప్లే ఉంది. తెలుగులో ఇంతవరకూ ఇలాంటి స్క్రీన్‌ప్లే రాలేదు. థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉంటాయి. నేను యంగ్‌గా కనిపించడానికి ప్రత్యేక కారణాలేవీ లేవు.. జీన్స్ ప్రభావం అంతే. ఇండస్ట్రీలో అందరి హీరోలతో మంచి బంధాల్ని కొనసాగిస్తున్నాను. హీరోలందరూ ఫ్రెండ్సే. కలిసి పార్టీలు చేసుకుంటాం.. అందరూ ఫ్యామిలీ ఫ్రెండ్స్‌లా ఉంటారు. 'ఓ పిట్టకథ' సినిమాని దర్శకులు కృష్ణవంశీ, అనిల్ రావిపూడి, మేర్లపాక గాంధీ, హను రాఘవపూడి.. వంటి వారు చూశారు.. వాళ్లకి బాగా నచ్చింది.. ప్రేక్షకులకు కూడా నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు.

దీపికా పదుకోన్

ప్యారిస్క ఎందుకని?

ఈ వారం ప్యారిస్‌లో జరుగుతున్న ఫ్యాషన్ వీక్‌లో అతిథిగా దీపికా పదుకోన్ పాల్గొనాల్సింది. ఆ ఈవెంట్ నిర్వహించే సంస్థ దీపికను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించింది. అయితే ప్యారిస్ వెళ్లే ప్లాన్‌ని క్యాన్సిల్ చేసుకున్నారట దీపిక. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ హడలెత్తిస్తున్న సంగతి తెలిసిందే. ప్యారిస్‌లోనూ కరోనా వైరస్ వ్యాప్తి చెందుతోంది. దాంతో ప్యారిస్క ఎందుకని తన ట్రిప్‌ని క్యాన్సిల్ చేసుకున్నారట దీపిక.

పలాస నాకు చాలా ప్రత్యేకం

''**ఇం**ద్రుడు చంద్రుడు' సినిమాలో కమల్‌హాసన్‌గారి పాత్రకు దగ్గరగా ఉండే పాత్రని 'పలాస 1978' చిత్రంలో చేశా. కచ్చితంగా వైవిధ్యంగా ఉంటుంది. ఒక నటుడిగా, సంగీత దర్శకుడిగా ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఇందులో సంగీతం కోసం సహజమైన వాయిద్యాలు వాడాం'' అన్నారు రఘు కుంచె. రక్షిత్, నక్షత్ర జంటగా కరుణకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పలాస 1978'. తమ్మారెడ్డి భరద్వాజ సమర్పణలో ధ్యాన్ అట్లూరి నిర్మించిన ఈ చిత్రం సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా రేపు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ చిత్రంలో విలన్‌గా నటించడంతో పాటు సంగీతం అందించిన రఘు కుంచె మాట్లాడుతూ– ''నేను గతంలో కొన్ని సినిమాల్లో నటించినప్పటికీ 'పలాస' నాకు చాలా ప్రత్యేకం. ఈ సినిమాలో మైండ్ గేమ్ ఆడే విలన్ పాత్రలో మేకప్ లేకుండా సహజంగా నటించాను. ఈ చిత్రం చాలా సహజంగా ఉంటుంది. స్క్రీన్‌ప్లే ఫ్రెష్‌గా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో రీ రికార్డింగ్ అవసరం లేకుండా పోయింది. సంగీత దర్శకుడిగా, నటుడిగా 'పలాస 1978' నా కెరీర్‌లో బెస్ట్‌గా నిలుస్తుంది. ఈ సినిమాతో ఐదుగురు కొత్త గాయకుల్ని పరిచయం చేస్తున్నాం. జానపద కళ ఉన్న సినిమా కావడంతో ఫ్రెష్‌నెస్ కోసం కొత్తవారిని తీసుకున్నాం. ఉత్తరాంధ్ర జానపద సాహిత్యంతో కూడిన పాటలకు మంచి స్పందన వచ్చింది. నాకు మొదటి నుండి ఫోక్ సాంగ్స్ అంటే ఇష్టం. ఒక చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నాకు ఫోక్ సాంగ్స్ పాడటం అలవాటు.. అలా గాయకుణ్ణి అయ్యాను. నేను మ్యూజిక్ డైరెక్టర్‌గా చేసిన సినిమాల్లో ఫోక్ సాంగ్స్ బాగా పాపులర్ అయ్యాయి. 'పలాస' ప్రివ్యూ చూసిన తర్వాత కొందరు దర్శక–నిర్మాతలు ఫోన్ చేసి, మంచి పాత్రలున్నాయి చేయమని అడిగారు. ఆ వివరాలు త్వరలోనే చెబుతా'' అన్నారు.


రఘు కుంచె

కీర్తీ సురేశ్

కీర్తీ సురేష్ మలయాళ మూలాలు ఉన్న అమ్మాయి. అయితే ఇప్పటివరకూ సినిమాల్లో అసలు సిసలు కేరళ కుట్టిలా కనిపించే అవకాశం ఆమెకు రాలేదు. మలయాళ చిత్రం 'మరక్కార్: అరబకడలింటె సింహం'లో ఆ అవకాశం వచ్చింది. ఇక్కడ కనిపిస్తున్న కీర్తి లుక్ ఆ సినిమాలోనిదే. మోహన్‌లాల్ టైటిల్ రోల్ చేసిన ఈ సినిమా ఈ నెల 26న విడుదల కానుంది.

హీరోయిన్లే హీరోలు

''**చీ**రాలలో బీ టెక్ చదువుకొని సినిమా మీద ఉన్న పిచ్చితో హైదరాబాద్ వచ్చాను. కొంతకాలం మీడియాలో పని చేసిన తర్వాత 'అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి' సినిమాకు దర్శకత్వం చేసే అవకాశం వచ్చింది'' అన్నారు బాలు అడుసుమల్లి. ధన్యా బాలకృష్ణ, త్రిధా చౌదరి, సిద్ధీ ఇద్నాని, కోమలీ ప్రసాద్ ముఖ్య తారలు. బ్లాక్ అండ్ వైట్ పిక్చర్స్, పూరీ పిక్చర్స్ పతాకంపై బాలు అడుసుమల్లి దర్శకత్వంలో హిమబిందు వెలగపూడి, వేగి శ్రీనివాస్ నిర్మించిన 'అనుకున్నది ఒక్కటి...' రేపు విడుదల కానుంది. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ– ''క్రైమ్ థ్రిల్లర్ విత్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించాం. నలుగురు హీరోలు గోవా వెళ్లి ఎంజాయ్ చేసే సినిమాలు చాలా వచ్చాయి. నాకు హీరోలతో సినిమా చేయలని ఉన్నా, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అవకాశం రావటం చాలా కష్టం. అందుకే నా కథకు అమ్మాయిలే హీరోలు అనుకొని సినిమా తీయటానికి రెడీ అయ్యాను. కథ విషయానికొస్తే నలుగురు అమ్మాయిలు మందుకొట్టి మగాళ్ల గురించి ఏం మాట్లాడుకుంటారు? ఓ ఫ్రెండ్ డెస్టినేషన్ వెడ్డింగ్‌కు గోవా వెళ్లిన నలుగురమ్మాయిలు అనుకోకుండా ఓ హత్య చేసి హైదరాబాద్‌కి వస్తారు. వచ్చాక ఎవరి పనులు వారు చేసుకుంటుంటారు. ఆ టైమ్‌లో విలన్ బ్లాక్‌మెయిల్ చేస్తాడు. ఆ బ్లాక్‌మెయిల్ నుండి తప్పించుకోవటానికి మళ్లీ గోవా వెళ్తారు. అలా వెళ్లిన వాళ్ల పరిస్థితి ఏంటి? అనేది మా సినిమా కథ. ఇది నిజంగా జరిగిన కథ. నా ఫ్రెండ్స్‌కే ఇలా జరిగింది. వాళ్లు చెప్పిన కథను దృష్టిలో పెట్టుకొని ఈ కథను సినిమాగా ఎందుకు తీయకూడదని తీశాను. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు.

బాలు

థియేటర్‌లో చూడాల్సిన సినిమా ఇది

- దుల్కర్

దుల్కర్ సల్మాన్, రీతూవర్మ, రక్షణ్, నిరంజని అహతియాన్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'కనులు కనులను దోచాయంటే'. తమిళంలో 'కన్నుమ్ కన్నుమ్ కొళ్లయడిత్తా'గా విడుదలైంది. వయాకామ్ 18 స్టూడియోస్, ఆంటో జోసఫ్ ఫిలిమ్ కంపెనీ నిర్మించిన ఈ చిత్రంతో దేశింగ్ పెరియస్వామి దర్శకునిగా పరిచయమయ్యారు. తెలుగులో కేఎఫ్‌సి ఎంటర్‌టైన్‌మెంట్ కమలాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డితో కలిసి డా. రవికిరణ్ విడుదల చేశారు. దర్శకుడు గౌతమ్ వాసుదేవమీనన్ కీలక పాత్రలో నటించిన ఈ చిత్రం గత శుక్రవారం విడుదలైంది. బుధవారం ఈ చిత్రం సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించింది చిత్రబృందం. ఈ సందర్భంగా దుల్కర్ మాట్లాడుతూ– ''నేను నటించిన 25 సినిమా ఇది. తమిళంలో, తెలుగులో ఒకేసారి విడుదలైంది. చూసినవాళ్లందరికీ సినిమా నచ్చింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్ (డిజిటల్)లో చూసే సినిమా కాదిది. థియేటర్‌లో చూడాల్సిన చిత్రం. నన్ను బాగా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు'' అన్నారు. డా. రవికిరణ్ మాట్లాడుతూ– ''ఈ సినిమా చూసి కంటెంట్ నచ్చటంతో కేఎఫ్‌సి వాళ్లతో కలిసి తెలుగులో విడుదల చేశాను. ప్రేక్షకుల ఆదరణతో కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపించింది'' అన్నారు. రీతూవర్మ మాట్లాడుతూ– ''చాలా రోజుల తర్వాత మంచి సినిమాతో మీ ముందున్నాను. ఈ సినిమాకి దర్శకుడు, కెమెరామెన్ రియల్ హీరోలు'' అన్నారు. అనీష్ కురువిల్లా, రక్షణ్, నిరంజని, కె.యం భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ్, దుల్కర్ సల్మాన్, రీతూ వర్మ, నిరంజని

మహిళలూ... మీ కోసం ఈ పేజీ

ఏదైనా ఓ కుటుంబంలో యజమానికి జబ్బు చేస్తే, ఆ ఒక్కడే కాస్త ఇబ్బంది పడతాడేమో గానీ... ఇంటి యజమానురాలికి ఏమైనా అయితే మాత్రం కుటుంబం కుటుంబమంతా ఇక్కట్లు అనుభవిస్తుంది. అంటే... మన ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే మన కుటుంబమంతా హాయిగా, హ్యాపీగా ఉంటుంది. అందుకే మహిళల ఆరోగ్యం కోసం కృషి చేయాల్సిన బాధ్యత కుటుంబసభ్యులందరిదీ. ఈ నెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, వారి ఆరోగ్యం కోసం... 'సాక్షి' అందిస్తున్న కొన్ని ఆరోగ్య కథనాలివి.

గుండె పదిలం

పురుషుల్లో లేని ఒక స్వాభావిక రక్షణ కవచం ఒక వయసు వచ్చేవరకు మహిళలకు ఉంటుంది. ఇందుకు కారణం వారిలో స్రవించే ఈస్ట్రోజెన్. దీనివల్ల వారి గుండెకూ, రక్తనాళాలకూ రక్షణ చేకూరుతుంది. అందుకే రుతుక్రమం ఆగిపోయినవారితో పోలిస్తే... రుతుక్రమం అయ్యే మహిళలకు గుండెజబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ. కానీ యాభై-అరవైలలో ఈ అవకాశాలు ఇద్దరిలోనూ సమానమవుతాయి. అయితే అరవైఏళ్లు దాటాక మాత్రం గుండెజబ్బులు వచ్చే అవకాశాలు మహిళల్లోనే ఎక్కువ. ఇక మహిళల విషయంలో ముందస్తు లక్షణాలు కనిపించినా, వాటిని అంతగా పట్టించుకోకుండా, వ్యాధి ముదిరాక మాత్రమే వస్తుంటారు. అప్పటికే గుండెకండరం బాగా దెబ్బతినడం వల్ల వారిలో కలిగే నష్టం ఎక్కువ.

లక్షణాలు కాస్తంత భిన్నంగా...

గుండెజబ్బుల విషయంలో అందరికీ తెలిసిన (క్లాసికల్) లక్షణం ఛాతీలో నొప్పి మాత్రమే. గుండెపోటు వచ్చినప్పుడు గుండెపై ఒత్తినట్లుగా విపరీతమైన నొప్పి వచ్చి అది మెడ లేదా భుజం లేదా మెడవైపునకు పాకుతున్నట్లుగా వెళ్తుంది. విపరీతంగా చెమటలు పడతాయి. ఊపిరితీసుకోవడమూ కష్టమవుతుంది. ఈ లక్షణాలన్నీ పురుషుల్లో చాలా సాధారణం. మహిళల్లోనూ ఇవే లక్షణాలు కనిపిస్తాయి. అయితే 50 శాతం మంది మహిళల్లో మాత్రం ఇవి కాస్త వేరుగా ఉండే అవకాశం కూడా ఉంది. అంటే... చాలా నీరసంగా ఉండటం (ఫెటీగ్), ఊపిరి అందకపోవడం, తిన్న ఆహారం జీర్ణం కానట్లుగా అనిపించడం, పొట్ట పైభాగంలో ఇబ్బంది, దవడలో నొప్పి, గొంతులో నొప్పి, భుజంలో నొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు.

మహిళల్లో రిస్క్ ఫ్యాక్టర్స్ ఇవే...

● వయసు (మహిళల్లో వయసు పెరుగుతున్న కొద్దీ గుండెజబ్బులు వచ్చే అవకాశాలూ పెరుగుతాయి) ● కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా గుండెజబ్బులున్న చరిత్ర (ఫ్యామిలీ హిస్టరీ) ఉంటే ఆ కుటుంబంలోని మహిళల్లో గుండెజబ్బులు వచ్చే అవకాశాలూ ఎక్కువవుతాయి ● రక్తపోటు ● డయాబెటిస్ ● రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం ● పొగాకు ఉత్పాదనలు / పొగతాగే అలవాటు ● ఊబకాయం ● శారీరక శ్రమ/వ్యాయామం అంతగా లేకపోవడం ● ఒత్తిడి (భావోద్వేగపరమైన ఒత్తిళ్లు మహిళల్లో ఎక్కువ. గుండెజబ్బులు/గుండెపోటు వచ్చేందుకు అవి దోహదం చేస్తుంటాయి). ●మహిళల్లో ఎక్కువగా వచ్చే ఆర్థరైటిస్, ఎస్ఎల్ఈ వంటివి కూడా గుండెజబ్బులకు కారణమవుతాయి.

మెనోపాజ్ తర్వాత: మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ తగ్గడం కారణంగా గుండెజబ్బులకు అవకాశాలు పెరుగుతాయని చెప్పుకున్నాం కదా... అంతేకాదు... రుతుక్రమం ఆగిన తర్వాత రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి కొవ్వు పదార్థాల పెరుగుదల, మంచి కొలెస్ట్రాల్ పాళ్లు తగ్గడం కూడా గుండెజబ్బుల రిస్క్‌ను మరింత పెంచుతాయి. మహిళల్లో రుతుక్రమం ఆగిపోయాక రక్తపోటు పెరగడానికి అవకాశాలు ఎక్కువ. అది కూడా గుండెజబ్బులకు దారితీయవచ్చు. అందుకే రుతుక్రమం ఆగిన మహిళలు తరచూ గుండెజబ్బుల విషయంలో పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్త పడాలి. (కొందరు మహిళల్లో రుతుక్రమం ఆగాక కనిపించే లక్షణాలను తగ్గించడానికి బయట నుంచి ఈస్ట్రోజెన్ హార్మోన్లు ఇస్తుంటారు. దీన్నే హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీగా పేర్కొంటారు. కానీ ఇలా పైనుంచి ఇచ్చే ఈస్ట్రోజెన్ వల్ల మాత్రం... ముందుగా వారిలో సహజంగానే ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజెన్ వల్ల దొరకే రక్షణ మాత్రం దొరకదు).

నివారణ: ● మనదేశంలో మహిళలు వ్యాయామం చేయడం చాలా తక్కువ. రోజూ కనీసం 30 నిమిషాల చొప్పున వారంలో కనీసం 5 రోజులపాటు నడక, మెల్లగా జాగింగ్ చేయడం వంటి వ్యాయామాలతో మహిళల గుండెజబ్బులను సహజంగానే నివారించవచ్చు ● ఆహారంలో ఉప్పు తగ్గించడం, ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగా తీసుకోవాలి ● వంటల్లో నూనెలు తక్కువగా వాడాలి ● అధిక రక్తపోటు (హైబీపీ), డయాబెటిస్ ఉండటం, రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వంటివి ఉన్నవారు తమ రుగ్మతలకు తగిన చికిత్స తీసుకుంటూ ఉండాలి. పైన పేర్కొన్న కండిషన్ ఉన్నవారు తమకు గుండెజబ్బు లేకపోయినా ఉన్నట్లుగానే భావించి జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తలు: ● మహిళల్లో రుతుక్రమం ఆగాక లక్షణాలు కనిపించకపోయినా వైద్యపరీక్షలు చేయించుకుంటే ఒకవేళ గుండెజబ్బు లక్షణాలను పసిగడితే గుండెపోటును నివారించే అవకాశముంది ● రిస్క్ ఫ్యాక్టర్లలో నివారించగలిగే అవకాశం ఉన్నవి అంటే... కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవడం, అధిక రక్తపోటు, డయాబెటిస్‌ను నియంత్రించుకోవడం వంటి జాగ్రత్తలతో గుండెపోటును నివారించవచ్చు. ప్రతి మూడు నెలలకొకసారి డాక్టర్‌ను సంప్రదిస్తూ ఉండటం మేలు చేస్తుంది.

డాక్టర్ దీప్తి, గుండె వైద్య నిపుణులు, కేర్ హాస్పిటల్స్, నాంపల్లి, హైదరాబాద్

ఎముకలు, కీళ్లు జాగ్రత్త

ఎముకలు మన శరీర నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి విధులు చాలా వైవిధ్యంగా ఉండి, ఎన్నో రకాల పనులు చేయడానికి ఉపయోగపడుతుంటాయి. ఉదాహరణకు కండరాలను బలోపేతం చేయడానికీ, అవయవాలను రక్షించడానికి కూడా ఇవి ఉపయోగపడతాయి. మన ఎముకల సాంద్రత నిరంతరం మారుతూ ఉంటుంది. తరచూ కొత్త ఎముక తయారవుతూ, పాత ఎముక భాగాలు విచ్ఛిన్నమవుతూ ఉంటాయి. పుట్టినప్పటి నుంచి పదేళ్ల వయసు వచ్చే వరకు మన ఎముకల బలానికి క్యాల్షియమ్, విటమిన్-డి ఎంతో అవసరం. పది నుంచి ఇరవై ఏళ్ల వయసు మధ్యలో మన శరీరంలోని సగానికిపైగా క్యాల్షియమ్ ఎప్పటికీ నిల్వ ఉండేలా మన ఎముకలలోకి చేరుతుంది. ఆ క్యాల్షియమ్ వల్ల వచ్చి చేరిన సాంద్రత ఎముకల్లో మరో పదేళ్లపాటు కొనసాగుతూ ఉంటుంది. ఆ తర్వాత అంటే... 30 ఏళ్లు పైబడిన నాటి నుంచి ఎముక సాంద్రత క్రమంగా తగ్గుతూ పోతుంది. ఇది చాలా నెమ్మదిగా జరిగే ప్రక్రియ.

మెనోపాజ్ తర్వాత మరింతగా తగ్గే ఎముక సాంద్రత...

ఇక ఇలా ఎముక సాంద్రత తగ్గే ప్రక్రియ మహిళల్లో మెనోపాజ్ తర్వాత మరింత వేగం పుంజుకుంటుంది. మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ స్రావం తగ్గడం వల్ల ఈ పరిణామం చోటు చేసుకుంటుంది. దాంతో ఎముక దృఢత్వం తగ్గిపోతుంది. అందుకే ఎముకలు చాలా పెళుసుగా (బ్రిటిల్‌గా) మారి, తేలిగ్గా పగుళ్లు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఇలా జరగడాన్ని బోలుఎముకల వ్యాధి లేదా ఆస్టియోపోరోసిస్ అంటారు. వయసు పెరగడం వల్ల మాత్రమే గాక... ఈ వ్యాధికి మరికొన్ని అంశాలూ దోహదం చేస్తాయి. ఉదాహరణకు పొగతాగడం, మద్యం తీసుకోవడం కూడా ఆస్టియోపోరోసిస్ ముప్పును పెంచుతుంది. అయితే ఈ తరహా అలవాట్లు మనదేశంలోని మహిళల్లో చాలావరకు తక్కువగా ఉండటం ఒక సానుకూల అంశం. ఇక లూపస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి ఆటోఇమ్యూన్ జబ్బులు కారణంగా కూడా ఎముకలు పెళుసుబారి, తేలిగ్గా విరిగే అవకాశం ఉంది. అందుకే మహిళలు అలాంటి పరిస్థితులను రాకుండా ముందునుంచే జాగ్రత్తపడుతూ ఉండాలి.

ఎముకల ఆరోగ్యం కోసం...

● చిన్న వయసు నుంచే మంచి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అనుసరించాలి ● క్యాల్షియమ్, విటమిన్-డి పుష్కలంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఆకుపచ్చని ఆకుకూరలు, పాలు, మాంసాహారాల్లో ఇవి ఎక్కువ ● పొగతాగడం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. పొగాకును ఏ రూపంలోనూ తీసుకోకూడదు ● తగినంత శారీరక శ్రమ చేయాలి. క్రమంతప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఎముకలు, కండరాలు బలంగా, పటిష్టంగా ఉంటాయి ● వైద్యుల సలహా లేకుండా ఏ మందులూ వాడకూడదు. మరీ ముఖ్యంగా స్టెరాయిడ్స్, కడుపు ఉబ్బరం, గ్యాస్‌కు వాడే మందుల్ని విచ్చలవిడిగా వాడకూడదు. మహిళల ఆరోగ్యం ఎప్పుడూ ముఖ్యమైనదే. ఆరోగ్యం కాపాడుకోవడం అన్నది మనం అనుకునేదానికంటే చాలా సులువే. ఆరోగ్యకరమైన జీవన శైలి, వ్యాయామంతో దాన్ని కాపాడుకోవచ్చు. దీని ద్వారా కేవలం ఎముకల ఆరోగ్యమే కాదు... ఇతర సాధారణ / ప్రమాదకరమైన జబ్బులూ నివారితమవుతాయి.

డాక్టర్ విజయ ప్రసన్న పరిమి, కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, సిటీ న్యూరో సెంటర్, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్.

యూరినరీ ఇన్ఫెక్షన్స్

మహిళల దేహనిర్మాణ పరమైన (అనటామికల్) ప్రత్యేకతల కారణంగా మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్లు మహిళల్లోనే ఎక్కువ. పురుషులతో పోలిస్తే మహిళల్లో మూత్రనాళం చిన్నగా ఉంటుంది. అంతేకాదు... అది వారి జననేంద్రియాలకు దగ్గరగా ఉండటం వల్ల పురుషుల కంటే స్త్రీలలో ఈ తరహా ఇన్ఫెక్షన్స్ ఎక్కువ. మహిళల్లో వచ్చే మూత్రసంబంధ సమస్యల్లో... యూరనరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, చిన్న చిన్న కారణాలతో అంటే దగ్గినప్పుడు, నవ్వినప్పుడు తమ ప్రమేయం లేకుండానే మూత్రం కారిపోతూ ఉండటం (యూరినరీ ఇన్‌కాంటినెన్స్), మూత్ర విసర్జన సమయంలో మంట, తరచూ మూత్రవిసర్జనకు వెళ్లాల్సిరావడం వంటి సమస్యలు ఎక్కువ. ఇన్ఫెక్షన్ మరీ ఎక్కువైతే మూత్రంలో రక్తం కూడా కనిపించే అవకాశం ఉంటుంది.

మహిళల్లో కనిపించే యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ ఇవీ

● కొత్తగా పెళ్లయిన మహిళల్లో హనీమూన్ సిస్టయిటిస్ అనే సమస్యతో మాటిమాటికీ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడం, మూత్రంలో ఇన్ఫెక్షన్స్ కనిపించడం చాలా సాధారణం ● మధ్యవయసు మహిళల్లో (పోస్ట్ మెనోపాజల్ ఉమన్‌లో) కూడా మూత్రంలో ఇన్ఫెక్షన్స్ చాలా సాధారణంగా కనిపిస్తాయి. నెలసరి ఆగిపోయాక వచ్చే హార్మోన్ల లోపమే ఇందుకు కారణం. ఈస్ట్రోజెన్ అనే హార్మోన్ లోపం వల్ల మూత్రనాళంలోని ఇంటర్నల్ లైనింగ్ (లోపలి పొర) సన్నబడే అవకాశం ఉంది. ఫలితంగా బ్యాక్టీరియా పేరుకుపోవడం ఎక్కువైపోయి... ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

అనేక రకాల ఇన్ఫెక్షన్స్‌లో కొన్ని...

మూత్రంలో వచ్చే ఇన్ఫెక్షన్స్ రకరకాలుగా రావచ్చు. మూత్రనాళంలో వచ్చే ఇన్ఫెక్షన్స్‌ను యురెథ్రైటిస్ అని అంటారు. మూత్రాశయంలోని ఇన్ఫెక్షన్స్‌ను సిస్టయిటిస్ అంటారు. మూత్రపిండాల్లో వచ్చే ఇన్ఫెక్షన్స్‌ను పైలోనెఫ్రైటిస్ అంటారు ● మొదటిసారి మూత్రంలో ఇన్ఫెక్షన్ రావడాన్ని ప్రైమరీ ఇన్ఫెక్షన్ అనీ, మళ్లీమళ్లీ రావడాన్ని పర్సిస్టెంట్ బ్యాక్టీరియోరియా లేదా రికరెంట్ యూరినరీ ఇన్ఫెక్షన్స్ అని అంటారు. మొదటిసారి వచ్చే ఇన్ఫెక్షన్స్ కోసం ప్రత్యేకమైన పరీక్షలేమీ అవసరం లేదు. కానీ మళ్లీ మళ్లీ వస్తుంటే మాత్రం... ఏ కారణం వల్ల అలా తరచూ జరుగుతోందన్న సంగతి తెలుసుకోవాలి ● మూత్రవిసర్జక వ్యవస్థలో పుట్టుకతో వచ్చే లోపాల కారణంగా తరచూ ఇన్ఫెక్షన్స్ వస్తుంటే... శస్త్రచికిత్స ద్వారా దాన్ని సరిచేసి, ఆ ఇన్ఫెక్షన్స్ రాకుండా చేయవచ్చు. ఒక్కోసారి మూత్రావయవాలలో టీబీ వల్ల కూడా మాటిమాటికీ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది. ఇలాంటప్పుడు నిర్దిష్టంగా టీబీ చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

ఇన్ఫెక్షన్‌కు చికిత్స: సాధారణంగా వచ్చే సిస్టైటిస్‌కి మూడు రోజుల పాటు యాంటీబయాటిక్స్ కోర్సు సరిపోతుంది. మూత్రపిండాలలో ఇన్ఫెక్షన్ వచ్చినట్లయితే పది నుంచి పదిహేను రోజుల వరకు యాంటీబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. కొందరిలో తరచూ ఇన్ఫెక్షన్స్ వస్తున్నట్లయితే దీర్ఘకాలం పాటు చికిత్స అవసరమవుతుంది. ఇందులో చాలా తక్కువ మోతాదులో దీర్ఘకాలం పాటు యాంటీబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. ఇక కొందరిలో మూత్రపిండాలలో రాళ్లను తొలగించడం కోసం కొన్ని నాన్‌సర్జికల్, సర్జికల్ ప్రొసిజర్స్ అవసరం కావచ్చు.

మూత్రంలో ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు యాంటీబయాటిక్స్ వాడితే సరిపోదు. అసలు ఆ సమస్యకు కారణాలేమిటో అన్వేషించాలి. సమస్య నిర్ధారణ జరగకుండా ఎన్నిసార్లు చికిత్స చేసినా ఉపయోగం ఉండదు. పైగా మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే మహిళలు తమ మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

డాక్టర్ ఊర్మిళ ఆనంద్, సీనియర్ నెఫ్రాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్

నోటి ఆరోగ్యం కోసం



నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్) బాగుంటే మహిళలూ, పురుషులూ అనే తేడా లేకుండా ఎన్నో రకాల అనారోగ్యాలు ఆటోమేటిగ్గా నివారితమవుతాయి. అయితే మహిళల్లో... వారి నోటి ఆరోగ్యం అన్నది ప్రధానంగా వారిలో స్రవించే హార్మోన్ల మీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

బాలికలు పదకొండో ఏటి నుంచి కౌమారంలోకి అడుగుపెడతారు. ఈ సమయంలో వారిలో ఈస్ట్రోజెన్, ప్రోజెస్టెరాన్ వంటి హార్మోన్లు ఎక్కువగా స్రవిస్తాయి. ఆ టైమ్‌లో యువతుల్లో కొన్ని చిగుర్ల సమస్యలు రావచ్చు. ఆ సమయంలో వస్తాయి కాబట్టి వాటిని 'ప్యూబర్టీ జింజివైటిస్' అని కూడా అంటారు. కౌమార బాలికల్లో ప్రొవెటెల్లా ఇంటర్మీడియా అనే బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువై చిగుర్ల సమస్యలకు కారణమవుతుంది. అయితే ఆ విషయం తెలియని ఆ వయసు పిల్లలూ, వారి తల్లిదండ్రులూ చాలా ఆందోళనకు గురవుతారు. అందుకే ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ వయసు పిల్లలు తరచూ యాంటీ బ్యాక్టీరియల్ మౌత్‌వాష్ వాడుతూ ఉండటం, అవసరాన్ని బట్టి కొన్ని యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య పూర్తిగా తగ్గుతుంది.

ఇక చాలామంది యువతులు తాము బరువు పెరుగుతున్నామేమో అని ఆందోళనతో ఏమీ తినరు. దీన్ని అనరెక్సియా నర్వోజా అంటారు. అలాగే కొందరు తిన్న వెంటనే వాంతి చేసుకుంటారు. ఇదో సైకలాజికల్ డిజార్డర్. దీన్ని బులీమియా నర్వోజా అంటారు. మానసిక అనారోగ్యంతో వచ్చే ఈ రెండు కండిషన్స్‌లోనూ కడుపులో స్రవించే గ్యాస్ట్రిక్ యాసిడ్స్ నోట్లోకి కూడా వచ్చి... దంతాల్లోని డెంటిన్ అనే పదార్థాన్ని తీవ్రంగా దెబ్బతీయవచ్చు. ఇక అదేపనిగా తినే అలవాటు ఉన్నవారిలో మూడు రకాల లాలాజల గ్రంథుల్లో ఒకటైన పారోటిడ్ గ్లాండ్స్, మరోరకమైన సబ్‌లింగ్యువల్ గ్లాండ్స్ దెబ్బతిన వచ్చు. ఆ సమయంలో 'జింజివల్ అరిథ్మా' అనే మరో రకం చిగుర్ల సమస్య రావచ్చు. ఇక మహిళల్లో రుతుస్రావం అవుతున్నప్పుడు ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్ అనే హార్మోన్ల ప్రభావంతో పాటు ఈస్ట్రోజెన్ వల్ల కూడా చిగుర్లవాపు, మంట రావచ్చు. ఈ సమస్యలన్నింటినీ అరికట్టడానికి నోటిశుభ్రత ఎంతగానో సహాయపడుతుంది. కొన్ని సందర్భాల్లో అవసరాన్ని బట్టి డాక్టర్ల సలహా మేరకు కొన్ని మందులు కూడా వాడాల్సిరావచ్చు.

ఇక గర్భవతుల్లో హార్మోన్ల మార్పుల వల్ల చిగుర్లు ఉబ్బినట్లుగా, బ్రష్ చేస్తున్నప్పుడు రక్తస్రావం కావచ్చు. దీనికి మొదటి ట్రైమిస్టర్‌లో చికిత్స సాధ్యం కాదు. కానీ రెండో ట్రైమిస్టర్‌లో జింజివల్ ట్యూమర్స్ రాకుండానూ, పన్నుకూ పన్నుకూ మధ్యలో ఉండే ఎముక అరగకుండా చికిత్స చేయవచ్చు.

మెనోపాజ్ వచ్చిన మహిళల్లో హార్మోన్ బ్యాలెన్స్ తప్పడం వల్ల క్యాల్షియమ్ తగ్గి పళ్ల మధ్యలో సందులు వస్తాయి. ఇలాంటివారు క్యాల్షియమ్ ఎక్కువగా ఉండే ఆహారంతో పాటు అవసరాన్ని బట్టి క్యాల్షియమ్ సప్లిమెంట్స్ తీసుకోవాలి. అలాగే మెనోపాజ్‌కు చేరిన మహిళల్లో లాలాజలం తగ్గిపోయి నోరు పొడి (డ్రై)గా అవుతుంది. రుచులు కూడా సరిగా తెలియదు. ఇలా డ్రైగా కావడం వల్ల క్లీనింగ్ లేకపోవడం వల్ల పళ్లు శిథిలం కావడం, చిగుర్ల వ్యాధులు ఎక్కువగా వస్తాయి. దీన్ని నిరోధించడం కోసం ఓరల్ ల్యూబ్రికెంట్స్ వాడాలి.



డాక్టర్ ప్రత్యూష, దంత వైద్య నిపుణులు, ప్రొఫెసర్ ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, కిమ్స్ హాస్పిటల్, సికింద్రాబాద్

థైరాయిడ్

ఇందులో రెండు రకాలు ప్రధానం. మొదటిది హైపోథైరాయిడిజమ్. థైరాయిడ్ గ్రంథి పనిచేయకపోవడం లేదా చాలా తక్కువగా పనిచేయడాన్ని హైపోథైరాయిడిజమ్ అంటారు. మహిళలు, పురుషులిద్దరిలోనూ ఈ కండిషన్ కనిపించినా సాధారణంగా ఇది చాలావరకు మహిళల్లోనే ఎక్కువ. రోగనిరోధక వ్యవస్థలో వచ్చే లోపాల వల్ల హైపోథైరాయిడిజమ్ కనిపిస్తుంది. తీవ్రమైన అలసట / మందకొడిగా ఉండటం, డిప్రెషన్, బరువు పెరగడం, చర్మం పొడిగా మారడం, మలబద్ధకం, రుతుక్రమం సక్రమంగా రాకపోవడం వంటి లక్షణాలతో కనిపిస్తుంది. యుక్తవయస్కుల్లో హైపోథైరాయిడిజమ్ వచ్చినప్పుడు సక్రమంగా చికిత్స అందించకపోతే వారు అలసిపోయినట్లుగా ఉండి నిత్యజీవన వ్యవహారాల్లో చాలా మందకొడిగా ఉండవచ్చు. కొందరిలో ఈ కండిషన్ వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగి అవి హృద్రోగాలకు దారితీయవచ్చు. ఒక్కోసారి మైక్సిడిమా కోమా అన్న కండిషన్‌కు దారితీసి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంది. గర్భిణుల విషయంలో థైరాక్సిన్ పాళ్లు తగ్గుతున్నాయేమో జాగ్రత్తగా గమనించాల్సి ఉంటుంది. ఆరోగ్యకరమైన బిడ్డ కోసం ఈ పరీక్షలు చాలా అవసరం. గర్భిణుల్లో హైపోథైరాయిడిజం అన్నది బిడ్డ మానసిక వికాసానికి కొద్దిగా అంతరాయం కలిగించవచ్చు. అందుకే గర్భిణుల విషయంలో హైపోథైరాయిడిజమ్ లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. లేవో థైరాక్సిన్ సోడియమ్ వంటి మందుల ద్వారా దీనికి చికిత్స చేస్తారు.

డాక్టర్ వై. కావ్యా చంద్, కన్సల్టెంట్ ఫిజీషియన్, మెడికవర్ హాస్పిటల్, విశాఖపట్నం

ఆహారం తీసుకోండిలా

మహిళల్లో ఆరోగ్యకరమైన సమతులాహారం తీసుకోవడం అన్నది చాలా తక్కువ. ఇక మహిళల్లో ఒక వయసు వచ్చాక ప్రతినెలా రుతుస్రావం మొదలువుతుంది. దాంతో ఈ దేశంలోని మహిళల్లో దాదాపు 85 శాతం మందిలో రక్తహీనత సమస్య ఉంటుంది. అందుకే మహిళలు ప్రతినెలా తాము కోల్పోయే రక్తం భర్తీ కావడంతో పాటు, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం మంచి ఆహారం తీసుకోవడం అవసరం. అందుకే మహిళలు తాము తీసుకోవాల్సిన ఆహారం ఎలా ఉండాలో తప్పక తెలుసుకోవాలి.

● ఒకవేళ మీరు శాకాహారులైతే మీ ఆహారంలో తాజాగా ఉండే ఆకుపచ్చటి ఆకుకూరలు, ఎండుఖర్జూరం, నువ్వులు, బెల్లం, గసగసాలు, అటుకులు ఎక్కువగా తీసుకోవాలి ● మాంసాహారులైతే మీ ఆహారంలో వేటమాంసం, చేపలు, చికెన్‌తో పాటు... లివర్‌ను ప్రత్యేకంగా తీసుకోండి ● మాంసాహారులైనా, శాకాహారులైనా కోడిగుడ్డు, పాలు తీసుకోవడం మేలు చేస్తుంది. కోడిగుడ్డులో పచ్చసొన వద్దనే అపోహను తొలగించుకుని, దాన్ని తప్పక తీసుకోవాలి. యుక్తవయసులో ఉండే అమ్మాయిలైతే మరీ తప్పనిసరిగా తినాలి. ● మాంసాహారం, శాకాహారం ఈ రెండింటిలోనూ ఐరన్ ఉన్నప్పటికీ మాంసాహారంలో హీమ్ ఐరన్ ఉంటుంది. అంటే అది తిన్న వెంటనే ఒంటికి పడుతుంది. అదే శాకాహార పదార్థాల్లోని నాన్‌హీమ్ ఐరన్ మన ఒంటికి పట్టాలంటే, అదనంగా విటమిన్-సి కావాలి. కాబట్టి శాకాహార పదార్థాలతోపాటు విటమిన్-సి ఉండే తాజా పండ్లు... జామ, నిమ్మ, నారింజ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

కొద్దిమోతాదుల్లో తీసుకోవాల్సినవి...

● ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్లు, అప్పడాలు వంటి వాటినీ, కొవ్వులు ఉండే ఆహారాలను పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.

● కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీ చాలా పరిమితంగా తీసుకోవాలి.

అస్సలు తీసుకోకూడనివి... ● బేకరీ ఐటమ్స్, కెఫిన్ పాళ్లు ఎక్కువగా ఉండే కూల్‌డ్రింక్స్ అస్సలు తీసుకోకూడదు.

అపోహలు తొలగించుకోండి...

ఆనందంగా ఉండండి...

● రుతుస్రావం సమయంలో నెత్తురు ఎక్కువగా పోతుంటుంది కాబట్టి ఎక్కువ మోతాదుల్లో ఆహారం ఇవ్వాలంటూ ఇరుగు-పొరుగువారు, ఫ్రెండ్స్ చెబుతుంటారు. అది నిజంకాదు. ఈ సమయంలోనే అమ్మాయిలు తాము తీసుకునే క్యాలరీల వల్ల బరువు పెరిగి ఊబకాయం వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకే ఆహారం ఎక్కువ మోతాదుల్లో తీసుకోవడం కంటే... మామూలుగానే తీసుకుంటూ అందులో అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి

●కొత్తగా రుతుస్రావం మొదలైన వారికి కొబ్బరి, బెల్లం పెట్టాలంటారు. సంప్రదాయకంగా పెద్దలు చెప్పే ఆ ఆహారం పెట్టినా పరవాలేదు. అయితే కొబ్బరిలోనూ, నువ్వుల్లోనూ కొవ్వు పాళ్లు ఎక్కువ కాబట్టి తీసుకుంటూనే కాస్తంత పరిమితి పాటిస్తేనే మంచిది

● మహిళలు తమ సాధారణ ఆహారంలో వీలైనంతవరకు నెయ్యికి బదులు వెన్న వాడాలి. ఎందుకంటే వెన్నకాచి నెయ్యి చేశాక అందులో కొన్ని పోషకాలు తగ్గుతాయి. అందుకే వెన్ననే తీసుకుంటే కొవ్వులో జీర్ణమయ్యే (ఫ్యాట్ సాల్యుబుల్) విటమిన్లను ఒంటబడతాయి.

●రుతుస్రావం అవుతున్న సమయంలో ద్రవాహారం పుష్కలంగా లభించేలా ఎక్కువ నీళ్లు ఎక్కువగా తాగాలి. కొబ్బరినీళ్లు తీసుకోవడం కూడా మంచిదే. రుతుస్రావం సమయంలో తాజా పండ్లరసాలు తీసుకోవాలి. అయితే మామూలు సమయాల్లో పండ్ల రసం కంటే తాజా పండ్లు తినడం మంచిది. ఇక రుతుస్రావం అవుతున్న సమయంలో మరింత ఎక్కువగా తీసుకుంటూ మామూలు వేళల్లోనూ ఈ జాగ్రత్త పాటించడం మంచిది.

● ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆనందంగా ఉండండి. సంతోషంగా ఉండటం మిమ్మల్ని చురుగ్గా, ఉల్లాసంగా ఉంచుతుంది.

జీనత్ ఫాతిమా కన్సల్టెంట్ డైటీషియన్, కాంటినెంటల్ హాస్పిటల్, హైదరాబాద్

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
స్వర్ధయా వర్ధతే విద్య
మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబరు-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com
గురువారం 5-3-2020

కేంద్రంలో 1357 పోస్టులు

టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగాల భర్తీకి ఎస్ఎస్సీ నోటిఫికేషన్

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు

దరఖాస్తులకు చివరి తేది: 20.03.2020

కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న సుమారు 1357 ఉద్యోగాలు (టెక్నికల్, నాన్ టెక్నికల్) భర్తీ చేసేందుకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిల్లో పలు పోస్టులకు పదోతరగతి.. కొన్ని ఉద్యోగాలకు ఇంటర్మీడియెట్.. మరికొన్ని కొలువులకు డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఆయా పోస్టులకు ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించే పరీక్షలో కామన్‌గా జనరల్ అవేర్‌నెస్, జనరల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి ప్రశ్నలు వస్తాయి. ఈ నేపథ్యంలో.. ఎస్ఎస్సీ ఉద్యోగాల వివరాలు, అర్హతలు, ఎంపిక విధానం, ప్రిపరేషన్ టిప్స్...

విభాగాలు

కేంద్రంలోని జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, వీవర్స్ సర్వీస్ సెంటర్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నేషనల్ లైబ్రరీ, ఎన్ఎస్ఐ కాన్పూర్, డీటీఈ, ఎన్ఆర్ఎల్ తదితర విభాగాల్లో 1357 పోస్టులు భర్తీ చేయనున్నారు.

పోస్టుల వివరాలు

జూనియర్ ఇంజనీర్, సైంటిస్ట్ అసిస్టెంట్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, సీనియర్ సర్వేయర్, ఇన్‌స్ట్రక్టర్, ఫొటో ఆర్టిస్ట్, సివిల్ ఇంజనీర్, ట్యూటర్ నర్సింగ్, స్టోర్ ఇంచార్జ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ రీసెర్చ్ అసిస్టెంట్, క్యాంటీన్ అటెండెంట్, ల్యాబ్ అసిస్టెంట్, లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్, లైబ్రరీ క్లర్క్, టెక్స్‌టైల్ డిజైనర్, క్యాడెట్ ఇన్‌స్ట్రక్టర్, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ అసిస్టెంట్ తదితర పోస్టులు ఉన్నాయి.

పదో తరగతి అర్హత పోస్టులు

టెక్నికల్ ఆపరేటర్(డ్రిల్లింగ్), లైబ్రరీ క్లర్క్(జనరల్), లైబ్రరీ క్లర్క్(బైండింగ్), ఆఫీస్ అటెండెంట్(ఎంటీఎస్), ఫీల్డ్ అటెండెంట్(మల్టీ టాస్కింగ్), ఫొటోగ్రాఫర్ మైక్రో, కాంపోసిటర్, క్యాంటీన్ తదితర పోస్టులు.

ఇంటర్/10+2 అర్హత పోస్టులు

ల్యాబ్ అసిస్టెంట్(జియాలజీ), ల్యాబ్ అసిస్టెంట్(కెమికల్), ల్యాబ్ అసిస్టెంట్(జియో ఫిజిక్స్), పుమిగేషన్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ అటెండెంట్, ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-3(జియాలజీ), జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్(డ్రిల్లింగ్) తదితర పోస్టులు.

డిగ్రీ అర్హత పోస్టులు

జూనియర్ ఇంజనీర్(వేర్వేరు విభాగాలు), ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ ఆఫీసర్, డైటీషియన్, టెక్నికల్ సూపరిండెంట్ (వీవింగ్), టెక్స్‌టైల్ డిజైనర్ తదితర పోస్టులు.

వయసు: దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక విధానం

ఆన్‌లైన్ విధానంలో ఆబ్జెక్టివ్ తరహా పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పోస్టులను బట్టి పదోతరగతి, ఇంటర్, డిగ్రీ ఆపై అర్హత గలవారికి వేర్వేరుగా పరీక్షలు నిర్వహిస్తారు. -పరీక్ష మొత్తం 100 ప్రశ్నలు- 200 మార్కులకు ఉంటుంది. జనరల్ ఇంటెలిజెన్స్ 25 ప్రశ్నలు-50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 25 ప్రశ్నలు-50 మార్కులు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25 ప్రశ్నలు -50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ప్రశ్నలు-50 మార్కులకు పరీక్ష జరుగుతుంది. పరీక్ష వ్యవధి 60 నిమిషాలు. నెగిటివ్ మార్కుల విధానం అమల్లో ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 0.50 మార్కుల కోత వేస్తారు. పరీక్ష జూన్ రెండో వారంలో ఉన్నందున దాదాపు ఇంకా నాలుగు నెలల సమయం అందుబాటులో ఉంది. కాబట్టి అభ్యర్థులు ఇప్పటి నుంచే జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేయాలి. ప్రిపరేషన్‌తోపాటు గత ప్రశ్న పత్రాలను, మోడల్ పేపర్లను తరచూ ప్రాక్టీస్ చేయాలి. మాక్‌టెస్టులు రాయడం ద్వారా ఎప్పటికప్పుడు ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకోవచ్చు.

ప్రిపరేషన్ ఇలా

పదోతరగతి, ఇంటర్, డిగ్రీ అర్హతలతో ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి వేర్వేరుగా పరీక్షలు నిర్వహిస్తారు. కాబట్టి సిలబస్‌లో తేడాలుంటాయి. ఎస్ఎస్సీ వెబ్‌సైట్‌లో సిలబస్‌ను క్షుణ్నంగా అధ్యయనం చేసి.. ప్రిపరేషన్‌కు ఉపక్రమించాలి. పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఉంటే... అందుబాటులో ఉన్న సమయం కేవలం 60 నిమిషాలు. కాబట్టి వేగంగా సమాధానాలు గుర్తించేలా ప్రాక్టీస్ చేయాలి. జనరల్ అవేర్‌నెస్‌పై ఎక్కువగా దృష్టిసారించడం ద్వారా ఎక్కువ స్కోర్‌కు అవకాశం ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్ సముద్రమంత విస్తృతమైంది. ఇందులో హిస్టరీ, ఎకానమీ, జాగ్రఫీ, పాలిటీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ సైన్స్, కరెంట్ అఫైర్ తదితర అన్ని అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి దీన్ని లోతుగా ప్రిపేర్ అవడం మేలు చేస్తుంది. పరీక్షకు సంవత్సరం ముందు వరకూ జరిగిన కరెంట్ అఫైర్స్‌పై దృష్టిపెట్టాలి. జనరల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి వెర్బల్,నాన్ వెర్బల్ అంశాలపై ఫోకస్ చేయాలి. ఆయా పరీక్ష స్థాయిని బట్టి క్లిష్టత మారుతుంది. అనాలజీ, కోడింగ్- డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, ప్రాబ్లం సాల్వింగ్ వంటి అంశాల నుంచి ప్రశ్నలు ఎదురవుతాయి. రీజనింగ్‌కు సంబంధించి ఎంత ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తే.. అన్ని ఎక్కువ మార్కులు సాధించే వీలుంటుంది. ఇంగ్లిష్‌కు సంబంధించి బేసిక్ గ్రామర్, వొకాబ్యులరీపై దృష్టిపెట్టడం, గత ప్రశ్నలను ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి స్కోర్‌చేయొచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ మార్గాల్లో మెటీరియల్ విస్తృతంగా అందుబాటులో ఉంది. ప్రామాణిక మెటీరియల్‌ను చదవడం మేలు.

పరీక్ష కేంద్రాలు

తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు.

ముఖ్య తేదీలు

- **దరఖాస్తు ఫీజు:** రూ.100
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** 20 మార్చి 2020
- **పరీక్ష నిర్వహణ:** జూన్ 10, 11, 12
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://ssc.nic.in/

బ్యాంకింగ్, బోధన రంగాలతోపాటు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉన్నత కెరీర్‌కు మార్గం.. 'ఇందిరా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్'(ఐజీఐడీఆర్) అందించే కోర్సులు. జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ, వృద్ధి-సమస్యలపై అధ్యయనం కోసం 1987లో ముంబయిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ఆధ్వర్యంలో ఒక ఆధునిక పరిశోధనా సంస్థగా ప్రారంభమై.. డీమ్డ్ యూనివర్సిటీగా రూపుదిద్దుకుంది. ఐజీఐడీఆర్ అందించే ఎమ్మెస్సీ- ఎకనామిక్స్, పీహెచ్‌డీ-డెవలప్‌మెంట్ స్టడీస్ కోర్సులకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. వీటిని పూర్తిచేసిన వారు దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత సంస్థల్లో అవకాశాలు అందుకోవచ్చు. ఐఐఎంలు వంటి టాప్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్రొఫెసర్లుగా, ఆర్థిక శాస్త్ర పరిశోధకులుగా ఉజ్వల కెరీర్ సొంతం చేసుకోవచ్చు. ఐజీఐడీఆర్ అందించే కోర్సులపై ప్రత్యేక కథనం...

అర్థశాస్త్ర కోర్సులకు మేటి.. ఐజీఐడీఆర్

» ఎమ్మెస్సీ ఎకనామిక్స్, పీహెచ్‌డీ కోర్సులకు నోటిఫికేషన్
» దరఖాస్తులకు చివరి తేది : 10.04.2020

ఎమ్మెస్సీ ఎకనామిక్స్

- రెండేళ్ల కాలపరిమితి గల ఈ కోర్సు పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో సాగుతుంది. స్లో ట్రాక్ సిస్టం కింద కోర్సును గరిష్టంగా మూడేళ్ల వరకు పొడిగించవచ్చు. విద్యార్థులు ఎమ్మెస్సీ డిగ్రీని పొందాలంటే.. 16 సబ్జెక్టులు(8 తప్పనిసరి, మరో 8 ఐచ్ఛికాలు) లేదా 15 సబ్జెక్టుల(8 తప్పనిసరి, 7 ఐచ్ఛికాలు)తోపాటు మాస్టర్స్ థీసిస్‌ను విజయవంతంగా పూర్తి చేయాలి.
- ఎనిమిది తప్పనిసరి సబ్జెక్టుల్లో మైక్రో ఎకనామిక్స్-1, 2, మాక్రో ఎకనామిక్స్-1, 2, ఎకనోమెట్రిక్స్-1, 2, మ్యాథమెటిక్స్ ఫర్ ఎకనామిస్ట్స్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ ఉంటాయి. ఐచ్ఛిక సబ్జెక్టుల్లో గేమ్ థియరీ, ఇండస్ట్రియల్ ఆర్గనైజేషన్, మైక్రో ఎకనామిక్ థియరీ, ఇనిస్టిట్యూషనల్ ఎకనామిక్స్: థియరీ అండ్ అప్లికేషన్స్, అప్లయిడ్ ఇంటర్నేషనల్ ట్రేడ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్, ఫైనాన్షియల్ ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ గ్రోత్, ఫైనాన్షియల్ ఎకనోమెట్రిక్స్-1, టైమ్ సిరీస్ విశ్లేషణ, అప్లయిడ్ జనరల్ ఈక్విలిబ్రియం మోడల్స్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్, నేచురల్ రిసోర్స్ ఎకనామిక్స్, టూల్స్ ఫర్ సస్టయినబిలిటీ ఇండికేటర్స్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లో సామాజిక-ఆర్థిక విధాన సమస్యలు, వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, భారతదేశంలో మార్కెట్లు, ప్రోత్సాహకాలు.. వ్యవసాయం, పర్యావరణ ఆర్థిక శాస్త్రం, భారతీయ ఆర్థిక వ్యవస్థ, జనరల్ టోపాలజీ, ఒలిగోపోలి థియరీ, స్ట్రక్చరల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లైమేట్ చేంజ్-ఇంపాక్ట్స్ అండ్ రెస్పాన్స్, ఫుడ్ పాలసీ అనాలిసిస్ వంటివి ఉంటాయి.

ఎమ్మెస్సీకి అర్హతలు

ఎమ్మెస్సీకి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు బీఏ/బీఎస్సీ ఎకనామిక్స్ /బీకామ్/బీస్టాట్/బీఎస్సీ(ఫిజిక్స్‌లేదా మ్యాథ్స్)/బీటెక్/బీఈ డిగ్రీల్లో కనీసం 60శాతం మార్కులు,డిగ్రీ ఎకనామిక్స్‌లో 55 శాతం మార్కులు తప్పనిసరి. దీంతోపాటు ఇంటర్‌లో మ్యాథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

ట్యూషన్ ఫీజు

- ఎమ్మెస్సీ ఎకనామిక్స్‌లో ప్రస్తుతం సెమిస్టర్‌కు రూ.16 వేలు ఫీజుగా నిర్ణయించారు. హాస్టల్ ఫీజు నెలకు రూ.200, దీనికి ఎలక్ట్రిసిటీ, వాటర్ బిల్లు అదనం. ఈ ఫీజుల్లో కొద్దిపాటి మార్పులు జరగొచ్చు. స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉంది.
- ఎమ్మెస్సీ కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు డైరెక్టుగా పీహెచ్‌డీలో చేరవచ్చు. వీరికి కొన్ని మినహాయింపులు ఐజీఐఆర్‌డీ కల్పిస్తుంది.

పీహెచ్‌డీ- డెవలప్‌మెంట్ స్టడీస్

పీహెచ్‌డీ కోర్సు కాల పరిమితి నాలుగు/ఐదేళ్లు. విద్యార్థి 14 సబ్జెక్టులు (నాలుగు తప్పనిసరి, 10 ఐచ్ఛికం) పూర్తి చేయాల్సి ఉంటుంది. రీసెర్చ్ మెథడాలజీపై ఒక సబ్జెక్టు, సెమినార్ సిరీస్‌పై ఒక సబ్జెక్టుకు తప్పనిసరిగా హాజరు కావాలి. దీంతోపాటు ఓరల్ కాంప్రహెన్సివ్ ఇంటర్వ్యూలో విజయం సాధించాలి.

- **పీహెచ్‌డీలో తప్పనిసరిగా చదవాల్సినవి:** మైక్రో ఎకనామిక్స్, మాక్రో ఎకనామిక్స్, ఎకనోమెట్రిక్స్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్-1, రీసెర్చ్ మెథడాలజీ, సెమినార్ సిరీస్.
- **ఐచ్ఛిక సబ్జెక్టులు:** మైక్రో ఎకనామిక్స్, మాక్రో ఎకనామిక్స్, ఎకనోమెట్రిక్స్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్-ఐఐ నుంచి ఏవైనా రెండు కోర్సులు చదవాలి. దీంతో పాటు మేజర్, మైనర్ ఫీల్డ్ స్పెషలైజేషన్ చేయాలి.

అర్హతలు

అభ్యర్థులు ఎంఏ/ఎమ్మెస్సీ ఎకనామిక్స్/ఎంస్టాట్/ఎమ్మెస్సీ(ఫిజిక్స్/మ్యాథమెటిక్స్ /ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ లేదా ఆపరేషన్స్ రీసెర్చ్)/ఎంబీఏ/ఎంటెక్/ఎంఈ /బీటెక్/బీసీలో కనీసం 60 శాతం మార్కులు ఉండాలి. ఎకనామిక్స్‌లో 55 శాతం మార్కులు రావాలి.

స్టయిపండ్, అలవెన్సులు

పీహెచ్‌డీ- డెవలప్‌మెంట్ స్టడీస్‌లో చేరినవారికి నెలకు రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు స్టయిపండ్ లభిస్తుంది. కోర్సు రెండో ఏడాది నుంచి పార్ట్‌టైం బోధనా సహాయకులుగా సేవలు అందించవచ్చు. దీంతోపాటు పీహెచ్‌డీ విద్యార్థులు జాతీయ, అంతర్జాయ సెమినార్లకు హాజరయ్యేందుకు నిధులు మంజూరు చేస్తారు.

ట్యూషన్ ఫీజు

పీహెచ్‌డీ కోర్సులో సెమిస్టర్‌కు రూ.16వేలు ట్యూషన్ ఫీజుగా ఉంది. విద్యార్థి అందుకునే ఫెలోషిప్‌లో 8 శాతం నెలసరి హాస్టల్ ఫీజుగా వసూలు చేస్తారు. దీనికి వాటర్, కరెంటు బిల్లు అదనం.

కోర్సుల్లో ప్రవేశం

ఆన్‌లైన్ టెస్ట్(వేర్వేరుగా)లో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. ఎమ్మెస్సీ ఎకనామిక్స్ ఎంట్రన్స్ టెస్ట్‌లో జనరల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ ఎబిలిటీ, మ్యాథమెటికల్ స్కిల్స్‌పై ప్రశ్నలు ఉంటాయి. పీహెచ్‌డీ టెస్ట్‌లో ఇంగ్లిష్, అనలిటికల్ ఎబిలిటీ, జనరల్ అండర్‌స్టాండింగ్ ఆఫ్ ఎకనామిక్ ఎన్విరాన్‌మెంట్, మ్యాథమెటికల్ స్కిల్స్‌పై ప్రశ్నలు అడుగుతారు. ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఎమ్మెస్సీ/పీహెచ్‌డీ కోర్సులకు అర్హులైన అభ్యర్థులు ఐజీఐడీఆర్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

ఉద్యోగ అవకాశాలు

ఐజీఐఆర్‌డీలో ఎమ్మెస్సీ ఎకనామిక్స్ మొదటి సంవత్సరం పూర్తయిన విద్యార్థులను ఇంటర్న్‌షిప్ కోసం ప్రముఖ కంపనీలు ఆహ్వానిస్తాయి. వీటిల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఉంది. ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించిన సంస్థలు.. అభ్యర్థుల పనితీరు నచ్చితే భారీ వేతనాలతో ఆఫర్లు ఇస్తున్నాయి. ఐజీఐఆర్‌డీ విద్యార్థులను గత ఏడాది అమెరికన్ ఎక్స్‌ప్రెస్, సిటీ కార్ప్ సర్వీస్ ఇండియా, యూబీఎస్ బిజినెస్ సొల్యూషన్స్, కేపీఎంజీ అడ్వైజరీ సర్వీస్, డెలాయిట్, ఐసీఐసీఐ బ్యాంక్, క్రిసిల్ (సిఆర్ఐఎస్ఎల్) వంటి సంస్థలు ఉద్యోగాల్లోకి తీసుకున్నాయి. కొందరు విద్యార్థులు అంతర్జాతీయంగా పేరున్న యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్(ఆమెరికా), కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్ యూనివర్సిటీ తదితరాలతోపాటు ఐరోపాలో పేరొందిన విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీ చేస్తున్నారు.

- పీహెచ్‌డీ పూర్తి చేసినవారిలో అత్యధికులు ప్రఖ్యాత యూనివర్సిటీల్లో పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్‌గా, ఫ్యాకల్టీగా అవకాశాలు అందుకుంటున్నారు. ప్రధానంగా ఐఐఎంలు, ఐఐటీలు, మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్(సీడీఎస్) వంటి వాటిల్లో ఉజ్వల కెరీర్ సొంతం చేసుకుంటున్నారు. వీటితోపాటు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్స్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ వంటి వాటిల్లోనూ ఉన్నత స్థాయి అవకాశాలు లభిస్తున్నాయి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ కేటగిరీ రూ.500, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ(నాన్ క్రిమిలేయర్) /వికలాంగులు/ఈడబ్ల్యూఎస్‌కు రూ.100
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 10 ఏప్రిల్ 2020
- **ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** 25 ఏప్రిల్ 2020
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.igidr.ac.in

డిమాండ్ ఉన్న కోర్సులు

"ఐజీఐడీఆర్‌లో అందించే ఎమ్మెస్సీ ఎకనామిక్స్, పీహెచ్‌డీ కోర్సుకు అద్భుత డిమాండ్ ఉంది. దీని ప్రాధాన్యం తెలిసిన విద్యార్థులు కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏటా ఢిల్లీ, ముంబై, కోల్‌కతాకు చెందినవారే 50 శాతం మంది ఇక్కడ చేరుతున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం విద్యార్థులు అంతగా రావడం లేదు. అందుకు కారణం కోర్సు ప్రాధాన్యం తెలియకపోవడం, మ్యాథమెటిక్స్‌పై పట్టు లేకపోవడంతో ఎంట్రన్స్‌లో విజయం సాధించలేకపోతున్నారు. మ్యాథమెటిక్స్‌పై నైపుణ్యం సాధించేలా బోధనా పద్ధతులు మార్చితే తెలుగు వారు సైతం సీట్లు సాధించవచ్చు.

- ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్, డైరెక్టర్/వైస్ చాన్సలర్, ఐజీఐడీఆర్

ఉద్యోగ సమాచారం

హాల్-12

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) టెన్యూర్ ప్రాతిపదికన 12 డిప్లొమా టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **విభాగాల వారీ ఖాళీలు:** మెకానికల్-7, ఎలక్ట్రికల్-3, ఎలక్ట్రానిక్స్-2.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా (ఇంజనీరింగ్) ఉత్తీర్ణత.
- **వయసు:** జనవరి 1, 2020 నాటికి 28 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక:** రాతపరీక్ష, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరితేదీ:** మార్చి 24, 2020
- **వెబ్‌సైట్:** https://hal-india.co.in

నేటి టాబ్లాయిడ్ విద్య పేజీల్లో...
10th Class
SRIGAYATRI EDUCATIONAL INSTITUTIONS
BIOLOGY

ఆసక్తి, అవగాహనతోనే విజయం

సీఏ ఇంటర్ ఆలిండియా ర్యాంకర్లు

చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ) ఇంటర్.. సీఏలోని మూడు దశలలో రెండో దశ. సీఏ ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత ఆధారంగా సీఏ తుది దశ ఫైనల్‌కు నమోదు చేసుకునే అర్హత లభిస్తుంది. అంతేకాకుండా సీఏ ఇంటర్ అర్హతతో ఉద్యోగావకాశాలు కూడా సొంతం చేసుకోవచ్చు. మరి ఇంతటి కీలకమైన ఇంటర్ దశలో విజయం సాధించాలంటే.. ఆసక్తితోపాటు సబ్జెక్టులపై పూర్తి స్థాయి అవగాహన ఉండాలంటున్నారు.. ఇటీవల విడుదలైన సీఏ ఇంటర్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకులు సొంతం చేసుకున్న అభితా కౌతాల్, గుంటి సునీల్. ఈ నేపథ్యంలో.. సీఏ ఇంటర్‌లో తొలి ప్రయత్నంలోనే విజయం సాధించేందుకు ఆల్ ఇండియా ర్యాంకర్ల సూచనలు, సలహాలు...

సీఏ ఇంటర్

సమయ పాలన, సానుకూల దృక్పథం

- అభితా కౌతాల్, సీఏ ఇంటర్ ఆల్ ఇండియా 18వ ర్యాంకు



మాది కర్ణాటక రాష్ట్రంలోని సింధనూర్ అనే ప్రాంతం. నాన్న రైతు. సీఏ ఇంటర్ పరీక్షల్లో తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలంటే.. ప్రధానంగా మూడు అంశాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. అవి.. సమయ పాలన, సానుకూల దృక్పథం, హార్డ్ వర్క్. చాలామంది విద్యార్థులు ఇంటర్‌లోని గ్రూప్‌లు, సబ్జెక్ట్‌ల పరంగా.. తొలి ప్రయత్నంలో విజయం సాధించడం కష్టమని భావిస్తారు. కానీ మొదటి రోజు నుంచే నిర్దిష్ట సమయ పాలన పాటిస్తూ సబ్జెక్ట్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధిస్తే.. తొలి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించొచ్చు. నేను సీఏ కోర్సును లక్ష్యంగా చేసుకొని ఇంటర్‌లో ఎంఈసీ గ్రూప్‌ను ఎంచుకున్నాను. ఆ తర్వాత మాస్టర్‌మైండ్స్‌లో సీఏ కోర్సులో చేరాను. మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 19వ ర్యాంకుతో ఫౌండేషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించాను. ఇప్పుడు ఇంటర్‌లోనూ 18వ ర్యాంకు లభించింది.

- ✦ ప్రతిరోజు, ప్రతి సబ్జెక్టుకు నిర్దిష్ట సమయం కేటాయించుకుని.. ప్రతిరోజూ ఒక టాపిక్ తప్పనిసరిగా పూర్తిచేసుకునేలా చదవాలి. ముందు నుంచే నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలి. బట్టీ విధానానికి బదులు కాన్సెప్ట్‌లపై అవగాహన, బేసిక్స్‌పై పట్టు పెంచుకునే విధంగా చదివితే పరీక్షలో ఎలాంటి ప్రశ్న ఎదురైనా సులభంగా సమాధానం ఇచ్చే నైపుణ్యం లభిస్తుంది. వీకెండ్ పరీక్షలు రాయడం, సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం ఎంతో ముఖ్యం.
- ✦ సొంతంగా ప్రిపరేషన్ సాగించే విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఆధారంగా సందేహాలు నివృత్తి చేసుకోవాలి. ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా అకౌంటెన్సీ, అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ, కాస్టింగ్ సబ్జెక్ట్‌లలో అవగాహనకు ప్రాక్టీస్ ఎంతో ముఖ్యం.

క్లిష్టమైన అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం

- గుంటి సునీల్, సీఏ ఇంటర్ ఆల్ ఇండియా 35వ ర్యాంకు

మాది చిత్తూరు జిల్లా పుంగనూరు. నాన్న రమేష్ కిరాణ దుకాణం నడుపుతుంటారు.

సీఏ ఇంటర్ పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించడం ఏమంత కష్టం కాదు. అయితే నిర్దిష్ట ప్రణాళికతో చదవడం ముఖ్యం. పదోతరగతి తర్వాత ఇంటర్మీడియెట్‌లో ఏ గ్రూప్ చదివిన వారైనా.. లక్ష్యంపై స్పష్టతతో అడుగులు వేస్తే సీఏ ఇంటర్‌లో మొదటి ప్రయత్నంలోనే విజయం సొంతం చేసుకోవచ్చు.

- ✦ ఇంటర్ ఎంపీసీ తర్వాత సీఏ ఫౌండేషన్ కోర్సుకు హాజరయ్యాను. ఆ పరీక్షలో తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 46వ ర్యాంకు వచ్చింది. ఇప్పుడు సీఏ ఇంటర్‌లో 35వ ర్యాంకు లభించింది. ముందుగానే నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకోవడం.. ఎప్పటికప్పుడు చదివిన సబ్జెక్ట్స్‌ను రివిజన్ చేసుకోవడం.. అన్ని చాప్టర్స్‌ను చదవడం వల్లే ఆల్ ఇండియా ర్యాంకు వచ్చింది.
- ✦ మనకు కష్టంగా అనిపించే అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ ప్రాక్టీస్ చేయాలి. సందేహాలను నిరంతరం నివృత్తి చేసుకోవాలి. ప్రిపరేషన్ సమయంలోనే ముఖ్యమైన అంశాలతో నోట్స్ రూపొందించుకుంటే.. పరీక్ష ముందు రివిజన్‌కు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రిపరేషన్‌లో భాగంగా సిలబస్ వెయిటేజీ, ప్రశ్నలు అడుగుతున్న తీరుపై అవగాహన పెంచుకోవాలి. ప్రామాణిక మెటీరియల్‌ను ఎంచుకొని.. దానికే పరిమితం అవ్వాలి. ఒక సబ్జెక్ట్‌కు సంబంధించి రెండు, మూడు పుస్తకాలు చదవడం వల్ల గందరగోళానికి గురయ్యే ఆస్కారముంది. ఇలా ప్రిపరేషన్ తొలిరోజు నుంచే పక్కా ప్రణాళికతో చదివితే తొలి ప్రయత్నంలోనే విజయం సాధించొచ్చు.

పునశ్చరణ ఎంతో కీలకం

"సీఏ ఇంటర్ పరీక్షల్లో విజయానికి పునశ్చరణ, నిర్దిష్ట ప్రణాళికను అనుసరించడం ఎంతో ముఖ్యం. ఇన్‌స్టిట్యూట్ బోధనకే పరిమితం కాకుండా.. రివిజన్ టెస్ట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రిపరేషన్ సమయంలో ఒక అంశాన్ని చదివేటప్పుడు విశ్లేషణాత్మక దృ

సాక్షి స్పోర్ట్స్
గురువారం
5-3-2020

మహిళల టి20 ర్యాంకింగ్స్: ప్రపంచ నంబర్‌వన్‌గా షఫాలీ వర్మ

దుబాయ్: భారత టీనేజ్ సంచలనం షఫాలీ వర్మ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లోనూ దూసుకుపోయింది. బుధవారం ప్రకటించిన టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో షఫాలీ అగ్రస్థానానికి చేరింది. తాజా ప్రపంచకప్‌లో విశేషంగా రాణిస్తున్న ఆమె 20వ స్థానం నుంచి ఏకంగా 19 స్థానాలు ఎగబాకడం విశేషం. ఫలితంగా మహిళల టి20 ర్యాంకింగ్స్‌లో మిథాలీ రాజ్ తర్వాత అగ్రస్థానానికి చేరిన రెండో భారత బ్యాటర్‌గా షఫాలీ ఘనత సాధించింది. షఫాలీ రాకతో 2018 అక్టోబరు నుంచి నంబర్‌వన్‌గా ఉన్న న్యూజిలాండ్ ప్లేయర్ సుజీ బేట్స్ రెండో స్థానానికి పడిపోయింది. మరో భారత బ్యాటర్ స్మృతి మంధాన ఆరో స్థానానికి దిగజారింది. బౌలింగ్ విభాగంలో ఇంగ్లండ్ లెఫ్టార్మ్ స్పిన్నర్ సోఫీ ఎకెల్‌స్టోన్ టాప్ ర్యాంక్‌కు చేరుకుంది. ఈ జాబితాలో భారత్ నుంచి పూనమ్ యాదవ్ ఎనిమిదో స్థానంలో నిలవగా... ఆల్‌రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ 7వ స్థానంలో కొనసాగుతోంది. దీప్తి టాప్-10లోకి రావడం ఇదే తొలిసారి.

నాలుగో ప్రయత్నం ఫలిస్తుందా..!

మహిళల టి20 ప్రపంచ కప్ చరిత్రలో భారత జట్టు ఒక్కసారి కూడా ఫైనల్లోకి అడుగు పెట్టలేదు. మూడుసార్లు సెమీఫైనల్‌కే పరిమితమైంది. ఇప్పుడు నాలుగో ప్రయత్నంలో ఆ గీత దాటాలని పట్టుదలగా ఉంది. తాజా ఫామ్, టోర్నీలో అజేయ ప్రదర్శన అందుకు కావాల్సిన స్ఫూర్తిని అందిస్తున్నాయి. ఇది హర్మన్ సేనపై ఉన్న అంచనాలకు సంబంధించి ఒక పార్శ్వం.

కానీ అటువైపు చూస్తే ప్రత్యర్థి ఇంగ్లండ్... టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో తలపడిన ఐదు సార్లూ భారత్‌కు పరాజయమే ఎదురైంది. 2018 టోర్నీ సెమీఫైనల్లో కూడా ఇదే జట్టు చేతిలో మన టీమ్ ఓడింది. అప్పుడు కూడా సరిగ్గా ఇలాగే లీగ్ దశలో నాలుగు మ్యాచుల్లోనూ గెలిచి సెమీస్‌లోనే వెనుదిరిగింది. ఇప్పుడు గత రికార్డును మన అమ్మాయిలు సవరిస్తారా, లెక్క సరి చేస్తారా వేచి చూడాలి.

- ఫైనల్ లక్ష్యంగా భారత మహిళలు
- నేడు ఇంగ్లండ్‌తో టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ పోరు
- గతంలో మూడుసార్లు సెమీస్‌లోనే ఓటమి
- ఉదయం గం. 9.30 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), షఫాలీ, స్మృతి, జెమీమా, దీప్తి, వేద, తానియా, శిఖా పాండే, రాధ, పూనమ్, రాజేశ్వరి. **ఇంగ్లండ్:** హెథర్ నైట్ (కెప్టెన్), వ్యాట్, బీమాంట్, సివెర్, విల్సన్, అమీ జోన్స్, బ్రంట్, స్రబ్‌సోల్, మ్యాడీ విలియర్స్, ఎకెల్‌స్టోన్, సారా గ్లెన్.

పిచ్, వాతావరణం

స్పిన్‌కు అనుకూలం. వర్షం పడితే పిచ్ స్వభావంలో మార్పు రావచ్చు. మ్యాచ్ సమయంలో వర్ష సూచన ఉంది. ఆటకు అంతరాయం కలిగించడం ఖాయం.

భారత్, ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య ఇప్పటి వరకు 19 టి20 మ్యాచ్‌లు జరగ్గా... భారత్ 4 గెలిచి, 15 ఓడింది. ఇటీవల ముక్కోణపు టోర్నీలో భాగంగా రెండు సార్లు తలపడగా, ఇరు జట్లు చెరో మ్యాచ్ నెగ్గాయి.

4

షఫాలీ వర్మ

జోరు మీదున్న సివెర్...

వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్‌ను సెమీఫైనల్ చేర్చడంలో ఇద్దరు బ్యాటర్లు కీలక పాత్ర పోషించారు. నటాలీ సివెర్ 4 మ్యాచ్‌లలో కలిపి 202 పరుగులు చేసింది. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమెకు కెప్టెన్ హెథర్ నైట్ (193)నుంచి మంచి సహకారం లభించింది. నైట్ ఖాతాలో ఒక శతకం కూడా ఉండటం విశేషం. మరోసారి ఇంగ్లండ్ జట్టు ఈ ఇద్దరి బ్యాటింగ్‌పైనే ఆధారపడుతోంది. వీరిని నిలువరించగలిగితేనే ప్రత్యర్థి పని సులువవుతుంది. అమీ జోన్స్, డానియెలా వ్యాట్ వరుసగా విఫలమవుతున్నారు. అయితే ఇంగ్లండ్ కూడా తమ బౌలింగ్‌ను బాగా నమ్ముకుంది. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్న ఎకెల్‌స్టోన్ పాత్ర మరోసారి కీలకం కానుంది. ఈ బౌలర్ టోర్నీలో ఇప్పటి వరకు కేవలం 3.23 ఎకానమీతో 8 వికెట్లు పడగొట్టింది. స్రబ్‌సోల్ కూడా 8 వికెట్లతో అండగా నిలవగా, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను సారా గ్లెన్ కట్టడి చేసింది. ఈ నేపథ్యంలో సెమీస్ పోరు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.

సిడ్నీ: లీగ్ దశలో నాలుగు వరుస విజయాలతో సత్తా చాటిన భారత మహిళల జట్టు టి20 ప్రపంచకప్‌లో అసలు పోరుకు సన్నద్ధమైంది. నేడు జరిగే తొలి సెమీఫైనల్లో మాజీ చాంపియన్ ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. ఈ టోర్నీలో భారత్ ఓటమి లేకుండా అజేయంగా నిలవగా... ఇంగ్లండ్ మాత్రం దక్షిణాఫ్రికా చేతిలో పరాజయం పాలైంది. ఇరు జట్ల మధ్య ముఖాముఖీ పోరులో మాత్రం మన ప్రత్యర్థిదే పైచేయి. అయితే ఎక్కువ మంది యువ ప్లేయర్లతో నిండిన మన జట్టు తాజా ఫామ్ మాత్రం ఫైనల్ చేరడంపై ఆశలు రేపుతోంది.

హర్మన్ ఫామ్‌తో ఇబ్బంది!

లీగ్ దశలో భారత జట్టు వరుస విజయాల్లో 16 ఏళ్ల షఫాలీ వర్మ కీలక పాత్ర పోషించింది. బుధవారం ప్రకటించిన తాజా ఐసీసీ టి20 ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కూడా మారిన షఫాలీ 4 ఇన్నింగ్స్‌లలో కలిపి 161 పరుగులు చేసింది. అదీ 166 స్ట్రయిక్ రేట్‌తో కావడం విశేషం. మరోసారి షఫాలీ ఇచ్చే ఆరంభం జట్టుకు కీలకం కానుంది. జెమీమా రోడ్రిగ్స్ (85 పరుగులు), దీప్తి శర్మ (83 పరుగులు) కొంత వరకు ఫర్వాలేదనిపించారు కానీ తొలి స్థానంలో ఉన్న షఫాలీకి వీరిద్దరికి మధ్య పరుగుల్లో చాలా అంతరం ఉంది. అయితే అన్నింటికి మించి భారత్‌ను ఆందోళనకు గురి చేస్తున్న అంశం ఇద్దరు టాప్ బ్యాటర్లు స్మృతి మంధాన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ల ఆట. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో అద్భుతంగా ఆడిన అనుభవంతో స్మృతి ఈసారి వరల్డ్ కప్‌లో భారత్‌ను నడిపిస్తుందని భావిస్తే ఆమె పూర్తిగా నిరాశపర్చింది. 3 మ్యాచ్‌లలో కలిపి 38 పరుగులే చేసింది. ఇక హర్మన్ కౌర్ మరీ ఘోరం. అటు వన్డేలు, ఇటు టి20ల్లో పలు చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడిన హర్మన్ ఈ మెగా టోర్నీలో పూర్తిగా చేతులెత్తేసింది. ఆమె వరుసగా 2, 8, 1, 15 పరుగులు మాత్రమే చేయగలిగింది. సెమీఫైనల్లోనైనా వీరిద్దరు తమ స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చాల్సి ఉంది. కేవలం షఫాలీ బ్యాటింగ్‌పైనే ఆధారపడితే కీలక మ్యాచ్‌లో భారత్‌కు ఎదురు దెబ్బ తగలవచ్చు. బౌలింగ్‌లో స్పిన్నర్లే భారత్‌కు బలం. తుది జట్టులో శిఖా పాండే రూపంలో ఏకైక పేసర్ ఉన్నా విభిన్న శైలి గల స్పిన్నర్లే ఆటను శాసిస్తున్నారు. లెగ్ స్పిన్నర్ పూనమ్ యాదవ్, లెఫ్టార్మ్ స్పిన్నర్లు రాధా యాదవ్, రాజేశ్వరి గైక్వాడ్, ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మలతో బౌలింగ్ పటిష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పూనమ్ స్పిన్‌ను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు శక్తికి మించిన పనిగా మారింది. శిఖా పాండే కూడా చక్కటి ప్రదర్శన కనబర్చింది. ఈ ఐదుగురు బౌలర్ల ఎకానమీ ప్రపంచకప్‌లో 6 దాటకపోవడం విశేషం. గాయాల సమస్య లేదు కాబట్టి శ్రీలంకతో చివరి లీగ్ ఆడిన తుది జట్టునే మార్పుల్లేకుండా భారత్ కొనసాగించనుంది. 2018 ప్రపంచకప్ సెమీస్‌లో ఓడిన జట్టులో ఆడిన ఏడుగురు ప్లేయర్లు ఇప్పుడు భారత జట్టు తరపున మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

వర్షం పడితే ఫైనల్‌కు భారత్...

రిజర్వ్ డే అభ్యర్థనను తిరస్కరించిన ఐసీసీ

ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌ల కోసం రిజర్వ్ డే ఉంచాలంటూ ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు (సీఏ) చేసిన విజ్ఞప్తిని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తోసి పుచ్చింది. స్థానిక వాతావరణ శాఖ సూచన ప్రకారం గురువారం రోజంతా వర్ష సూచన ఉంది. దాంతో కీలకమైన పోరు కాబట్టి రిజర్వ్ డే ఉంటే బాగుంటుందని సీఏ భావించింది. 'టోర్నీ ప్రారంభానికి ముందు అంగీకరించిన నిబంధనల్లో రిజర్వ్ డే ప్రస్తావన లేదు కాబట్టి ఇప్పుడు కుదరదు' అని ఐసీసీ తేల్చి చెప్పింది. సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే పెడితే టోర్నీ వ్యవధి మరింత పెరుగుతుందని, ఇది అనవసరపు ఇబ్బందికి దారి తీస్తుందని కూడా ఐసీసీ వెల్లడించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం వర్షం పడితే పిచ్, మైదానం పరిస్థితులను బట్టి రిఫరీ నిర్ణయం తీసుకుంటారు. కనీసం ఒక్కో జట్టు 10 ఓవర్ల చొప్పున ఆడే అవకాశం ఉంటేనే మ్యాచ్ కొనసాగిస్తారు. అంతకంటే తక్కువ ఓవర్లే సాధ్యమైతే మ్యాచ్ రద్దయినట్లే. ఇదే జరిగితే గ్రూప్‌లో పాయింట్ల పరంగా అగ్రస్థానంలో నిలిచిన భారత్, దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరుకుంటాయి.

రెండో సెమీస్ కూడా...

తొలి మ్యాచ్ ముగిసిన తర్వాత డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య రెండో సెమీస్ జరుగుతుంది. గ్రూప్ 'బి'లో సఫారీ జట్టు అజేయంగా నిలవగా... ఆసీస్ మాత్రం భారత్ చేతిలో ఓడింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం గం. 1.30 నుంచి ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

నికెర్క్

మెగ్ లానింగ్

500 మ్యాచ్‌లు...10 వేల పరుగులు

కీరన్ పొలార్డ్ అరుదైన ఘనత

వెస్టిండీస్ విధ్వంసక ఆటగాడు కీరన్ పొలార్డ్ అరుదైన మైలురాయిని దాటాడు. బుధవారం శ్రీలంకతో జరిగిన టి20 మ్యాచ్ అతని టి20 కెరీర్‌లో 500వది కావడం విశేషం. టి20 ఫార్మాట్‌లో ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా అతను నిలిచాడు. ఈ మ్యాచ్‌లో 15 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 పరుగులు చేసిన పొలార్డ్... సరిగ్గా అదే స్కోరు వద్ద టి20ల్లో 10 వేల పరుగులు కూడా పూర్తి చేసుకోవడం విశేషం. ఉదాన బౌలింగ్‌లో సిక్సర్‌తో ఈ రికార్డు చేరుకున్న అతను... క్రిస్ గేల్ (13,296) తర్వాత ఈ ఘనత అందుకున్న రెండో ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 500 టి20 మ్యాచ్‌లలో 150.57 స్ట్రయిక్ రేట్‌తో 10,000 పరుగులు చేసిన పొలార్డ్... 280 వికెట్లు కూడా పడగొట్టాడు. 1 సెంచరీ, 49 అర్ధసెంచరీలు చేశాడు.

పొలార్డ్ టి20 కెరీర్ విశేషాలు కొన్ని:

23 ఆడిన టి20 టోర్నీ ఫైనల్స్ సంఖ్య

17 వెస్టిండీస్ సహా ఆడిన జట్ల సంఖ్య

13 విజయంలో భాగమైన టైటిల్స్ సంఖ్య (6 వేర్వేరు జట్ల తరపున)

170 అత్యధికంగా ముంబై ఇండియన్స్‌కు ఆడిన మ్యాచ్‌లు

6 ముంబై తరపు టైటిల్స్ (4 ఐపీఎల్, 2 చాంపియన్స్ లీగ్)

2012 టి20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడు

ఎమ్మెస్కే వారసుడిగా సునీల్ జోషి

సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా భారత మాజీ స్పిన్నర్

ముంబై: ఓ తెలుగు జట్టు మాజీ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ చీఫ్ సెలక్టర్ పదవీకాలం ముగియగా... ఇప్పుడు అతని స్థానంలో మరో తెలుగు జట్టుతో అనుబంధం ఉన్న ఆటగాడు సునీల్ జోషి సెలక్షన్ కమిటీకి కొత్త చైర్మన్‌గా వచ్చాడు. 49 ఏళ్ల సునీల్ జోషి గతంలో హైదరాబాద్ రంజీ జట్టు హెడ్ కోచ్‌గా పని చేశాడు. మదన్‌లాల్, ఆర్పీ సింగ్, సులక్షణా నాయక్‌లతో కూడిన క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా భారత మాజీ స్పిన్నర్ సునీల్ జోషి (సౌత్‌జోన్)ని ఎంపిక చేయగా... ఈ ఎంపికకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆమోదముద్ర వేసింది. సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా జోషి సిఫారసును బోర్డు ధ్రువీకరించిందని బీసీసీఐ కార్యదర్శి జై షా తెలిపారు. సెంట్రల్ జోన్ నుంచి ఖాళీ అయిన స్థానంలో మాజీ భారత పేస్ బౌలర్, 42 ఏళ్ల హర్వీందర్ సింగ్‌కు అవకాశమిచ్చారు. ఎమ్మెస్కేతో పాటు గగన్ ఖోడా (సెంట్రల్ జోన్) పదవీ కాలం కూడా ముగిసింది. ఐదుగురు సభ్యుల కమిటీలో ఇప్పటికే జతిన్ పరంజపే (వెస్ట్ జోన్), దేవాంగ్ గాంధీ (ఈస్ట్ జోన్), శరణ్‌దీప్ సింగ్ (నార్త్ జోన్)లు ఉండగా... కొత్తవారు త్వరలోనే బాధ్యతలు చేపడతారు. భారత మాజీ క్రికెటర్లు నయన్ మోంగియా, అజిత్ అగార్కర్ సహా మొత్తం 40 మంది సెలక్టర్ల పదవులకు దరఖాస్తు చేసుకోగా... ఇందులో నుంచి సునీల్ జోషి, హర్వీందర్, వెంకటేశ్ ప్రసాద్, రాజేశ్ చౌహాన్, శివరామకృష్ణన్‌లను తుది జాబితాకు ఎంపిక చేశారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించాక చైర్మన్, సెలక్టర్‌ను ఖరారు చేశారు. 'సెలక్షన్ కమిటీ కోసం అత్యుత్తమ వ్యక్తుల్నే ఎంపిక చేశాం. జోషి, హర్వీందర్‌లు సరైన దృక్పథంతో ఉన్నారు. ఇంటర్వ్యూలో వాళ్లిద్దరు వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా సూటిగా స్పష్టంగా ఉన్నాయి' అని సీఏసీ చైర్మన్ మదన్ లాల్ తెలిపారు. సీఏసీకి చాలా దరఖాస్తులే వచ్చాయని, అందరి పేర్లను పరిశీలించాకే తుది జాబితాను సిద్ధం చేశామన్నారు. ఈ ప్రక్రియలో బీసీసీఐ అధ్యక్షుడు గంగూలీ సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చాడని చెప్పారు. చైర్మన్ సునీల్ జోషి, సెలక్టర్ హర్వీందర్‌లు నాలుగేళ్ల పాటు పదవిలో ఉంటారు.

జోషి తెలుసుగా...

సునీల్ జోషి అంటే గొప్పగా గుర్తొచ్చే ప్రదర్శన సఫారీ పైనే! నైరోబీలో 1999లో జరిగిన వన్డే టోర్నీలో జోషి 10-6-6-5 బౌలింగ్ ప్రదర్శనతో భారత్ 8 వికెట్లతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. 1996 నుంచి 2001 వరకు సాగిన స్వల్ప కెరీర్‌లో జోషి 15 టెస్టులాడి 41 వికెట్లు, 69 వన్డేలు ఆడి 69 వికెట్లను పడగొట్టాడు. హైదరాబాద్ రంజీ కోచ్‌గా వ్యవహరించిన జోషికి బంగ్లాదేశ్ జాతీయ జట్టు సహాయ సిబ్బందిలో పనిచేసిన అనుభవం కూడా ఉంది. మాజీ పేసర్ హర్వీందర్‌ది కూడా స్వల్ప కాలిక కెరీరే! 1998 నుంచి 2001 వరకు కేవలం నాలుగేళ్లే టీమిండియా సభ్యుడిగా ఉన్న ఈ మాజీ సీమర్ మూడే టెస్టులు, 16 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 4, వన్డేల్లో 24 వికెట్లు తీశాడు.



సునీల్ జోషి

హర్వీందర్

వెస్టిండీస్ విజయం

పల్లెకెలె: శ్రీలంకతో జరిగిన తొలి టి20లో విండీస్ 25 పరుగులతో గెలిచింది. సిమన్స్ (51 బంతుల్లో 67 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీ సహాయంతో తొలుత విండీస్ 4 వికెట్లకు 196 పరుగులు చేయగా... అనంతరం లంక 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. కుశాల్ పెరీరా (38 బంతుల్లో 66; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మినహా అంతా విఫలమయ్యారు. ఒషాన్ థామస్ (5/28) పవర్‌ప్లేలోనే ఐదు వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు.

'టోక్యో' బెర్త్‌కు విజయం దూరంలో...

క్వార్టర్స్‌లో సాక్షి, సిమ్రన్‌జిత్

అమ్మాన్ (జోర్డాన్): మరో విజయం సాధిస్తే భారత మహిళా బాక్సర్లు సాక్షి చౌధరీ, సిమ్రన్‌జిత్ కౌర్ టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో సాక్షి (57 కేజీలు), సిమ్రన్‌జిత్ (60 కేజీలు) క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో సాక్షి 3-2తో నాలుగో సీడ్, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత నిలావన్ టెచాసుయెప్ (థాయ్‌లాండ్)పై సంచలన విజయం సాధించగా... సిమ్రన్‌జిత్ 5-0తో రిమ్మా వొలోసెంకో (కజకిస్తాన్)ను ఓడించింది.

భారత్ బోణీ

దుబాయ్: ఫెడ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్‌కు తొలి విజయం లభించింది. ఉజ్బెకిస్తాన్‌తో బుధవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో రుతుజా భోసలే 2-6, 6-2, 7-5తో అక్‌గుల్ అమన్‌ముర దోవాను ఓడించగా... రెండో మ్యాచ్‌లో భారత నంబర్‌వన్ అంకిత రైనా 7-5, 6-1తో సబీనా షరిపోవాపై గెలిచింది.

ప్రపంచ చాంపియన్‌కు హారిక షాక్

లుసానే : 'ఫిడే' మహిళల గ్రాండ్‌ప్రి టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక అద్భుత ప్రదర్శన చేసింది. బుధవారం జరిగిన మూడో రౌండ్ గేమ్‌లో తెల్లపావులతో ఆడిన హారిక 54 ఎత్తుల్లో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ జూ వెన్‌జున్‌ను ఓడించింది.

ఐపీఎల్ ఫ్రైజ్‌మనీలో భారీ కోత

గత విజేతకు రూ. 20 కోట్లు ఇస్తే... ఈ సారి రూ. 10 కోట్లే!

న్యూఢిల్లీ: ఖర్చులు తగ్గించే పనిలో పడిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రైజ్‌మనీపై కఠిన నిర్ణయమే తీసుకుంది. మొత్తం ఫ్రైజ్‌మనీ నిధిని సగానికి సగం తగ్గించేసింది. గతంలో ఈ మొత్తం రూ. 50 కోట్లు కాగా... ఇప్పుడు రూ. 25 కోట్లకు తగ్గింది. అంటే ఏడాది క్రితం డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ రూ. 20 కోట్లు అందుకుంటే. తాజా విజేత పొందేది రూ. 10 కోట్లే అన్నమాట. రన్నరప్ జట్టుకు రూ.12 కోట్ల 50 లక్షలకు బదులుగా రూ. 6 కోట్ల 25 లక్షలు దక్కుతుంది. ప్లే-ఆఫ్స్‌కు చేరిన మరో రెండు జట్లకు రూ. 4 కోట్ల 30 లక్షలు (గతంలో రూ.6 కోట్ల 25 లక్షల చొప్పున) అందజేస్తారు. ఫ్రైజ్‌మనీ తగ్గింపు నిర్ణయాన్ని బోర్డు ఇది వరకే ఫ్రాంచైజీ యాజమాన్యాలకు తెలియజేసింది. అయితే ఐపీఎల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఆయా రాష్ట్ర సంఘాలకు నిర్వహణ వ్యయాన్ని పెంచింది. ఒక్కో మ్యాచ్ నిర్వహణకు రూ. 30 లక్షలు చెల్లించే బోర్డు... ఇకపై రూ.50 లక్షలు చెల్లించనుంది.

ఫైనల్లో సౌరాష్ట్ర

రాజ్‌కోట్: కెప్టెన్ జైదేవ్ ఉనాద్కట్ (7/56) అద్భుత బౌలింగ్‌తో సౌరాష్ట్ర జట్టు వరుసగా రెండో ఏడాది దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో ఫైనల్‌కు చేరింది. మాజీ చాంపియన్ గుజరాత్‌తో బుధవారం ముగిసిన ఐదు రోజుల సెమీఫైనల్ మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు 92 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. 327 పరుగుల లక్ష్యంతో... ఓవర్‌నైట్ స్కోరు 7/1తో ఆట చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన గుజరాత్‌ను జైదేవ్ ఉన్కాదట్ దెబ్బ తీశాడు. జైదేవ్ ధాటికి గుజరాత్ రెండో ఇన్నింగ్స్‌లో 72.2 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. పార్థివ్ పటేల్ (148 బంతుల్లో 93; 13 ఫోర్లు), చిరాగ్ గాంధీ (139 బంతుల్లో 96; 16 ఫోర్లు) త్రుటిలో సెంచరీలు కోల్పోయారు. వీరిద్దరిని జైదేవ్ ఉనాద్కట్ అవుట్ చేశాడు. ఈనెల 9 నుంచి రాజ్‌కోట్‌లో మొదలయ్యే ఫైనల్లో బెంగాల్‌తో సౌరాష్ట్ర తలపడుతుంది.

epaper.sakshi.com

సాక్షి బిజినెస్
గురువారం
5-3-2020
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
214	52
38,409	11,251

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

నాస్‌డాక్	8,840	155
డోజోన్స్	26,529	612
ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,816	97
డాక్స్	12,127	142
షాంఘై	3,012	19
నికాయ్	21,100	17

అమెరికా, బ్రిటన్, జర్మనీ, చైనా, జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	72.55	74.20
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	92.43	95.64
€	యూరో	ఎస్‌బీఐ	80.42	83.36
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	67.10	69.61
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	47.38	49.53
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	51.97	53.75
SAR	సౌదీ రియాల్	ఫామ్‌కుక్	18.85	20.17
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామ్‌కుక్	19.57	20.60
¥	చైనా యువాన్	ఫామ్‌కుక్	9.56	11.09

క్రిప్టోకరెన్సీపై ఆర్‌బీఐ 'నిషేధం' ఎత్తివేత

- బ్యాంకులు క్రిప్టో సంబంధ సేవలు అందించవచ్చు
- సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ: వివాదాస్పద క్రిప్టోకరెన్సీ అంశంపై సుప్రీం కోర్టు బుధవారం కీలక తీర్పునిచ్చింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు.. ఈ కరెన్సీలకు సంబంధించిన సేవలను అందించవచ్చని పేర్కొంది. ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ 2018లో జారీ చేసిన సర్క్యులర్‌ను పక్కన పెట్టింది. క్రిప్టోకరెన్సీలపై ఆర్‌బీఐ 'నిషేధా'న్ని సవాల్ చేస్తూ .. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎంఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఓవైపు వర్చువల్ కరెన్సీలను నిషేధించలేదని ఆర్‌బీఐ చెబుతోందని, మరోవైపు అనేక కమిటీలు వేసినా కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోలేకపోతోందని.. ఈ నేపథ్యంలో క్రిప్టోకరెన్సీలపై రిజర్వ్ బ్యాంక్ సర్క్యులర్ సరికాదని జస్టిస్ ఆర్ ఎఫ్ నారిమన్ సారథ్యంలోని త్రిసభ్య బెంచ్ ఉత్తర్వులిచ్చింది.

వివరాల్లోకి వెడితే.. బిట్‌కాయిన్ల వంటి వర్చువల్ కరెన్సీలతో ఆర్థిక నష్టాలతో పాటు అనేక రిస్కులు పొంచి ఉన్నాయని 2013లో ఆర్‌బీఐ హెచ్చరించింది. ఆ తర్వాత 2018 ఏప్రిల్ 6న మరో కీలక సర్క్యులర్ జారీ చేసింది. దీని ప్రకారం వర్చువల్ కరెన్సీ లావాదేవీలు జరిపే ఎవరికీ సర్వీసులు అందించరాదంటూ తన పరిధిలో పనిచేసే బ్యాంకులు, ఆర్థిక సంస్థలను ఆదేశించింది. దీంతో క్రిప్టోకరెన్సీలపై నిషేధం విధించినట్లయింది. దీన్ని సవాలు చేస్తూ 2018 జూలై 3న ఐఎంఏఐ.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఎకానమీపై క్రిప్టోకరెన్సీల ప్రభావాల గురించి గతంలో అధ్యయనాలేమీ జరగలేదని, కేవలం నైతికత ప్రాతిపదికగా ఆర్‌బీఐ వీటిని నిషేధించిందని వాదించింది. అయితే, ఆర్‌బీఐ సర్క్యులర్‌పై స్టే విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ఆర్‌బీఐ, కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర సమాచార..సాంకేతిక శాఖను ఆదేశించింది. ఈ కేసులోనే తాజా తీర్పునిచ్చింది.

బంగారం రూ.44,000 పైకి..

- ఒకేరోజు రూ.1,000కి పైగా దూసుకెళ్లిన ధర
- అంతర్జాతీయ పరుగు, రూపాయి బలహీనత నేపథ్యం

ముంబై: ఒకవైపు అంతర్జాతీయంగా పసిడి పరుగు, మరోవైపు దేశీయంగా డాలర్ మారకంలో రూపాయి విలువ బలహీనత, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్‌తో దేశంలో బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. బుధవారం పలు పట్టణాల స్పాట్ మార్కెట్లలో పసిడి 99.9 స్వచ్ఛత 10 గ్రాములు ధర రూ.1,000కుపైగా పెరిగి రూ.44,000 దాటిపోయింది. న్యూఢిల్లీలో ధరలు రూ.1,155 ఎగసి, రూ. 44,383కు చేరింది. వెండి ధర కూడా కేజీకి రూ.50,000 కొంచెం అటు ఇటూ పలుకుతుండడం గమనార్హం. ప్రపంచ వృద్ధికి కోవిడ్-19 భయాలు, దీనితో తమ పెట్టుబడులకు బంగారాన్ని సురక్షిత సాధనంగా ఇన్వెస్టర్లు భావిస్తుండడం, దీనికితోడు వృద్ధికి బలాన్ని ఇవ్వడానికి అమెరికా ఫెడ్‌సహా పలు సెంట్రల్ బ్యాంకులు సరళతర ద్రవ్య విధానాలను అవలంభిస్తుండడం వంటి అంశాలు పసిడికి అంతర్జాతీయంగా బలాన్ని ఇస్తున్నాయి.

రూపాయి... 17 నెలల కనిష్టం

ఇదిలావుండగా, ఇంటర్ బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ మారకంలో రూపాయి విలువ బుధవారం మరో 20 పైసలు నష్టపోయి.. 73.39 వద్ద ముగిసింది. ఇది 17 నెలల కనిష్ట స్థాయి. ట్రేడింగ్ మొదట్లో 72.90 వద్ద ప్రారంభమైన రూపాయి, 74 పైసల కనిష్ట-గరిష్ట స్థాయిల మధ్య తిరగడం గమనార్హం. బుధవారం ఒక దశలో 73.64 స్థాయినీ చూసింది. 2018 అక్టోబర్ 9న రూపాయి చరిత్రాత్మక కనిష్ట స్థాయి 74.39 వద్ద ముగిసింది. తర్వాత పలు సానుకూలతలతో క్రమంగా కీలక నిరోధం 68.50 వద్దకు చేరింది. అయితే ఇక్కడ నుంచి ఏ దశలోనూ మరింత బలపడలేకపోయింది.

బాకీలు వెంటనే కట్టేయండి

టెలికం కంపెనీలకు డాట్ లేఖ

న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏజీఆర్ సంబంధ మిగతా బాకీలను కూడా వెంటనే కట్టేయాలంటూ టెల్కోలను కేంద్రం ఆదేశించింది. భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పాటు ఇతర ఆపరేటర్లకు టెలికం శాఖ (డాట్) ఈ మేరకు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'మరింత జాప్యం లేకుండా' మిగతా బకాయిలు చెల్లించడంతో పాటు స్వీయ మదింపు గణాంకాలు తదితర వివరాలు కూడా సమర్పించాలని డాట్ సూచించినట్లు వివరించాయి. సవరించిన స్థూల ఆదాయం (ఏజీఆర్) ఫార్ములాకు అనుగుణంగా డాట్ లెక్కల ప్రకారం లైసెన్సు ఫీజు, స్పెక్ట్రం యూసేజీ చార్జీల బాకీల కింద టెల్కోలు దాదాపు రూ. 1.47 లక్షల కోట్లు కట్టాల్సి ఉంది. అయితే, తమ స్వీయ మదింపు ప్రకారం డాట్ చెబుతున్న దానికంటే తాము కట్టాల్సినది చాలా తక్కువే ఉంటుందని టెల్కోలు చెబుతున్నాయి. ఇప్పటి దాకా రూ. 26,000 కోట్లు మాత్రమే చెల్లించాయి.

పీఎస్‌యూలకు మినహాయింపు..

ఏజీఆర్ బాకీల కేసు నుంచి టెలికంయేతర ప్రభుత్వ రంగ సంస్థలను సుప్రీం కోర్టు తప్పించినట్లు సమాచార శాఖ సహాయ మంత్రి సంజయ్ ధోత్రే పార్లమెంటుకు తెలియజేశారు. తగు వేదికల ద్వారా దీన్ని పరిష్కరించుకోవాలని అత్యున్నత న్యాయస్థానం సూచించినట్లు రాతపూర్వక సమాధానంలో ఆయన పేర్కొన్నారు. సొంత అవసరాల కోసం తీసుకున్న స్పెక్ట్రంలో కొంత భాగాన్ని థర్డ్ పార్టీలకు ఇవ్వడం ద్వారా ఆదాయం ఆర్జించాయన్న ఉద్దేశంతో గెయిల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు ఏజీఆర్‌పరంగా రూ. 2.7 లక్షల కోట్లు కట్టాలంటూ డాట్ ఆదేశించిన సంగతి తెలిసిందే.

విదేశాల్లో నేరుగా లిస్టింగ్..

- దేశీ సంస్థలకు అవకాశం
- ఎయిరిండియాలో ఎన్నారైలకి 100% వాటాలకు అనుమతులు
- కంపెనీల చట్టంలో 72 సవరణలు
- క్యాబినెట్ నిర్ణయాలు

న్యూఢిల్లీ: దేశీ కంపెనీలు విదేశీ ఎక్స్ఛేంజీల్లో నేరుగా లిస్టయ్యే ప్రతిపాదనకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఇందుకు అనుగుణంగా కంపెనీల చట్టం, 2013కి సవరణలు చేయనుంది. మరోవైపు, ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియాలో ప్రవాస భారతీయులు (ఎన్నారై) 100 శాతం వాటాలు కొనుగోలు చేసేందుకు అనుమతులివ్వాలని కేంద్రం నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం కొన్ని భారతీయ సంస్థల షేర్లు విదేశీ ఎక్స్ఛేంజీల్లో ట్రేడవుతున్నప్పటికీ.. అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్ (ఏడీఆర్), గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్ (జీడీఆర్) రూపంలో లిస్టయి ఉంటున్నాయి. నేరుగా విదేశాల్లో లిస్టింగ్ అవకాశం లభించిన పక్షంలో ఆయా సంస్థలు విస్తృత స్థాయిలో నిధులు సమీకరించుకునేందుకు మరిన్ని మార్గాలు లభించడంతో పాటు.. దేశంలోకి మరింతగా పెట్టుబడులు రావడానికి ఆస్కారం ఉండగలదని కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ తెలిపారు.

దేశీ లిస్టెడ్, అన్‌లిస్టెడ్ కంపెనీలు కూడా విదేశాల్లో లిస్టయ్యేందుకు వెసులుబాటునిచ్చేలా కంపెనీల చట్టంలో తగు మార్పులు చేయనున్నట్లు కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ తెలిపారు. ఇది పూర్తిగా అమల్లోకి వచ్చేందుకు కొన్ని నెలలు పడుతుందని.. త్వరలో నియమ, నిబంధనలను నోటిఫై చేస్తామన్నారు. అటు కంపెనీల చట్టంలో 72 సవరణలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జైలు శిక్షల్లాంటి క్రిమినల్ చర్యల నిబంధనలను తొలగిస్తామని, పెనాల్టీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

ఏప్రిల్ నుంచి బ్యాంకుల విలీనం అమల్లోకి..

ప్రభుత్వ రంగంలోని 10 బ్యాంకులను నాలుగు కింద విలీనం చేసే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. భారీ స్థాయికి చేరడం ద్వారా మెగా బ్యాంకులు.. ఇటు దేశీయంగాను, అటు అంతర్జాతీయంగాను మరింతగా పోటీపడగలవని, వ్యయాలు తగ్గించుకోగలవని ఆమె పేర్కొన్నారు. విలీనంతో ప్రభుత్వ రంగంలో ఏడు భారీ బ్యాంకులు, అయిదు చిన్న స్థాయి బ్యాంకులు మిగలనున్నాయి. కన్సాలిడేషన్ ప్రణాళిక ప్రకారం ఆంధ్రా బ్యాంకు.. కార్పొరేషన్ బ్యాంకును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయనున్నారు. అలాగే, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ .. యునైటెడ్ బ్యాంక్‌ను పంజాబ్ నేషనల్ బ్యాంకులో, సిండికేట్ బ్యాంకును కెనరా బ్యాంకులో, అలహాబాద్ బ్యాంకును ఇండియన్ బ్యాంకులో కలపనున్నారు.

ఎయిరిండియాలో 49%గానే విదేశీ ఎయిర్‌లైన్స్ వాటాలు..

భారీ రుణాలు, నష్టాల భారంతో అమ్మకానికి వచ్చిన ఎయిరిండియాలో ఎన్నారైల పెట్టుబడుల పరిమితిని 100%కి పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో విదేశీ ఎయిర్‌లైన్స్ సహా ఇతరత్రా విదేశీ సంస్థలు.. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఎయిరిండియాలో 49%కి మించి వాటాలు కొనుగోలు చేయడానికి ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. తద్వారా ఎయిరిండియా నియంత్రణాధికారాలు భారతీయుల చేతుల్లోనే ఉండేలా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం భారత్‌లో ఇతరత్రా ప్యాసింజర్ ఎయిర్‌లైన్స్‌లో ఎన్నారైలు ఆటోమేటిక్ పద్ధతిలో 100% వాటాలు కొనుగోలు చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ.. ఎయిరిండియాలో మాత్రం 49%కి మాత్రమే అనుమతులున్నాయి. ఎయిరిండియా విషయంలో ఇదొక మైలురాయిలాంటి నిర్ణయంగా జవదేకర్ చెప్పారు. కంపెనీ ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లినా.. ప్రయాణికులకు యథాప్రకారం మెరుగైన సేవలు అందిస్తుందని, పెట్టుబడి అవకాశాలు పెంచుకోగలదని ఆయన తెలిపారు.

ఫిబ్రవరిలో సేవలు బాగున్నాయ్!

సూచీ ఏడేళ్ల గరిష్టం 57.5కు అప్



న్యూఢిల్లీ: సేవల రంగం ఫిబ్రవరిలో గణనీయ పురోగతిని సాధించింది. ఐహెచ్ఎస్ మార్కిట్ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ ఫిబ్రవరిలో ఏకంగా 57.5కు చేరింది. గడచిన ఏడేళ్లలో ఈ స్థాయి పురోగతి నమోదుకాలేదు. 2013 తర్వాత ఈ స్థాయి పెరుగుదల నమోదుకావడం ఇదే తొలిసారి. జనవరిలో ఈ సూచీ 55.5 వద్ద ఉంది. ఫిబ్రవరి వరకూ గడచిన ఐదు నెలల్లో సేవల రంగం సూచీ అప్‌ట్రెండ్‌లో ఉంది. వ్యాపార ఆర్డర్లు పెరగడం, ఎగుమతుల డిమాండ్ బాగుండడం, వ్యాపార విశ్వాసం బలోపేతం వంటి అంశాలు దీనికి కారణం.

తయారీ- సేవలు కలిసినా... అప్‌ట్రెండే!

ఇదిలావుండగా, ఫిబ్రవరిలో తయారీ, సేవల రంగాలు కలగలిపిన కాంపోజిట్ పీఎంఐ అవుట్‌పుట్ ఇండెక్స్ 57.6గా నమోదయ్యింది. జనవరిలో ఇది 56.3 వద్ద ఉంది. ప్రైవేటు రంగ వ్యాపార క్రియాశీలత ఎనిమిదేళ్ల గరిష్ట స్థాయిలో ఉందని గణాంకాలు పేర్కొంటున్నాయి. ఐహెచ్ఎస్ మార్కిట్ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ ప్రకారం సూచీ 50 పైన ఉంటే అది వృద్ధి ధోరణిగా పరిగణించడం జరుగుతుంది. ఆ దిగువకు పడిపోతేనే క్షీణతగా భావిస్తారు.

ఫ్లిప్‌కార్ట్‌పై సీసీఐ దర్యాప్తును ఆదేశించిన ఎన్‌సీఎల్‌ఏటీ

న్యూఢిల్లీ: ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌పై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)ను నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) ఆదేశించింది. సీసీఐ తన డైరెక్టర్ జనరల్ (డీజీ) చేత ఈ దర్యాప్తును జరిపించాలని బుధవారం సూచించింది. జస్టిస్ ఎస్.జే ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం.. సీసీఐ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టి, తాజా దర్యాప్తునకు ఆదేశించింది. ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అన్‌ఫెయిర్ ప్రాక్టీసెస్‌కు పాల్పడిందని అఖిల భారత ఆన్‌లైన్ వెండార్స్ అసోసియేషన్ (ఏఐఓవీఏ) 2018 నవంబర్‌లో సీసీఐను ఆశ్రయించిన విషయం తెలిసిందే కాగా.. ఈ వాదనలో నిజం లేదని తేల్చింది. అయితే, ఈ విషయమై కేసు ఎన్‌సీఎల్‌ఏటీ వరకు వెళ్లగా.. డీజీ చేత పూర్తిస్థాయి దర్యాప్తు చేయించాలని ఆదేశించింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ద్వారా చిన్న వర్తకులు నేరుగా వినియోగదారులకు వస్తువులను విక్రయించాల్సి ఉండగా.. ఇందుకు భిన్నంగా క్లౌడ్‌టైల్, డబ్ల్యూఎస్ రిటైల్ వంటి పెద్ద వర్తకులు, సప్లయర్లతో కుమ్మక్కై విక్రయాలు నిర్వహించేందుకు ఫ్లిప్‌కార్ట్ అవకాశం కల్పించిందని ఏఐఓవీఏ ఆరోపిస్తోంది.

'కరోనా'పై సెబీ అప్రమత్తం

ముంబై: క్యాపిటల్ మార్కెట్లపై కరోనా వైరస్ ఎలాంటి ప్రభావం చూపుతుందో అనే విషయమై సెబీ అంతర్గతంగా మదింపు చేస్తోంది. కరోనా వైరస్ గురించి, అది మార్కెట్‌పై చూపగల ప్రభావం గురించి సెబీకి తగిన అవగాహన ఉందని సెబీ హోల్-టైమ్ మెంబర్ ఎస్.కె. మోహంతి పేర్కొన్నారు. అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని వివరించారు. ఆసోచామ్ ఇక్కడ నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్(రీట్స్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (ఇన్విట్)లకు సంబంధించి డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్(డీడీటీ) విషయమై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని హామీ ఇచ్చారు.



భారత్ భవిష్యత్తు భేష్

కితాబిచ్చిన బ్లాక్‌స్టోన్ బాస్

ముంబై: ఇతర దేశాలతో పోల్చితే భారత్ తమకు మంచి ఫలితాలనందించిందని అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం, బ్లాక్‌స్టోన్ వెల్లడించింది. భవిష్యత్తులో కూడా ఇదే జోరు కొనసాగగలదన్న ఆశాభావాన్ని ఆ సంస్థ చైర్మన్, సీఈఓగా కూడా వ్యవహరిస్తున్న స్టీఫెన్ ఏ స్వార్జ్‌మాన్ వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భారత్ దూసుకుపోతుందని వ్యాఖ్యానించారు. ఎంపిక చేసిన మీడియా వర్గాలతో ఆయన ఇక్కడ ముచ్చటించారు. 2006లో భారత్‌కు వచ్చానని, అప్పటి భారత్‌కు, ఇప్పటి భారత్‌కు చాలా తేడా ఉందని వివరించారు. బ్యాంకింగ్ రంగ సమస్యలు ఉన్నప్పటికీ, మంచి జోరు చూపిస్తోందని పేర్కొన్నారు.

భారత విద్యారంగం పనితీరు బాగా ఉందని స్టీఫెన్ కితాబిచ్చారు. ప్రతి ఏడాది అమెరికాలో కంటే ఏడు రెట్లు అధికంగా ఇంజినీర్లు తయారవుతున్నారని, విస్తారమైన వృద్ధికి అవకాశాలున్నాయని వివరించారు. 2005 నుంచి భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ 15 ఏళ్లలో 40 కంపెనీల్లో 1,550 కోట్ల డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. ఒక్క గత ఏడాదిలోనే 600 కోట్ల డాలర్ల మేర ఇన్వెస్ట్ చేసింది. కాగా 30 ఏళ్ల క్రితం 4 లక్షల డాలర్లతో ఆరంభమైన బ్లాక్‌స్టోన్ సంస్థ ఇప్పుడు 57,200 కోట్ల డాలర్ల దిగ్గజంగా ఎదిగింది.

ఏపీలో 'సాలోమ్' ఉత్పత్తుల తయారీ...

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: పవర్ సొల్యూషన్స్ రంగంలో ఉన్న తైవాన్‌కు చెందిన ప్రముఖ సంస్థ సాలోమ్ ఎలక్ట్రిక్ ఉత్పత్తులు ఇక నుంచి ఆంధ్రప్రదేశ్‌లో తయారు కానున్నాయి. ఈ మేరకు అమర రాజా ఎలక్ట్రానిక్స్‌తో కంపెనీ బుధవారమిక్కడ చేతులు కలిపింది. అమర రాజాకు చెందిన చిత్తూరు ప్లాంటులో ఎక్స్‌టర్నల్ పవర్ సప్లైస్, బ్యాటరీ చార్జర్స్, వాల్ ప్లగ్ ఇన్ పవర్ సప్లైస్, కార్ చార్జర్స్, వెహికిల్ పవర్ అడాప్టర్స్, పవర్ బ్యాంక్స్, వైర్‌లెస్ చార్జర్స్ వంటివి తయారవుతాయి. మార్కెట్ అనుకూలిస్తే రానున్న రోజుల్లో తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్‌లో సొంత ప్లాంటు నెలకొల్పుతామని సాలోమ్ ఇండియా డైరెక్టర్ రాజ్‌కుమార్ చెప్పారు. తయారీ కేంద్రంతోపాటు మార్కెటింగ్‌కు రూ.100 కోట్ల వరకు వెచ్చించే అవకాశం ఉందన్నారు.

నౌకాశ్రయం ఉన్న చోటే ఓరియంట్ ఎలక్ట్రిక్ కొత్త ప్లాంట్

- ప్రభుత్వ విధానాలు, కార్మికుల నైపుణ్యతే ప్రధాన అంశాలు
- తొలి దశలో ఫ్యాన్ల తయారీ మాత్రమే
- ఓరియంట్ ఎలక్ట్రిక్ ఎండీ అండ్ సీఈఓ రాకేష్ ఖన్నా

కొత్త ఎయిర్ కూలర్లతో సలీల్ కపూర్(ఎడమ వ్యక్తి), రాకేష్ ఖన్నా

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సీకే బిర్లా గ్రూప్‌కు చెందిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ ఓరియంట్ ఎలక్ట్రిక్ దక్షిణాదిలో నూతన ప్లాంట్‌ను నెలకొల్పనుంది. ఇప్పటికే బోర్డ్ ఆమోదం పూర్తయిందని, ఎగుమతులకు వీలుగా ఉండే నౌకాశ్రయం ఉన్న రాష్ట్రంలోనే గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయించామని కంపెనీ సీఈఓ రాకేష్ ఖన్నా తెలిపారు. స్థానిక ప్రభుత్వ విధానాలు, కార్మికుల నైపుణ్యత, అందుబాటులో స్థల లభ్యత వంటివి ప్లాంట్ ఏర్పాటులో ప్రధాన అంశాలని ఆయన పేర్కొన్నారు. కొత్త ప్లాంట్‌లో తొలి దశలో ఫ్యాన్లను మాత్రమే ఉత్పత్తి చేస్తామని, ఆ తర్వాత ఎయిర్ కూలర్లు, ఇతర గృహోపకరణాల తయారీ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఓరియంట్ ఎలక్ట్రిక్‌కు కోల్‌కతా, ఫరీదాబాద్, నోయిడా, గౌహతీలో నాలుగు ప్లాంట్లున్నాయి. 40 అంతర్జాతీయ మార్కెట్లకు ఫ్యాన్లను ఎగుమతి చేస్తుంది.

మార్కెట్లోకి కొత్త ఎయిర్ కూలర్లు..

బుధవారమిక్కడ ఎనర్జీ ఇఫీషియన్సీ ఇన్వెర్టర్ ఎయిర్ కూలర్లను ప్రవేశపెట్టిన సందర్భంగా హోమ్ అప్లియెన్సెస్ బిజినెస్ హెడ్ సలీల్ కపూర్‌తో కలిసి రాకేష్ ఖన్నా విలేకరులతో మాట్లాడారు. ఈసీఎం టెక్నాలజీతో నడిచే ఈ కూలర్లతో 50 శాతం వరకు విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ఐవోటీ ఆధారిత ఈ ఎయిర్ కూలర్లను స్మార్ట్‌ఫోన్ లేదా అలెక్సాతో నియంత్రణ చేసుకోవచ్చు. 8 లీటర్ల నుంచి 105 లీటర్ల వరకు 54 రకాల ఎయిర్ కూలర్లున్నాయి. వీటి ధరల శ్రేణి రూ.5,190 నుంచి రూ.19,900 మధ్య ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో 25 శాతం మార్కెట్ వాటా..

దేశవ్యాప్తంగా ఏటా 29 లక్షల ఓరియంట్ ఎలక్ట్రిక్ ఎయిర్ కూలర్లు విక్రయమవుతుంటే.. ఇందులో 4.7 లక్షల యూనిట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనే జరుగుతున్నాయి. ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లు, గృహోపకరణాలు అన్ని కలిపి ఏపీ, తెలంగాణలో 18-19 శాతం మార్కెట్ వాటా ఉందని, రెండేళ్లలో 25 శాతం మార్కెట్ వాటాను లక్ష్యించామన్నారు. ఓరియంట్ ఎలక్ట్రిక్ నుంచి లైటింగ్, హోమ్ అప్లయెన్సెస్, స్విచ్ గేర్స్ వంటి ఉత్పత్తులు కూడా ఉన్నాయి. 450 నగరాల్లో సుమారు 4 వేల మంది డీలర్లు, 1.25 లక్షల రిటైల్ ఔట్‌లెట్లున్నాయి. త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లో సొంతంగా ఎక్స్‌క్లూజివ్ ఔట్‌లెట్లను తెరవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బెంగళూరు, ఎన్‌సీఆర్, చండీఘడ్ నగరాల్లో మాత్రమే ఉన్నాయి.

ఆరిక అభద్రతలో పట్టణ భారతం..

- వైద్యం, లైఫ్‌స్టయిల్ వ్యయాలపై ఆందోళన
- మ్యాక్స్ లైఫ్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ: గడిచిన ఏడాది కాలంగా బీమాపై అవగాహన పెరిగినప్పటికీ .. పట్టణ ప్రాంతాల ప్రజల్లో ఆర్థిక అభద్రత భావం తగ్గలేదు. రోజువారీ వైద్యం ఖర్చులు, జీవన విధానాన్ని కొనసాగించేందుకు అయ్యే వ్యయాలపై యువత మరింత ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు. బీమా సంస్థ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వహించిన సర్వేలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. 2019 డిసెంబర్ నుంచి 2020 జనవరి మధ్యకాలంలో 25 నగరాల్లో నిర్వహించిన ఈ సర్వేలో 7,014 మంది తమ అభిప్రాయాలు తెలియజేశారు. వీటిలో 6 మెట్రో నగరాలు, 9 ప్రథమ శ్రేణి నగరాలు, 10 ద్వితీయ శ్రేణి నగరాలు ఉన్నాయి. 25-55 ఏళ్ల మధ్య, సగటున రూ. 2 లక్షల పైగా కుటుంబ వార్షికాదాయం గల వారు, ఆర్థిక సాధనాలపై ఇతరులను ప్రభావితం చేయగలవారి అభిప్రాయాలను ఇందులో పరిగణనలోకి తీసుకున్నారు.

దీని ప్రకారం టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునే వారి సంఖ్య 700 బేసిస్ పాయింట్లు పెరిగి 28 శాతానికి చేరింది. టర్మ్ పాలసీల గురించి అవగాహన 1,000 బేసిస్ పాయింట్లు ఎగిసి 57 శాతానికి పెరిగింది. అత్యధికంగా బీమా భద్రతపై అవగాహన ఉన్న వారు, జీవిత బీమా పాలసీదారులతో దక్షిణాది అగ్రస్థానంలో ఉంది. ఈ విషయంలో 47 పాయింట్లతో ఢిల్లీ, 46 పాయింట్లతో హైదరాబాద్ టాప్‌లో ఉన్నాయి. మరోవైపు, అనేక అంశాల్లో పురుషులతో పోలిస్తే మహిళల్లో ఆర్థిక అభద్రతా భావం ఎక్కువగా ఉంది. ద్వితీయ శ్రేణి నగరాల్లో బీమా భద్రత కన్నా ఎక్కువగా పొదుపునకే ప్రాధాన్యమిస్తున్నారు. టర్మ్ పాల

ఆన్‌లైన్‌లో టాటా కాఫీ

బెంగళూరు: టాటా కన్సూమర్ ప్రొడక్ట్స్ అనుబంధ సంస్థ టాటా కాఫీ.. లగ్జరీ సింగిల్ ఆరిజన్ స్పెషాలిటీ కాఫీని ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం కాఫీసోన్నెట్స్ పేరిట వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. కర్ణాటకలోని కూర్గ్ ప్రాంతం నుంచి సేకరించిన సింగిల్ ఎస్టేట్ కాఫీని మొత్తం మూడు వేరియంట్లలో అందిస్తోంది.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	44,520	▲ 1470
బంగారం (22 క్యారెట్లు)	42,400	▲ 1400
వెండి (కిలో)	50,000	▲ 1500
హైదరాబాద్/చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	43,340	▲ 1080
బంగారం (22 క్యారెట్లు)	41,280	▲ 1030
వెండి (కిలో)	50,000	▲ 1500
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	43,800	▲ 1200
బంగారం (22 క్యారెట్లు)	40,560	▲ 1110
వెండి (కిలో)	47,700	▲ 1300
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	44,300	▲ 1030
బంగారం (22 క్యారెట్లు)	41,180	▲ 930
వెండి (కిలో)	46,000	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	44,630	▲ 1130
బంగారం (22 క్యారెట్లు)	41,280	▲ 1030
వెండి (కిలో)	47,600	▲ 1300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

మళ్లీ కరోనా నష్టాలు

- అమెరికా ఫెడ్ అర శాతం రేట్ల కోత
- అయినా మన దగ్గర నష్టాలే
- 28కు పెరిగిన కోవిడ్-19 కేసుల సంఖ్య
- బలహీనపడ్డ రూపాయి
- 214 పాయింట్ల నష్టంతో 38,409కు సెన్సెక్స్
- 52 పాయింట్లు తగ్గి 11,251కు నిఫ్టీ

భారత్‌లో కోవిడ్-19(కరోనా) వైరస్ బాధితుల సంఖ్య పెరుగుతుండటంతో బుధవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ఎవ్వరూ ఊహించని విధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ అర శాతం మేర రేట్లను తగ్గించిన ఆనందం మార్కెట్లో కనిపించలేదు. మంగళవారం నాటికి ఆరుగా ఉన్న కోవిడ్-19 వైరస్ బాధితుల సంఖ్య బుధవారం నాటికి 28కు పెరిగిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడం, తాలిబన్లపై అమెరికా వైమానిక దాడులు జరపడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఇంట్రాడేలో మొత్తం 945 పాయింట్ల మేర కదలాడిన సెన్సెక్స్ చివరకు 214 పాయింట్ల పతనంతో 38,409 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 52 పాయింట్ల నష్టంతో 11,251 పాయింట్ల వద్ద ముగిశాయి. ప్రపంచ మార్కెట్లు మిశ్రమంగా ఉన్నా, లోహ, బ్యాంక్, వాహన షేర్ల బలహీనతతో మన మార్కెట్ నష్టపోయింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 73.74ను తాకడం (ఇంట్రాడేలో)ప్రతికూల ప్రభావం చూపించింది. ముడి చమురు ధరలు 0.5% పెరిగాయి.

946 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్....

ఆసియా మార్కెట్ల జోష్‌తో సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. ఆ తర్వాత అరగంటకే నష్టాల్లోకి జారిపోయింది. కొత్త కరోనా కేసులు పెరిగాయన్న కేంద్రం ప్రకటనతో నష్టాలు మరింతగా పెరిగాయి. చివర్లో ఒకింత రికవరీ చోటు చేసుకున్నప్పటికీ, నష్టాల్లోనే ముగిసింది. ఒక దశలో 168 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ మరో దశలో 778 పాయింట్లు పతనమైంది. మొత్తం మీద రోజంతా 946 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. ఐటీ, టెక్నాలజీ, ఫార్మా షేర్లు లాభపడగా, బ్యాంక్, రియల్టీ, ఆర్థిక రంగ షేర్లు పతనమయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్‌లు 4 శాతం మేర నష్టపోయాయి. షాంఘై, దక్షిణ కొరియా, సియోల్, టోక్యో సూచీలు లాభాల్లో ముగియగా, హాంగ్‌కాంగ్ సూచీ నష్టపోయింది. యూరప్ మార్కెట్లు లాభపడ్డాయి.

- సన్ ఫార్మా వరుసగా రెండో రోజూ లాభపడింది. 3.1 శాతం లాభంతో రూ.406 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బాగా లాభపడిన షేర్ ఇదే.
- కరోనా కల్లోలం పెరుగుతుండటంతో పర్యాటక రంగంపై తీవ్రంగా ప్రభావం ఉంటుందనే ఆందోళన పెరిగిపోయింది. ఫలితంగా ఆతిథ్య, విమానయాన, రైల్వే షేర్లు నష్టపోయాయి. ఐఆర్‌సీటీసీ షేర్ 10 శాతం లోయర్ సర్క్యూట్‌తో రూ.1,565కు పడిపోయింది.
- దాదాపు మూడు వందలకు పైగా షేర్లు ఏడాది కనిష్ట స్థాయిలకు పడిపోయాయి. ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ తదితర షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. మరోవైపు మరో 300కు పైగా షేర్లు లోయర్ సర్క్యూట్లను తాకాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,632
ఎన్ఎస్ఈ	47,151
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	19,40,552
ఎఫ్ఐఐ	-878
డీఐఐ	764

15 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయిన ఎస్‌బీఐ కార్డ్స్ ఐపీఓ

ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) మూడో రోజు 15 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. నేటి(గురువారం)తో ముగియనున్న ఈ ఐపీఓ ప్రైస్‌బాండ్ రూ.750-755గా ఉంది. ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.10,300 కోట్ల మేర నిధులు సమీకరిస్తుందని అంచనా. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు(క్యిబ్)కు కేటాయించిన వాటా 57 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించిన వాటా 2 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన వాటా 1.8 రెట్లు చొప్పున ఓవర్ సబ్‌స్క్రైబయ్యాయి. బుధవారం సాయంత్రం నాటికి గ్రే మార్కెట్ ప్రీమియమ్(జీఎమ్‌పీ) రూ.165గా ఉందని సమాచారం. ఈ నెల 16న ఈ షేర్ స్టాక్‌మార్కెట్లో లిస్టవుతుంది.

కరోనా క్లెయిమ్‌లు సత్వరం సెటిల్ చేయండి

బీమా సంస్థలకు ఐఆర్‌డీఏఐ ఆదేశాలు

న్యూఢిల్లీ: కరోనా వైరస్ వ్యాధి సంబంధిత క్లెయిమ్‌లను తక్షణం పరిష్కరించాలని బీమా సంస్థలను ఐఆర్‌డీఏఐ(ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆదేశించింది. కరోనా వైరస్ చికిత్సకు సంబంధించిన వ్యయాలు కవరయ్యేలా పాలసీలు రూపొందించాలని బీమా సంస్థలకు సూచించింది. కాగా కరోనా వైరస్ సోకిన వ్యక్తి కనీసం 24 గంటల పాటు హాస్పిటల్‌లో ఉండి చికిత్స తీసుకుంటే క్లయిమ్‌లు పరిష్కరిస్తామని ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ హెడ్ సుబ్రహ్మణ్యం బ్రహ్మజోస్యుల చెప్పారు. భారత్‌లో చాలా ఆరోగ్య బీమా పాలసీలు అవుట్‌పేషెంట్ ట్రీట్‌మెంట్ కవర్ చేయవని తెలిపారు. కరోనా వైరస్ మహమ్మారి జబ్బు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గానీ, భారత ప్రభుత్వం కానీ ప్రకటిస్తే, కరోనా వైరస్ సోకిన వ్యక్తుల క్లెయిమ్‌లు చెల్లవని వివరించారు. కాగా కరోనా సోకిన వ్యక్తి హాస్పిటల్‌లో ఉంటే హాస్పిటలైజేషన్ పాలసీల కింద వీరి క్లెయిమ్‌లను సత్వరం సెటిల్ చేస్తామని మ్యాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ఎమ్‌డీ, సీఈఓ ఆశీష్ మోహరోత్ర చెప్పారు. అయితే కరోనా వైరస్ సోకిన వ్యక్తి క్వారంటైన్‌లో ఉంటే క్లెయిమ్‌ల విషయంలో ఏ బీమా కంపెనీ కూడా స్పష్టతనివ్వలేదు.



ఫ్యాన్స్ విభాగంలోకి హిండ్‌వేర్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హిండ్‌వేర్ బ్రాండ్‌తో గృహోపకరణాల తయారీలో ఉన్న సొమానీ హోమ్ ఇన్నోవేషన్ తాజాగా ఫ్యాన్స్ విభాగంలోకి ప్రవేశించింది. హిండ్‌వేర్ స్నోక్రెస్ట్ పేరుతో రూ.1,499-2,999 ధరల శ్రేణిలో ఆరు రకాల సీలింగ్ ఫ్యాన్లను అందుబాటులోకి తెచ్చింది. టేబుల్, ఎక్సాస్ట్, వాల్ ఫ్యాన్లను నాలుగు నెలల్లో మార్కెట్లోకి తేనున్నట్టు సొమానీ హోమ్ ఇన్నోవేషన్ సీఈవో రాకేశ్ కౌల్ బుధవారమిక్కడ మీడియాకు తెలిపారు. రానున్న మూడు నాలుగేళ్లలో భారత ఫ్యాన్ల విపణిలో 4-5 శాతం వాటా లక్ష్యంగా చేసుకున్నట్టు వెల్లడించారు. కంపెనీ టర్నోవర్ 2019-20లో రూ.540 కోట్లు ఆశిస్తున్నామన్నారు. 'వాటర్ ప్యూరిఫయర్స్, కిచెన్ చిమ్నీస్, వాటర్ హీటర్స్‌ను ఇంటర్నెట్‌తో అనుసంధానించేలా రూపొందించాం. ఎయిర్ కూలర్స్, ఎయిర్ ప్యూరిఫయర్స్, ఫ్యాన్స్ వీటి సరసన చేరనున్నాయి. 2030 నాటికి సంస్థ ఆదాయంలో ఐవోటీ ఆధారిత ఉత్పత్తుల వాటా 12-14 శాతానికి చేరుతుందని భావిస్తున్నాం. పరిశోధన, అభివృద్ధిపై ఆదాయంలో 2-3 శాతం వెచ్చిస్తాం' అని వివరించారు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	47.20 (రాత్రి 11.30కు)	$ 47.18 (మంగళవారం మగింపు)
బ్రెంట్	51.60 (రాత్రి 11.30కు)	$ 51.86 (మంగళవారం మగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 5-3-2020

విశాఖ	350-00
చిత్తూరు	343-00
వరంగల్	298-00
విజయవాడ	310-00
గోదావరి	310-00
4-3-2020 ఫామ్ ధర...	
హైదరాబాద్	295-00

కంపెనీల డేటా మరింత భద్రం

రిలీజ్ 6.6ను విడుదల చేసిన టాలీ

భువన్ రంజన్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: బిజినెస్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ టాలీ సొల్యూషన్స్ తాజాగా టాలీ.ఈఆర్‌పీ9 రిలీజ్ 6.6ను విడుదల చేసింది. వ్యాపారస్తులు తమ డేటా కోసం కంప్యూటర్లు వంటి నిర్దిష్టమైన డివైజ్‌ల మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా ఎప్పుడైనా, ఎక్కడైనా ఎలాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణంలోనైనా వెబ్ బ్రౌజర్ ద్వారా డేటాను పొందవచ్చు. దీంతో కంపెనీలకు వ్యాపార విస్తరణ మరింత వేగవంతమవుతుందని టాలీ సొల్యూషన్స్ సౌత్ జోన్ జీఎం భువన్ రంజన్ బుధవారమిక్కడ విలేకరులకు తెలిపారు. బ్యాలెన్స్ షీట్స్, లాభ నష్టాల నివేదికల వంటివి కూడా పొందవచ్చని, వీటిని పీడీఎఫ్ రూపంలోకి కూడా బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కంపెనీలకు సమాచార గోప్యత సున్నితమైనదిగా ఉంటుంది. క్లౌడ్ వైపు పరుగులు పెడుతున్న ఈ రోజుల్లో డేటా ఉల్లంఘన వ్యాపారాలకు నష్టాన్ని కలిగిస్తాయన్నారు. వందకు పైగా దేశాల్లో 20 లక్షలకు పైగా కంపెనీలు టాలీ సొల్యూషన్స్ సేవలను వినియోగిస్తున్నాయి.

ఎన్‌సీఎల్‌ఏటీలో డెలాయిట్, కేపీఎంజీలకు చుక్కెదురు!

ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ కేసులో కీలక రూలింగ్

న్యూఢిల్లీ: రుణ సంక్షోభంలో కూరుకుపోయిన ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ కేసులో తమను పార్టీగా చేర్చడాన్ని సవాలుచేస్తూ ఆడిటర్లు డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, కేపీఎంజీ అనుబంధ విభాగం బీఎస్ఆర్ అండ్ అసోసియేట్స్ దాఖలు చేసిన పిటిషన్‌లను ఎన్‌సీఎల్‌ఏటీ (నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్) బుధవారం కొట్టివేసింది. స్వతంత్ర డైరెక్టర్లు ఈ మేరకు దాఖలు చేసిన పిటిషన్‌నూ అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ అనుబంధ విభాగం ఐఎఫ్ఐఎన్‌లో మోసానికి సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబై ద్విసభ్య ధర్మాసనం 2019 జూలై 23న ఇచ్చిన రూలింగ్‌ను సమర్థించింది. కేసుకు సంబంధించి తమనూ యాజమాన్యంలో భాగంగా పరిగణించడం తగదని ఆడిటర్లు డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, కేపీఎంజీ బీఎస్ఆర్ అండ్ అసోసియేట్స్ చేసిన వాదనలను అప్పీలేట్ అథారిటీ తిరస్కరించింది. ఈ కేసులో మాజీ ఆడిటర్లనూ పార్టీలుగా చేర్చి ఆస్తులనూ జప్తు చేయాలని ఎన్‌సీఎల్‌టీని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ కోరింది. దీనిని గత ఏడాది జూలై 23న ముంబై ధర్మాసనం ఆమోదించింది. అయితే ఈ తీర్పును ఆడిటర్లు, స్వతంత్ర డైరెక్టర్లు ఎన్‌సీఎల్‌ఏటీలో సవాలు చేశారు. జూలై 29న అప్పీలేట్ ట్రిబ్యునల్ కేసులో స్టే ఇస్తూ, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ స్టేను మరో రెండు వారాలు పొడిగించాలన్న ఆడిటర్లు, స్వతంత్ర్య డైరెక్టర్ల తాజా విజ్ఞప్తిని అప్పీలేట్ ట్రిబ్యునల్ ఆమోదించడం తక్షణం ఆయా ఆడిటర్లు, స్వతంత్ర డైరెక్టర్లకు ఊరటనిచ్చే అంశం.

రాష్ట్రీయం

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో రామన్నపేటవాసికి 4వ ర్యాంక్

రామన్నపేట: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) బుధవారం ప్రకటించిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కొప్పుల సంతోష్‌కుమార్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ సాధించాడు. సివిల్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సంతోష్‌కుమార్ మొదటి ప్రయత్నంలోనే ఐఎఫ్ఎస్‌లో జాతీయ స్థాయిలో నాలుగో ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించాడు. రామన్నపేట పట్టణానికి చెందిన కొప్పుల యాదగిరిరెడ్డి, విజయల కుమారుడైన సంతోష్‌కుమార్ సివిల్స్ సర్వీస్ సాధించడం తన లక్ష్యమని 'సాక్షి'కి తెలిపాడు.

నారాయణ్‌పూర్‌లో ఎదురుకాల్పులు

ఇద్దరు జవాన్లతోపాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు వద్ద ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లతోపాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లాలోని ఆయ్‌దాయ్ ఘాట్‌లో ఇనుప ఖనిజం రవాణా కోసం రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు నిర్మాణ పనులకు రక్షణగా ఉన్న ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, జిల్లా రిజర్వ్‌డ్ గార్డ్స్ విభాగాల సిబ్బందిపై మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. ఇరువర్గాల మధ్య సుమారు 15 నిమిషాలపాటు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హెడ్‌కానిస్టేబుల్ అనంత్ భగత్, కానిస్టేబుల్ కనిడి కామ్యాలతోపాటు డ్రైవర్ సుజిత్ సేల్వ్, పోక్లెయినర్ ఆపరేటర్ అరుణ్‌కుమార్ సాహూకు బుల్లెట్ గాయాలయ్యాయి. వీరందరినీ రాయ్‌పూర్‌కు హెలికాప్టర్‌లో తరలించారు. హెడ్ కానిస్టేబుల్ అనంత్ భగత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎదురు కాల్పుల అనంతరం తప్పించుకున్న మావోయిస్టుల కోసం అదనపు బలగాలను రంగంలోకి దించి కూంబింగ్ ముమ్మరం చేశారు.

వైభవంగా నారసింహుడి కల్యాణం

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, జగత్ రక్షకుడైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బాలాలయంలో ఉదయం 11.45 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణం తంతు ప్రారంభించి మధ్యాహ్నం 1.34 గంటలకు ముగించారు. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి కొండకింద పాత జెడ్పీ హైస్కూల్ మైదానంలో భక్తుల కోసం వైభవోత్సవ కల్యాణం జరిగింది. దీనికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. – సాక్షి, యాదాద్రి

బుధవారం సత్తుపల్లి పర్యటనలో నమస్కారం పెట్టుకుంటూ వస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

షేక్‌హ్యాండ్ వద్దు.. నమస్కారం ముద్దు

మంత్రి పువ్వాడ పర్యటనలో చలోక్తులు

సత్తుపల్లి: రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో పర్యటించిన సందర్భంగా కరోనా వైరస్ చర్చనీయాంశమైంది. తనకు షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు ప్రయత్నించిన వారిని మంత్రి వద్దు.. వద్దు.. అంటూ వారించారు. 'కరచాలనం వద్దు.. నమస్కారం ముద్దు..'అంటూ చలోక్తులతో నవ్వించారు. 'కరోనా ప్రభావం పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోండి.. చేతులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి.. షేక్‌హ్యాండ్ వద్దు'అని పర్యటన ఆసాంతం చెపుతుండడంతో కరోనా వైరస్‌పై ఆసక్తికరమైన చర్చ జరిగింది.

నెల రోజుల్లో కాళేశ్వరం నీళ్లు

- సిద్దిపేటతో పాటు మరో 4 జిల్లాలకు ప్రయోజనం
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్‌లో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్: కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు మరో నెల రోజుల్లోపు కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి రానున్నాయని, దీని ద్వారా ఎండా కాలంలోనూ చెరువులు, కుంటలు నింపుకునే అవకాశం ఉంటుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్, వర్గల్ మండలాల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ భూపతిరెడ్డిలతో కలసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కరువును శాశ్వతంగా పారదోలేందుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో చేస్తున్న పనులు సత్ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. కొండపోచమ్మ సాగర్‌కి నీళ్లు వస్తే సిద్దిపేటతో పాటు యాదాద్రి, మేడ్చల్, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటి వరకు రూ.1,500 కోట్లను ఖర్చు చేసినట్లు చెప్పారు. పట్టణాల్లో మెరుగైన జీవన వ్యవస్థ కోసం చేపట్టిన 'పట్టణ ప్రగతి'కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త మున్సిపల్ చట్టం ప్రజల చేతుల్లో బ్రహ్మాస్త్రం లాంటిదని చెప్పారు. జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. పట్టణాలను చెత్త లేకుండా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో 'గడా'ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన సదస్సులు

హైదరాబాద్ జోన్ సెంట్రల్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ చీఫ్ కమిషనర్ మల్లికా ఆర్యా

విలేకరులతో మాట్లాడుతున్న మల్లికా ఆర్యా

సాక్షి, సంగారెడ్డి: జీఎస్టీ నూతన విధానంపై ప్రతీ జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని హైదరాబాద్ జోన్ సెంట్రల్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ చీఫ్ కమిషనర్ మల్లికా ఆర్యా తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వినియోగదారులు, పరిశ్రమల యాజమాన్యాలు, మేనేజర్లు, ప్రతినిధులతో 'జిల్లా జిల్లాకు జీఎస్టీ మీ వద్దకు' అనే అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికా ఆర్యా విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'జీఎస్టీ మీ వద్దకు' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 7 వరకు అన్ని జిల్లాల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జీఎస్టీ చెల్లింపుపై జీహెచ్ఎంసీ పరిధిలో పారిశ్రామిక వేత్తలకు అవగాహన ఉంటుందని, జిల్లాల పరిధిలో అవగాహన తక్కువగా ఉండటంతోనే ఈ కార్యక్రమాల ద్వారా వినియోగదారులకు సలహాలనిస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు జీఎస్టీ ఫైల్ చేయని వారు ఈ నెలాఖరు వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సందేహాలకు 9494085227, 7901243263 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

సీపీఎతో పేదలకు లాభం లేదు: తమ్మినేని

సిద్దిపేట అర్బన్: సీఏఏ, ఎన్నార్సీ, ఎన్‌పీఆర్ చట్టాలతో పేద ప్రజలకు ఎలాంటి మేలు జరగదని, దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను తీసుకువచ్చిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-పౌరసత్వాన్ని కాపాడుకుందాం'అనే అంశంపై బుధవారం సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు మేలు చేస్తామని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం.. నేడు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన సీఏఏ వ్యతిరేక అల్లర్లలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేదుకు సీపీఎం సహాయ నిధి ఏర్పాటు చేసింది. దీనికి తమ్మినేని సహా నాయకులు విరాళాలు అందించారు.

'పట్టణ ప్రగతి'తో ఉపాధి

పట్టణాల దశ మార్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం 10 రోజులుగా 'పట్టణ ప్రగతి'కార్యక్రమం నిర్వహిస్తోంది. అయితే అందుకు అనుగుణంగా మున్సిపాలిటీల్లో వివిధ పనులు నిర్వహించేందుకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో అధికారులు గ్రామీణ ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఇందులో మహిళలే అధిక సంఖ్యలో ఉన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పని ముగిసిన తర్వాత మహిళలు కూలీ డబ్బులకోసం ఇలా వేచి ఉన్నారు.

– సాక్షి ఫొటో జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

మినరల్ వాటర్ కంటే
భగీరథ నీళ్లే సురక్షితం

- వరంగల్ రిటైర్డ్ ప్రొఫెసర్ పరిశీలనలో వెల్లడి
- మినరల్ వాటర్, ఆర్వో నీళ్లు ఆరోగ్యానికి ప్రమాదకరం
- ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌కు అందజేసిన నివేదిక

సాక్షి, హైదరాబాద్: మినరల్ వాటర్ కంటే 'మిషన్ భగీరథ'నీరు అత్యంత సురక్షిత జలం అని నిపుణుల బృందం తేల్చింది. కృష్ణా, గోదావరి నదీజలాలను శుద్ధి చేసి సరఫరా చేస్తున్న ఈ నీరు ప్రజలకు వరప్రదాయినిగా మారిందని అభివర్ణించింది. వరంగల్ ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు నేతృత్వంలోని నిపుణులు, ఇంజనీర్లు పలు జిల్లాల్లో మిషన్ భగీరథ, మినరల్ వాటర్/ఆర్వో ప్లాంట్ల నీటిని పరీక్షించిన అనంతరం..మిషన్ భగీరథ నీళ్లే సురక్షితమని, ఫిల్టర్ ప్లాంట్ల నీళ్లు ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరమని తేల్చారు. ఈ నీటిలో 100 పీపీఎం. లోపు మినరల్స్ ఉండగా, మిషన్ భగీరథ జలాల్లో 300 నుంచి 400 పీపీఎం.మినరల్స్ ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు రూపొందించిన నివేదికను బుధవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌కు..రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు అందజేశారు. మిషన్ భగీరథ నీటిలో మనిషికి అవసరమైన మినరల్స్, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. భగీరథ నీళ్లు తాగడం వల్ల జబ్బులు రావని, ఆరోగ్యంగా ఉంటారని పరీక్షల్లో తేలినట్లు ఆయన వివరించారు. మిషన్ భగీరథ నీళ్లు ఆరోగ్యకరమైనవని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ఓ) కూడా గుర్తించినట్లు తెలిపారు. సోషల్ స్టేటస్‌గా భావించి మినరల్ వాటర్/ఆర్వో నీటిని తాగుతూ ప్రజలు రోగాలు కొని తెచ్చుకుంటున్నారన్నారు.

రహదారులు చంపేస్తున్నాయి..

- దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా 1.60 లక్షల మంది మృతి
- రోడ్ సేఫ్టీ విభాగం గణాంకాల్లో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: దేశంలో ఏటా 1.60 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని రోడ్ సేఫ్టీ విభాగం వెల్లడించింది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి రోడ్‌సేఫ్టీ విభాగం గణాంకాలు విడుదల చేసింది. దీని ప్రకారం.. 2019లో రోడ్డు ప్రమాదాల కారణంగా తెలంగాణలో చనిపోతున్న వారి సంఖ్య దాదాపు 6,800గా ఉంది. రోడ్డు ప్రమాదాల వల్ల సగటున రోజుకు 16 మంది మరణిస్తుండగా.. 61 మందికి గాయాలవుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు, ట్రాఫిక్, రవాణారంగ నిపుణులు చెబుతున్నా.. చాలామంది పెడచెవిన పెట్టడంతో ఇది రోజురోజుకూ విజృంభిస్తోంది.

సిరిసిల్ల జిల్లాలో జీరో మరణాలు..

కనీసం ఈ ఏడాదిలోనైనా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అంతా భావించారు. ముఖ్యంగా పోలీసులు నూతన సంవత్సరం రోజున ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకున్నారు. ఫలితంగా ప్రమాదాల సంఖ్య తక్కువగా నమోదైంది. తరువాత వరుసగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాలు గతేడాది మరణాల సగటును అందుకునేలా చేశాయి. ఈ ఏడాది జనవరిలో 1,907 ప్రమాదాలు నమోదయ్యాయి. వీటిలో 484 తీవ్ర ప్రమాదాలు కాగా.. 1,423 సాధారణ ప్రమాదాలు. ఇందులో 491 మంది ప్రాణాలు కోల్పోగా.. 2,143 మంది క్షతగాత్రులయ్యారు. జిల్లాల పరంగా రోడ్డు ప్రమాదాల మరణాలను పరిశీలిస్తే.. రాచకొండ (53), సైబరాబాద్ (43), సంగారెడ్డి (32), వరంగల్ (29), నిజామాబాద్ (25), మెదక్ (25) తరువాత స్థానాల్లో నిలిచాయి. జనవరి నెలలో సిరిసిల్ల రాజన్న జిల్లాలో ఒక్క మరణమూ నమోదు కాలేదు.

ఉల్లంఘన	జనవరిలో నమోదైన కేసులు	జరిమానా (రూ.లో)
ఓవర్ స్పీడ్	87,608	7.73 కోట్లు
ఓవర్ లోడింగ్	21,044	32.92 లక్షలు
హైవేలపై రాంగ్ పార్కింగ్	87,239	1.73 కోట్లు
గూడ్స్ బండ్లలో ప్రయాణికులు	4,998	11.66 లక్షలు
సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్	7,314	51.96 లక్షలు
సీటు బెల్టు ధరించకపోవడం	10,418	16.62 లక్షలు
మొత్తం	2,18,621	రూ.10.59 కోట్లు

కేసులు, చలానాలంటే లెక్కలేదు..

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన విషయంలో నూ ప్రజలకు లెక్కలేకుండా పోయింది. అతి వేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఇష్టారీతిన పార్కింగ్, సీటు బెల్టు ధరించకపోవడం వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. వీరికి చలానాలన్నా.. కేసులన్నా లెక్కలేదు. జనవరిలో ఒక్క ఓవర్ స్పీడు కేసులే 87,608 నమోదయ్యాయి.

ఇద్దరు పిల్లలతో కలిసి
తండ్రి ఆత్మహత్య

- భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని అఘాయిత్యం
- పిల్లలకు ఉరివేసి తానూ బలవన్మరణం

తాండూరు రూరల్: పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి ఇంటికి రాలేదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి తన ఇద్దరి పిల్లలకు ఉరివేసి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుండ్లమడుగు తండాలో విషాదం నింపింది. గుండ్లమడుగు తండాకు చెందిన విజయ్ చౌహాన్ (30) స్థానికంగా జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఐదేళ్ల క్రితం కర్ణాటకలోని కుంచారం తాలూకా చిందనూర్ తండాకు చెందిన గీతను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు లక్ష్మీనారాయణ(4), చింటు(3) ఉన్నారు. రెండు నెలల క్రితం గర్భవతి అయిన గీత కడుపులోని శిశువు మృతిచెందడంతో తాండూరులో విజయ్ సిజేరియన్ చేయించి తనతోపాటే ఉంచుకున్నాడు. గీత తల్లిదండ్రులు వచ్చి ఆమెను తమతో తీసుకెళ్తామని చెప్పగా అతడు నిరాకరించాడు. అయినప్పటికీ పిల్లలతో సహా ఆమెను పుట్టింటికి తీసుకెళ్లారు. మరుసటి రోజే విజయ్ పిల్లలను తీసుకొచ్చి వాళ్ల నాన్నమ్మ వద్ద పెట్టాడు. పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రాకపోవడంతో విజయ్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం పిల్లలను బైక్‌పై తన పొలానికి తీసుకునివెళ్లి అక్కడున్న ఓ చెట్టుకు పిల్లల్ని ఉరివేశాడు. అనంతరం తనూ ఉరివేసుకున్నాడు. గొర్రెల కాపరుల సమాచారంతో కరన్‌కోట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. బుధవారం తాండూరుకు వెళ్లి పిల్లలకు కొత్తబట్టలు కొని అంతలోనే ఈ అఘాయిత్యానికి పాల్పడటం తండాలో విషాదం నింపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited,Sakshi Press, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792, Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.